



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com

సంపుటి : 19 | సంచిక : 25 వెల : 4 మంగళవారం 07 జనవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12





### ఇక ఆరాంసే ఛలో ఛలో.. సీఎం చేతుల మీదుగా

# కొత్త ఫ్లైఓవర్ ప్రారంభం

**హైదరాబాద్ :** హైదరాబాద్ లో రెండో అతిపెద్ద ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. ఆరాంఘర్ జూపార్క్ ఫ్లైఓవర్ ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి హాజరయ్యారు. స్ట్రాటజిక్ రోడ్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం(ఎస్ఆర్‌డీపీ)లో భాగంగా ఆరాంఘర్ నుంచి జూపార్క్ వరకు ఈ ఫ్లైఓవర్ నిర్మించారు. ఈ ఫ్లైఓవర్ పనులు 2021లో ప్రారంభ మైన ప్పటికీ పలు కారణాల వల్ల ప్రారంభానికి జాప్యం జరుగుతూ వచ్చింది.దీని అంచనా వ్యయం రూ.636.80 కోట్లు అయినప్పటికీ పనులు పూర్తయ్యే సరికి ఖర్చు రూ.799 కోట్లకు




చేరింది. ఈ ఫ్లైఓవర్ ను 24 మీటర్ల వెడల్పు, ఆరు లేన్లతో 4.08 కిలోమీటర్ల పొడవుతో నిర్మించారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే జూపార్క్ నుంచి ఆరాంఘర్ మీదుగా శంషాబాద్ ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్ట్, మహబూ బ్‌నగర్, కర్నూలు, అనంతపురం, బెంగళూరుకు రాకపోకలు సాఫీగా సాగుతాయి. అలాగే ప్రస్తుతమున్న తాడ్?బన్, దానవ హ్మహట్స్, హసన్ నగర్ జంక్షన్ల లోని ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద ఎక్కడా ఆగకుండా నేరుగా వెళ్లిపోయేందుకు వీలుంటుంది.జూపార్క్‌కు వచ్చే సందర్శకులకు, పాతబస్తీ వైపు వెళ్లే వాహనాలకు ప్రయా ణం ఈజీ అవడంతోపాటు, సమయం ఆదా కానుంది. తెలం గాణ ఏర్పడిన తరువాత హైదరాబాద్?లో నిర్మించిన అత్యధిక పొడవైన ఫ్లైఓవర్ గా దీన్ని చెప్పవచ్చు. ఉమ్మడి రాష్ట్రంలో పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే 2009లో అందుబాటులోకి వచ్చింది. ఇది11.66 కిలోమీటర్ల పొడవుతో 4 లేన్లతో నిర్మించారు.అప్పట్లో ఎయిర్ పోర్టుకి వెళ్లేవారికి ట్రాఫిక్ సమస్య లేకుండా ఉండేందుకు దీన్ని ఫ్లైఓవర్ ని నిర్మించారు. ఆ తరువాత 3 కిలోమీటర్ల పొడవుతో 4 లేన్లతో నిర్మించారు.

## త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం

## : ప్రధాని మోదీ

**హైదరాబాద్ :** భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ



కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగుఅభివృద్ధి చేస్తున్నాం.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల దుశ్చర్య

### మందుపాతర పేలి ఎనిమిది మంది జవాన్లు మృతి




**రాయ్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడ్డారు. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్ప డ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. జవాన్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ జవాన్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయితే కూంబింగ్ తర్వాత తిరిగి వెళ్తున్న జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని పేలుళ్లకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

పేలుడు జరిగిన పరిసర ప్రాంతాల్లో పోలీసులు కూంబింగ్ చేపట్టారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఘటనను బస్తర్ రీజియన్ ఐజీ ధృవీకరించారు.

# భారత్‌లోకి ప్రవేశించిన చైనా వైరస్..

## హెచ్‌ఎమ్‌పీవీ లక్షణాలు ఇవే..!




**హైదరాబాద్ :** కరోనా వైరస్‌కు పుట్టినిల్లుగా చెప్పుకునే చైనాలో హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. వైరస్ రోగులతో అక్కడి ఆసుపత్రులు, శ్మశాన వాటికలు కిక్కిరిసిపోతున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొం టోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా హెచ్‌ఎమ్‌పీవీ వైరస్ ఇతర దేశాలకు కూడా వ్యాపిస్తోంది. తాజాగా భారత్‌లో రెండు రెండు కేసులు వెలుగుచూశాయి. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రి 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజి టివ్‌గా తేలింది. ఈ విషయాన్ని భారత వైద్య పరిశోధన మండలి సోమవారం ధృవీకరించింది. ఈ నేపథ్యంలో ఈ కొత్త వైరస్ లక్ష ణాలు, నివారణ చర్యల గురించి ఇప్పుడు తెలు సుకుందాం. హెచ్‌ఎంపీవీ వైరస్ అంటే?హ్యూమన్ మెటాన్యూమోవైరస్‌ను(హెచ్‌ఎంపీవీ) మొదట 2001లో గుర్తించారు. 2011-12లో అమెరికా, కెనడా, ఐరోపా ఈ వైరస్ కేసులు నమోదయ్యాయి.లక్షణాలు ఏంటి?హెచ్‌ఎంపీవీ వైరస్ సోకితే సాధారణంగా దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా వంటి సమస్యలకు సైతం దారి తీయొచ్చు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.

ఎలా సోకుతుంది?దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా వైరస్ వ్యాపిస్తుంది.వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు.వైరస్‌తో కలుషితమైన వస్తువులను తాకి, అవే చేతులతో ముక్కు, మూతి, కళ్లను తాకినా వైరస్ సోకుతుంది.ఎక్కువ ముప్పు ఎవరికి?పిల్లలు, ముప్పు అధికం.

## కాంగ్రెస్, బీజేపీకి కూడా

# గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది

## : కేటీఆర్

**హైదరాబాద్ :** గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది. అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుంది. అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న దుష్ప్రచారం. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి



ఎలా అవుతుంది. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిర్వహించిన గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్‌కు రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 41 కోట్లు చెల్లించినట్లు వెల్లడించింది. గ్రీన్‌కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్లు తెలిపింది. 2022లో ఏప్రిల్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 8న 20 బాండ్లు, అక్టోబర్ 10న 6 బాండ్లు కొన్నట్టు ప్రభుత్వం వెల్లడించింది.ఫార్ములా-ఈ కారు రేసు కేసులో విచారణ నిమిత్తం కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు చేరుకున్నారు. అయితే న్యాయవాదులతో కలిసి విచారణకు రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీస్ ప్రధాన గేటు వద్దే కేటీఆర్ కారును అడ్డుకున్నారు. దీంతో సుమారు 45 నిమిషాలపాటు అక్కడే వేచి ఉన్నారు. తనను అడ్వకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టుబట్టారు. పోలీసులు అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండా అక్కడి నుంచి వెనుతిరిగారు.

## బీజేపీ నేత వివాదాస్పద వ్యాఖ్యలు

### కంటతడిపెట్టిన ఢిల్లీ సీఎం అతిషి



**ఢిల్లీ:** ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ ఒక్కసారిగా ఏడ్చేశారు. ఢిల్లీ బీజేపీ నాయకుడు, కల్కాజీ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి రమేష్ బిదూరీ అతిషి గురించి చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలపై స్పందిస్తూ ఆమె కంటతడి పెట్టారు. రమేష్ బిదూరీ వ్యాఖ్యలు తనను తీవ్ర ఆవేదనకు గురిచేశాయని అన్నారు .ఢిల్లీ బీజేపీ నేత రమేష్ బిదూరీ తరచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ గురించి ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తాము అధికారంలోకి వస్తే ఢిల్లీ రోడ్లను ప్రియాంకాగాంధీ బుగ్గల్లా నున్నగా తీర్చిదిద్దుతామని అన్నారు. తాజాగా ఆదివారం రోహిణిలో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ ముఖ్యమంత్రిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి ఏకంగా తన తండ్రినే మార్చేశారని రమేష్ బిదూరీ వ్యాఖ్యానించారు. అతిషి తన పేరు చివరలో గతంలో మార్లినా అని రాసుకునే వారని, ఇప్పుడు మార్లినా స్థానంలో సింగ్ వచ్చి చేరిందని ఆయన ఎద్దేవా చేశారు. ఇది ఆమ్ ఆద్మీ పార్టీ నేతల సంస్కృతి అని దెప్పిపొడిచారు. ఇవాళ ఆ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ అతిషి ఏడ్చారు. కాగా రమేష్ వ్యాఖ్యలను అంతకుముందే ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ కూడా కొట్టిపారేశారు.

## ఏపీ, తెలంగాణ ఓటర్ల తుది జాబితా విడుదల !



**హైదరాబాద్** :తెలంగాణ ఎన్నికల సంఘం సవరించిన ఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఈ మేరకు సీఈవో సుదర్శన్ రెడ్డి తుది ఓటరు జాబితాను ప్రకటి ంచారు. ఈ జాబితా ప్రకారం తెలంగాణలో మొత్తం 3,35, 27,925 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 1,66,41,489, మహిళలు 1,68,67,735, థర్డ్ జెండర్ 2,829 మంది ఉన్నారు.వీరిలో 18-19 ఏళ్లలోపు ఓటర్లు 5,45,026 మంది, 85 ఏళ్లు పైబడిన సీనియర్ ఓటర్లు 2,22,091 మంది, ఎన్నారై ఓటర్లు 3,591 మంది ఉన్నారు. 5,26,993 మంది వికలాంగ ఓటర్లు ఉన్నారు. కాగా, రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7,65,982 మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా భద్రాచలంలో 1,54,134 మంది ఓటర్లు ఉన్నారు.

ఏపీ ఎన్నికల సంఘం సవరించిన తుది ఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం జనవరి 1, 2025 నాటికి రాష్ట్రంలో మొత్తం 4,14,40,447 మంది ఓటర్లు ఉండగా.. వారిలో 2,10,81,814 మంది పురుషులు, 2,02,88,549 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.అలాగే సర్వీస్ ఓటర్లు 66,690 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 3400 మంది ఉన్నట్లు ఏపీ ఎన్నికల సంఘం తెలిపింది. ఈ మొత్తం ఓటర్లలో 18-19 సంవత్సరాల మంది ఉన్నారు.

## మళ్లీ కరోనా తరహా నిబంధనలు..

## హెచ్‌ఎంపీవీ వ్యాప్తిపై ఐఎంఏ కీలక సూచన

**హైదరాబాద్ :** హెచ్‌ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ పరిధిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రజలకు కీలక విజ్ఞప్తి చేసింది. 'నమస్కారం ముద్దు హ్యాండ్‌షేక్ వద్దు' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. షేక్ హ్యాండ్స్ కారణంగా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపింది.సీజనల్ వ్యాధులు తరుచుగా పిల్లలు, వృద్ధుల్లో అధికంగా వచ్చే అవకాశం ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభు కుమార్ తెలిపారు. హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందితే శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి వీలైనంత



వరకు ఈ వైరస్ నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా కూడా వైరస్ వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో చల్లని గాలులకు దూరంగా ఉండడంతో పాటు దూర ప్రయాణాలను వాయిదా వేసుకుంటే మంచిదని చెప్పారు.తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే..ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలి.తరుచుగా సబ్బు లేదా శానిటైజర్‌తో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి.జన సమూహాలకు దూరంగా ఉండాలి.. భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి.రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహారం తీసుకోవాలి.వీలైనంత వరకు ఇంట్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

న్యూస్-9 తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9teluguddaily

## తప్పుడు ఉద్దేశం లేకుంటే న్యాయవాదిని ఎందుకు రానివ్వలేదు?: అడ్వొకేట్ సోమ భరత్



**హైదరాబాద్:** కేటీఆర్‌తోపాటు అడ్వకేట్‌ను విచారణకు ఏసీబీ అధికారులు అనుమతించాల్సిందని అడ్వొకేట్ సోమ భరత్ అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద లాయర్ కలిసి వెళ్లడం ప్రతి పౌరునికి ఉన్న హక్కు అని చెప్పారు. అడ్వకేట్‌ను ఏసీబీ ఆఫీస్ లోపలికి ఎందుకు రానివ్వలేదని, దానివల్ల వచ్చిన నష్టం ఏంటని ప్రశ్నించారు. మీరు లోపల కుట్ర చేయాలి అనుకోకపోతే అడ్వొకేట్‌ను ఎందుకు వద్దంటున్నారు. కోర్టులో తీర్పు రిజర్వ్‌లో ఉంది. ఈ జడ్జిమెంట్ వచ్చేవరకు ఓపిక పట్టి మాకు టైం ఇవ్వండని ఏసీబీ వాళ్లకు ఒక లెటర్ ఇచ్చాం. ఈ లెటర్ ఇవ్వడానికి కలిసి వెళ్లాం. అడ్వొకేట్ సహాయకుడిగా రావడం అనేది ఫండమెంటల్ రైట్.రాజ్యాంగం ఇచ్చి హక్కును కూడా కాలదన్నే పద్ధతుల్లో మీరు అడ్వకేట్లను తీసుకు రావద్దు అనడం ఏంటి. ఇటీవల కూడా పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేసి ఇవ్వని స్టేట్మెంట్ కూడా ఇచ్చినట్టు రాసుకున్నారు.. ఇవాళ అది జరగకూడదని మేము కలిసి వెళ్లామన్నారు. కేసు విచారణ కోర్టు పరిధిలో ఉందని, ఫార్ములా–ఈకు సంబంధించి డాక్యుమెంట్లు ప్రభుత్వం వద్ద ఉన్నాయని తెలిపారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నది : నిరంజన్ రెడ్డి





**హైదరాబాద్ :** రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఇష్టా రాజ్యంగా చట్టబద్ధ సంస్థలను వాడుకుంటున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం యన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా తీసుకున్న నిర్ణయానికి కేటీఆర్‌పై కేసు పెట్టారని ఆరోపించారు. హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. చట్టాన్ని పోలీసులు గౌరవించడం లేదన్నారు.విచారణ సంస్థలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతిపక్షాల గొంతునొక్కడానికి కాంగ్రెస్ ప్రభుత్వం క్షుద్ర రాజకీయ క్రీడ ఆడుతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరోక్షంగా ఇచ్చే నజరానాలు, హెూదాలు, తాయిలాలకు, ప్రలోభాలకు అధికారులు గురి కావొద్దన్నారు. చట్టబద్దంగా పోలీసులు వ్యవహరించాలని హితవు పలికారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు తదితరులు ఉన్నారు.

## బెంగళూరులో రెండు హెచ్ఎమ్‌పీవీ కేసులు.. ధృవీకరించిన





**బెంగళూరు:** దేశంలో రెండు హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ కేసులు బయటపడ్డాయి. రెండు కేసులూ కర్ణాటక రాజధాని బెంగళూరులోనే వెలుగు చూసినట్లు భారత వైద్య పరిశోధన మండలి తా జాగా ధృవీ కరించింది.బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రి మూడు నెలల చిన్నారి, ఎనిమిది నెలల పాకు ఈ వైరస్ సోకిటనట్లు తేలింది. మూడు నెలల శిశువు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ కాగా, ఎనిమిది నెలల పాప ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు వెల్లడించింది. బాధిత కుటుంబ సభ్యులకు అంతర్జాతీయ ప్రయాణాలు చేసిన హిస్టరీ లేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సోమవారం వెల్లడించింది.

## అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ కేసుల్ని కర్నాటకకు బదిలీ చేసిన సుప్రీంకోర్టు




**న్యూఢిల్లీ:** వివిధ రాష్ట్రాల్లో పెండింగ్‌లో ఉన్న అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ కేసులను.. కర్నాటక హైకోర్టుకు బదిలీ చేయాలని ఇవాళ సుప్రీంకోర్టు ఆదేశించింది. మొబైల్ ఫోన్ల అమ్మకాల విషయంలో అవకతవకలకు పాల్పడినట్లు కాంపిటీషన్ కమీషన్ ఆఫ్ ఇండియా చేసిన ఆరోపణలను సవాల్ చేస్తూ ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ సంస్థలు వివిధ కోర్టుల్లో కేసులు దాఖలు చేశాయి. అయితే సీసీఐ వేసిన పిటీషన్ ఆధారంగా జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్వల్ భూయాన్‌తో కూడిన ధర్మాసనం ఈ–కామర్స్ సంస్థల కేసులను కర్నాటకకు ట్రాన్స్‌ఫర్ చేసింది. ఒకవేళ ట్రాన్స్‌ఫర్ అయిన పిటీషన్ల కేసుల్లో విచారణ పూర్తి కాకుంటే, వాళ్లకు తగినంత సమయం ఇవ్వాలని కోర్టు పేర్కొన్నది.అన్ని కేసులను కర్నాటక హైకోర్టుకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్లు బెంచ్ తెలిపింది. సీసీఐ ఆరోపణలను సవాల్ చేస్తూ సుమారు 26 పిటీషన్లు వేర్వేరు హైకోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లపై ఢిల్లీ వ్యాపార మహాసంఘం ఫిర్యాదులు చేసింది. దాని ఆధారంగా సీసీఐ విచారణ చేపట్టింది. అయితే సీసీఐ ఇచ్చిన నివేదికను తప్పుపడుతూ.. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సంస్థలు వేర్వేరు కోర్టుల్లో పిటీషన్లు దాఖలు చేసింది.

## ఢిల్లీలో వర్షం.. యథావిధిగా విమాన సర్వీసులు



**ఢిల్లీ :** గత నాలుగు రోజులుగా తీవ్ర పొగమంచుతో ఉక్కిరిబిక్కిరి అయిన ఢిల్లీ వాసులకు ఇవాళ కాస్త ఉపశమనం లభించింది. సోమవారం ఉదయం రాజధాని నగరంలో తేలికపాటి వర్షం కురిసింది. దీంతో విజిబిలిటీ సాధారణ స్థాయికి చేరింది.ఢిల్లీలోని నరేలా, బవానా, కంఝువాలా, జాఫర్‌పూర్, ఫిరోజ్‌షా రోడ్డు సహా పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం తేలికపాటి వర్షం కురిసింది. దీంతో నగర రోడ్లన్నీ జలమయమయ్యాయి. ప్రస్తుతం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 9.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి.వర్షం కారణంగా వాతావరణం మారిపోయింది. మంచు నుంచి ఉపశమనం లభించింది. దీంతో విజిబిలిటీ సైతం మెరుగుపడింది. ఇవాళ ఉదయం ఢిల్లీ ఇందిరా గాంధీ ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై దృశ్యమానత 1,000 మీటర్ల నుంచి 2,000 మీటర్ల మధ్య ఉంది. ఈ కారణంగా విమాన కార్యకలాపాలకు ఎలాంటి ప్రభావం పడలేదు అయితే, శ్రీనగర్, పాట్నా, కోల్‌కతాలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా విమాన సర్వీసులపై ప్రభావం పడింది.

## ఆరోపణలు చేస్తే సరిపోదు.. వాటిని నిరూపించాలి : కేంద్ర మంత్రికి కర్ణాటక సీఎం సవాల్



**కర్ణాటక :** కాంగ్రెస్ నేతృత్వంలోని కర్ణాటక ప్రభుత్వంలో కమీషన్లు 60 శాతానికి పెరిగాయని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి, జేడీఎస్ నాయకుడు హెచ్‌డీ కుమారస్వామి ఆరోపించిన విషయం తెలిసిందే. ఆ ఆరోపణలపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తాజాగా స్పందించారు. సరైన సాక్ష్యాలు లేకుండా నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికా దన్నారు. తమ ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపించాలని సవాల్ విసిరారు.మా ప్రభుత్వంలో అవినీతి అంటున్నారు.

# భారత్‌లో తొలి హెచ్‌ఎమ్‌పీవీ కేసు.. ఎనిమిది నెలల చిన్నారికి వైరస్ పాజిటివ్..!



**బెంగళూరు:** కరోనాకి పుట్టినిల్లుగా చెప్పుకునే చైనాలో ప్రస్తుతం హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వైరస్ తొలి కేసు భారత్‌లో వెలుగుచూసింది. బెంగళూరుకు చెందిన ఎనిమిది నెలల చిన్నారికి ఈ వైరస్ గుర్తించినట్లు అక్కడి ఆసుపత్రి వర్గాలు తాజాగా వెల్లడించాయి.నగరంలోని బాప్టిస్ట్ ఆసుపత్రి లో ఈ కేసు వెలుగు చూసింది. అయితే, రాష్ట్రంలోని ల్యాబ్‌లో శాంపిల్స్‌ను పరీక్షించలేదని ఆ రాష్ట్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఆ రిపోర్ట్ ఓ ప్రైవేటు ఆసుపత్రి నుంచి వచ్చినట్లు తెలిపాయి. ప్రైవేట్ ఆసుపత్రి రిపోర్ట్‌పై తమకు ఎలాంటి సందేహం లేదని వ్యాఖ్యానించాయి. చైనాలో ప్రబలిని ఈ వైరస్ గురించి పూర్తి సమాచారం తమకు తెలియదని ఆరోగ్య శాఖ వర్గాలు వెల్లడించాయి.కాగా, చైనాలో హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ వైరస్ వ్యాప్తి చెందుతున్నట్లు ఇటీవలే వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. వైరస్ బాధితులతో అక్కడి ఆసుపత్రులు కిక్కిరిసిపోతున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. చైనాలోని 14 ఉత్తర ప్రావిన్సుల్లో వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంది. దీంతో కొవిడ్–19 తర్వాత హెచ్ఎంపీవీ రూపంలో మరో ఆరోగ్య సంక్షోభం మొదలవబోతున్నదా అనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. చైనాలో హెచ్ఎంపీవీ వ్యాప్తి తీవ్రమవడంతో భారత్ అప్రమత్తమైంది. దేశంలో నమోదవుతున్న సీజనల్ వ్యాధులు, శ్వాసకోశ వ్యాధులకు సంబంధించిన కేసులను కేంద్ర ఆరోగ్య శాఖ పర్యవేక్షిస్తున్నది. హెచ్ఎంపీవీవైరస్అంటే?హ్యూమన్ మెటాన్యూ మోవైరస్‌ను(హెచ్ఎంపీవీ) మొదట 2001లో గుర్తించారు. 2011–12లో అమెరికా, కెనడా, ఐరోపా ఈ వైరస్ కేసులు నమోదయ్యాయి.లక్షణాలు ఏంటి?హెచ్ఎంపీవీ వైరస్ సోకితే సాధారణంగా దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా వంటి సమస్యలకు సైతం దారి తీయొచ్చు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. ఎలా సోకుతుంది?దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా వైరస్ వ్యాపిస్తుంది.వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు.వైరస్‌తో కలుషితమైన వస్తువులను తాకి, అవే చేతులతో ముక్కు, మూతి, కళ్లను తాకినా వైరస్ సోకుతుంది.ఎక్కువ ముప్పు ఎవరికి?పిల్లలు, వయోధికులు, రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి హెచ్ఎంపీవీ ముప్పు అధికం.హెచ్ఎంపీవీ ఎలా నివారించాలి?తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్ల పాటు చేతులను శుభ్రం చేసుకోవాలి.శుభ్రం చేసుకోని చేతులతో ముఖాన్ని ముట్టుకోవద్దు.అనారోగ్య లక్షణాలతో ఉన్న వారికి కొంచెం దూరంగా మసులుకోవాలి.తరచూ ముట్టుకునే వస్తువులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.లక్షణాలు ఉన్నవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు ముక్కు, నోరుకు టిష్యూ లేదా కర్చీఫ్‌ను అడ్డుపెట్టుకోవాలి.రచూ కనీసం 20 సెకన్ల పాటు సబ్బు, నీటితో శుభ్రం చేసుకోవాలి.వ్యక్తిగత వస్తువులు ఇతరులు వినియోగించడానికి ఇవ్వొద్దు. అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం అవడం మంచిది. హెచ్ఎంపీవీకి వ్యాక్సిన్ ఉందా?హెచ్ఎంపీవీ నివారణకు వ్యాక్సిన్ లేదు. వ్యాధి లక్షణాలను చికిత్సను అందిస్తున్నారు.

# మంచు దెబ్బకు బ్రిటన్ వ్యాప్తంగా కరెంట్ కట్



**బ్రిటన్ :** సెకను పాటు కరెంట్ కట్ అయితేనే ఆగమవుతుందని చెప్పే దేశంలో రోజు మొత్తం మంచు కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవటం చూస్తే.. మంచు తీవ్రత ఎంతన్నది ఇట్టే అర్థమవుతుంది.మారిన వాతావరణ పరిస్థితులు అగ్రరాజ్యాలకు చుక్కలు చూపిస్తున్నాయి. గడిచిన పదేళ్లలో ఎప్పుడూ లేనంత భారీగా మంచు కురుస్తున్న నేపథ్యంలో అగ్రరాజ్యం అమెరికాతో పాటు.. సంపన్న దేశాలైన బ్రిటన్ తో పాటు పలు యూరోపియన్ దేశాల్లో మంచు తీవ్రతకు అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆదివారం మంచు తీవ్రత కారణంగా బ్రిటన్ మొత్తం విద్యుత్ సరపరాలో తీవ్ర అంతరాయం నెలకొంది. సెకను పాటు కరెంట్ కట్ అయితేనే ఆగమవుతుందని చెప్పే దేశంలో రోజు మొత్తం మంచు కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవటం చూస్తే.. మంచు తీవ్రత ఎంతన్నది ఇట్టే అర్థమవుతుంది.

బ్రిటన్ తో పాటు జర్మనీలోనూ మంచు తీవ్రంగా కురిసిన కారణంగా జనజీవనం స్తంభించిదిపోయింది. విమాన రాకపోకల్ని నిలిపేశారు. బ్రిటన్ లో క్రీడా కార్యక్రమాలనని వాయిదా పడ్డాయి. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. రైల్వే సేవలు రద్దు అయ్యాయి. సౌత్ ఇంగ్లండ్ లో ఎనిమిదో హెచ్చరికను జారీ చేశారు. మరో వారం మంచు బీభత్సం తప్పదంటున్నారు. జర్మనీలోనూ మంచు తీవ్రత కారణంగా బ్లాక్ ఐస్ వార్నింగ్ జారీ చేశారు. ప్రజలను ఇళ్లలోనే ఉండాలని చెప్పటంతో పాటు.. ఫ్రాంక్ ఫర్ట్ ఎయిర్ పోర్టులో రాకపోకల్ని నిలిపేశారు. అగ్రరాజ్యం అమెరికాలోనూ దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. మధ్య అమెరికాలో మొదలైన మంచు తుపాను తూర్పు దిశగా కదులుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రయాణాలు చేయకకపోవటమే మంచిదని సూచిస్తునారు. కెంటకీ.. వర్జీనియా రాష్ట్రాల్లో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. చలి పెద్దగా ఉండని రాష్ట్రాలుగా చెప్పే మిసిసిపీ.. ఫ్లోరిడా రాష్ట్రాలూ మంచు బారిన పడతాయన్న హెచ్చరికలు జారీ అయ్యాయి.ఆర్కిటిక్ చుట్టూ పోలార్ వోర్టెక్స్ కారణంగా ఏర్పడుతున్న విపరీతమైన వాతావరణ పరిస్థితులే తాజా దుస్థితికి కారణంగా చెబుతున్నారు. వాషింగ్టన్ డీసీ.. బాల్టిమోర్.. ఫిలడెల్ఫియా నగరాల్ని మంచు ముంచెత్తుతోంది. వర్జీనియా ఇతర ప్రాంతాల్లో ఐదు నుంచి పన్నెండు అంగుళాలు.. కాన్సాస్.. ఇండియానాల్లో ఇరవై అంగుళాల మేర మంచు పేరుకుంది. మంచు తీవ్రత ఎక్కువగా ఉన్న మరికొన్ని రాష్ట్రాల విషయానికి వస్తే.. మిస్సోరీ.. ఇల్లినాయి.. కెంటకీ.. వెస్ట్ వర్జీనీయాలు ఉన్నాయి. మంచు కారణంగా విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.

# బుల్ స్వారీకి మహా ఉత్సాహాన్ని చూపుతున్న ఆమె!



**హైదరాబాద్:**స్టాక్ మార్కెట్ కు దూరంగా ఉంటారని చెప్పే మహిళలు.. మారిన కాలానికి తగ్గట్లు వారిలో మార్పు రావటమే కాదు.. బుల్ స్వారీకి ఆసక్తిని చూపిస్తున్నట్లు చెబుతున్నారు.స్టాక్ మార్కెట్ కు సంబంధించిన ఆసక్తికర విషయాలతో కూడిన ఎస్ బీఐ రీసెర్చ్ రిపోర్టు విడుదలైంది. స్టాక్ మార్కెట్ కు దూరంగా ఉంటారని చెప్పే మహిళలు.. మారిన కాలానికి తగ్గట్లు వారిలో మార్పు రావటమే కాదు.. బుల్ స్వారీకి ఆసక్తిని చూపిస్తున్నట్లు చెబుతున్నారు. స్టాక్ మార్కెట్ లో ట్రేడింగ్ చేసేందుకు మహిళల ఆసక్తి అంతకంతకూ పెరుగుతున్న వైనం తాజా రిపోర్టు స్పష్టం చేసింది. కరోనా తర్వాత నుంచి స్టాక్ మార్కెట్ లో ట్రేడ్ చేసే మహిళల సంఖ్య అంతకంతకూ పెరుగుతున్న వైనాన్ని గణాంకాలతో సహా వెల్లడిస్తున్నారు. 2022 తర్వాత నుంచి ప్రారంభమవుతున్న ప్రతి నాలుగు డిమ్యాట్ అకౌంట్లలో ఒకటి మహిళా ఖాతాగా ఎస్ బీఐ రీసెర్చ్ రిపోర్టు చెబుతోంది.2021 నుంచి సగటున మూడు కోట్ల ఖాతాలు ప్రారంభమయ్యాయి. 2014లో దేశం మొత్తమ్మీదా 2.2 కోట్ల ఖాతాలు ఉంటే.. ఇప్పుడు ఖాతాల సంఖ్య 17 కోట్లకు దాటేసింది. కొవిడ్ తర్వాత నుంచి స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు పెట్టే మహిళల సంఖ్య పెరుగుతోంది. 2014 ఆర్థిక సంవత్సరంలో పబ్లిక్ ఇష్యూల ద్వారా రూ.12,068 కోట్ల నిధులను సేకరిస్తే.. 2024లో ఏకంగా రూ.1.60 లక్షల కోట్లు స్టాక్ మార్కెట్ ద్వారా సేకరించినట్లుగా రిపోర్టు వెల్లడించింది.అంతేకాదు సిప్ విధానంలో మ్యూచువల్ ఫండ్స్ లో ఏటా రూ.2లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు పెడుతున్నారు. మహిళా ఇన్వెస్టర్లు ఎక్కువగా ఢిల్లీ (29.8శాతం).. మహారాష్ట్రలో (27.7 శాతం).. తమిళనాడులో (27.5 శాతం)లు మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. చిన్న రాష్ట్రాలను తీసుకుంటే.. 32 శాతంతో గోవా మొదటి స్థానంలో ఉండటం గమనార్హం. 2022లో ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం ఇన్వెస్టర్లలో మహిళల సంఖ్య 19.5 శాతం ఉండగా.. అదిప్పుడు 22.7 శాతానికి పెరిగింది. మహిళా ఇన్వెస్టర్లు వేగంగా పెరుగుతున్న రాష్ట్రాల్లో ఏపీ రెండో స్థానంలో నిలిచింది. ఈ విషయంలో హిమాచల్ ప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది.కొవిడ్ తర్వాత స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులుపెట్టే వారిలో 30 ఏళ్లలోపు వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. 2018లో మొత్తం ఇన్వెస్టర్లలో 30 ఏళ్ల లోపు వారు 22.9 శాతంగా ఉంటే.. ఇప్పుడు వారి సంఖ్య 40 శాతానికి చేరుకుంది. కొత్తగా పెట్టుబడులు పెట్టే వారిలో అత్యధికగా హైదరాబాద్.. బెంగళూరు.. కాన్పూర్ లాంటి పట్టణ ఇన్వెస్టర్లు ఉన్నట్లుగా రిపోర్టు వెల్లడించింది.

# భారత్ లో చైనా కొత్త వైరస్ ఎంట్రీ... 8 నెలల చిన్నారే తొలి కేసు!



**బెంగళూరు:** నాలో హెచ్.ఎం.పీ.వీ. వైరస్ కలకలం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. దీంతో... మరోసారి లాక్ డౌన్ తప్పదా అనే చర్చ మొదలైంది. గత కొన్ని రోజులుగా చైనా లోని కొత్త వైరస్ హ్యూమన్ మెటాఫ్ నిమో వైరస్ (హెచ్.ఎం.పీ.వీ.) గురించి చర్చ తీవ్రంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆ దేశంలో ఈ వైరస్ ప్రభావంతో ఆసుపత్రులు తీవ్ర రద్దీగా మారిపోయాయంటూ సోషల్ మీడియాలో కథనాలు వైరల్ అవుతున్నాయి. ఈ సమయంలో భారత్ లో ఆ వైరస్ తో తొలి కేసు నమోదయ్యిందని తెలుస్తోంది. అవును.. చైనాలో హెచ్.ఎం.పీ.వీ. వైరస్ కలకలం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. దీంతో... మరోసారి లాక్ డౌన్ తప్పదా అనే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో తాజాగా భారత్ లో ఆ వైరస్ ను గుర్తించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా... బెంగళూరులో ఎనిమిది నెలల చిన్నారిలో ఈ వైరస్ పాజిటివ్ గా తేలినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.ఇలా బెంగళూరులోని బాప్టిస్ట్ హాస్పిటల్ లో 8 నెలల పసికందుకు హెచ్.ఎం.పీ.వీ. వైరస్ ఇన్ఫెక్షన్ ఉన్నట్లు చెబుతున్నారు. ఈ విషయాన్ని సదరు ఆసుపత్రి నిర్ధారించిందని చెబుతున్నారు. ఇదే సమయంలో ఆ శిశువుకు ప్రయాణ చరిత్ర లేదని అంటున్నారు. అయితే... ఇది హెచ్.ఎం.పీ.వీ. కేసు అని కర్ణాటక ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారికంగా ధృవీకరించలేదు.ఈ సమయంలో రోగి నుంచి నమూనాలను సేకరించి నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్.ఐ.వీ) కి పంపుతున్నారని అంటున్నారు. దీనిపై స్పందించిన కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ రావు కార్యాలయం.. ఈ వైరస్ చైనా నుంచి ఉద్భవించినదేనా లేదా అనేది నిర్ధారించడానికి ఎన్.ఐ.వీ. నుంచి నివేదిక వచ్చిన తర్వాత క్లారిటీ వస్తుందని తెలిపారు!కాగా... చైనాలో కొత్త వైరస్ గురించి తీవ్ర చర్చ జరుగుతున్న వేళ భారత హెల్త్ ఏజెన్సీ 'డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్' (డీ.జీ.హెచ్.ఎస్.) స్పందించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు డీ.జీ.హెచ్.ఎస్. ఉన్నతాధికారి డాక్టర్ అతుల్ గోయల్.. హెచ్.ఎం.పీ.వీ. వ్యాప్తి పట్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.మరోపక్క.. హెచ్.ఎం.పీ.వీ. వైరస్ పై జరుగుతున్న చర్చపై చైనా స్పందించింది. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ ఓ కీలక ప్రకటన విడుదల చేసింది.

# ఎవరీ తురకా కిశోర్? అతడి అరెస్టు అంత సంచలనం ఎందుకు?



**మాచర్ల:** ఇంతకూ ఇతడెవరు? అతడి అరెస్టు ఎందుకంత హాట్ టాపిక్ అయ్యింది? అన్న వివరాల్లోకి వెళితే..ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా వైసీపీకి చెందిన తురకా కిశోర్ అరెస్టు అయ్యారు. అతడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్న వైనం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. హైదరాబాద్ మహానగరంలోని మల్కాజిగిరిలో జయపురి కాలనీలో ఉన్న అతడ్ని విజయపురి సౌత్ పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకొని ఏపీకి తరలించారు.. ఇంతకూ ఇతడెవరు? అతడి అరెస్టు ఎందుకంత హాట్ టాపిక్ అయ్యింది? అన్న వివరాల్లోకి వెళితే..మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి తెలుసు కదా. అతగాడికి అత్యంత నమ్మకస్తుడు.. ప్రధాన అనుచరుడే ఈ తురకా కిశోర్. వైసీపీ హయాంలో మాచర్ల మున్సిపల్ మాజీ ఛైర్మన్ గా వ్యవహరించారు. సార్వత్రిక ఎన్నికల్లో పిన్నెల్లి అరాచకాల్లో కీ రోల్ ప్లే చేసిన వారిలో ఈ కిశోర్ ఒకరు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్ లోకి దూసుకెళ్లి.. ఈవీఎం మిషన్లు ధ్వంసం చేయటం.. దాడికి పాల్పడిన ఉదంతానికి సంబంధించిన వీడియోలు బయటకు రావటం అప్పట్లో సంచలనంగా మారింది.దీనికి సంబందించిన కేసులతో మే 22న పిన్నెల్లి సోదరులు హైదరాబాద్ కు పారిపోయారు. అప్పటి నుంచి వారి అనుచరులు సైతం అండర్ గ్రౌండ్ లోకి వెళ్లిపోయారు. తర్వాత పిన్నెల్లి సోదరులు ముందస్తు బెయిల్ తీసుకొని బయటకు రావటం తెలిసిందే.ఇదిలా ఉంటే.. తురకా కిశోర్ విషయానికి వస్తే.. గడిచిన ఆర్నెల్లుగా బెంగళూరులో ఐటీ ఉద్యోగం చేసే శ్రీకాంత్ అనే వ్యక్తి (సోదరుడిగా చెబుతున్నారు) వద్ద ఉన్నట్లుగా చెబుతున్నారు. హైదరాబాద్ లో పిన్నెల్లిని కలిసేందుకు కిశోర్ వస్తున్నట్లుగా సమాచారం అందుకున్న విజయపురి సౌత్ పోలీసుల టీం రెండురోజుల క్రితం హైదరాబాద్ కు చేరుకుంది.ఆదివారం తురకా కిశోర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు వెంటనే మాచర్లకు తీసుకొచ్చి.. ఒక రహస్య ప్రదేశంలో విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రోజు (సోమవారం) కోర్టులో హాజరుపరుస్తారనిచెబుతున్నారు. కిశోర్ మీద మూడు హత్యాయత్నాలతో పాటు.. మరో ఏడు కేసులు ఉన్నట్లుగా పోలీసులు చెబుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళలో మాచర్ల నియోజకవర్గం పరిధిలో టీడీపీ.. జనసేన తరఫున నామినేషన్లు వేయకుండా అడ్డుకోవటంతో పాటు తీవ్ర స్థాయిలో బెదిరింపులకు దిగేవాడన్న ఆరోపణలు ఉన్నాయి.ఈ వ్యవహారంపై పార్టీ పరిశీలకులుగా వచ్చిన టీడీపీ నేతలు బొండా ఉమ.. బుద్ధా వెంకన్నల కారు మీద దాడికి పాల్పడిన ఉదంతంలో తురకా కిశోర్ కీలకపాత్ర పోషించినట్లుగా చెబుతారు. కారు అద్దాల్లో నుంచి పెద్ద కర్రలతో కిశోర్ దాడి చేయటంతోపాటు.. వారిద్దరూ తీవ్రంగా గాయపడటంలో కిశోర్ ప్రధాన పాత్రగా చెబుతున్నరు. అంతేకాదు.. 2022లో డిసెంబరు పదహారును టీడీపీ కార్యాలయాన్ని దహనం చేశారు. ఈ ఘటనలోనూ కిశోర్ కీలక నిందితుడిగా ఉన్నారు. టీడీపీనేతలు.. కార్యకర్తల ఇళ్లల్లోకి చొరబడి బంగారం.. డబ్బు దోచుకెళ్లిన ఉదంతంలోనూ కిశోర్ పాత్ర ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు.. తరచూ అతడి నోటి నుంచి.. తెలుగుదేశం పార్టీ నేతల్లో ఎవడో ఒకడిని చంపితే కానీ అందరికీ భయం ఉండదన్న మాటలు వచ్చేవని చెబుతారు. మరి.. పోలీసుల విచారణలో ఆయనేం మారింది.

# ఐ ప్యాక్ మాట వినమంటున్న వైసీపీ లీడర్స్ ?

**విశాఖ జిల్లా :** ఇక గ్రౌండ్ లెవెల్ రియాలిటీస్ అధినాయకత్వానికి చెప్పకుండా క్యాడర్ మనోభావాలను పట్టించుకోకుండా లీడర్లను దరి చేరనీయకుండా ఐ ప్యాక్ ఇచ్చిన వ్యూహాలు ఏమిటి అని కూడా ప్రశ్నిస్తునారు.వైసీపీ ఘోర ఓటమి వెనక ఎవరు ఉన్నారు అంటే అనేక కారణాలు ఉన్నాయి వాటికి కేంద్ర బిందువుగా ఐ ప్యాక్ టీమ్ సలహాలు ఉన్నాయని వైసీపీ నేతలు అంటారు. వైసీపీ అధినాయకత్వానికి తప్పుడు సలహాలు ఇచ్చి ఘోర పతనానికి బాటలు వేసింది ఐ ప్యాక్ వ్యూహకర్తలు అని అంటారు.వై నాట్ 175 సీట్స్ అన్న నినాదం ఎంతటి బూమరాంగ్ అయిందో వారు చెబుతూంటారు. అలాగే సిద్ధం సభలు నాలుగైదు చోట్ల పెడితే ఎన్నికలు అయిపోతాయని సలహా ఇవ్వడం కంటే దారుణం ఉండదని అంటారు. వీటికి అన్నింటి కంటే మరీ దారుణమైన సలహా ఏంటి అంటే ఏకంగా వంద మంది దాకా సిట్టింగ్ ఎమ్మెల్యేలను ఎన్నికల ముందు ఇష్టం వచ్చినట్లుగా ఎడా పెడా మార్చేయడం అని అంటారు.ఇక గ్రౌండ్ లెవెల్ రియాలిటీస్ అధినాయకత్వానికి చెప్పకుండా క్యాడర్ మనోభా వాలను పట్టించుకోకుండా లీడర్లను దరి చేరనీయకుండా ఐ ప్యాక్ ఇచ్చిన వ్యూహాలు ఏమిటి అని కూడా ప్రశ్నిస్తునారు. ఇవన్నీ ఎందుకు అంటే మరో మారు ఐ ప్యాక్ టీమ్ ని వైసీపీ అధినాయకత్వం ఎంగేజ్ చేయబోతోంది అన్న వార్తలతో.
వారిని మళ్ళీ తీసుకుంటూ ఎప్పటి మాదిరిగానే వారి సలహా



సూచనతో పార్టీ నడపాలని హై కమాండ్ నిర్ణయించింది అన్న వార్తల పట్ల వైసీపీ నేతలు అయితే గుర్రుగా ఉన్నారు. ఐ ప్యాక్ ఇచ్చే సూచనలను మేము పాటించాల్సినది అయితే లేదు అని వారు ఖరాఖండీగా చెబుతున్నారని అంటున్నారు. మాకు వైసీపీ అధినేత జగన్ అల్టిమేట్ లీడర్ అందులో రెండవ మాట లేదు. అయితే మేము ఐ ప్యాక్ సూచనల కంటే క్యాడర్ జనం నుంచి వచ్చే సూచనలు తీసుకుని దానికి అనుగుణంగానే కార్యక్రమాలు చేపడతామని అంటున్నారు.ఐ ప్యాక్ ని తిరిగి తీసుకోవడం అన్నది మంచి విధానం కాదని వైసీపీలో చర్చ సాగుతోంది. కోటాను కోట్ల రూపాయలు ఖర్చు చేసి వ్యూహకర్తలను పెట్టుకుని వారు ఇచ్చే సూచనలతో పార్టీని దిగజార్చుకోవడమే అవుతుందని అంటున్నారుదానికి బదులుగా వైసీపీలో ఎంతో మంది అనుభవం కలిగిన నేతలు ఉన్నారని, జిల్లాల వారీగా వారితో ముఖా ముఖీ సమావేశాలను నిర్వహించడం ద్వారా వైసీపీ అధినాయకత్వం పార్టీని ఎలా ముందుకు తీసుకుని వెళ్లవచ్చో ఆలోచనలు చేయవచ్చునని అంటున్నారు.వైసీపీని జనంలో బలం ఉంది. అలాగే నమ్మకమైన క్యాడర్ ఈ రోజుకీ ఉంది. వారిని ఉపయోగించుకుంటూ గ్రౌండ్ లెవెల్ రియాలిటీస్ ని చూసుకుంటూ ఎప్పటికపుడు అడుగులు ఆ దిశగా వేస్తే పార్టీ మళ్లీ పూర్వ వైభవం పొందుతుందని వారు సూచిస్తున్నారు.ఇక వైసీపీలో అధినాయకత్వం చుట్టూ ఉన్న కోటరీని కూడా పక్కన పెట్టాలని కోరుతున్నారు. కోటరీ వల్లనే పార్టీ పూర్తిగా నష్టపోయింది అని అంటున్నారు. పార్టీ ఉన్నది జనాలలో క్యాడర్ లో గ్రౌండ్ లెవెల్ లో అన్నది కనుక గ్రహించి ఆ దిశగా భవిష్యత్తులఒ చేపట్టే కార్యక్రమాలను డిజైన్ చేస్తేనే మేలు అని అంటున్నారు. ఏది ఏమైనా వైసీపీ ఓటమి తరువాత కూడా తీరు మార్చుకోకపోతే ఇబ్బందులు తప్పవని అంటున్నారు.మరి ఐ ప్యాక్ టీం ని తిరిగి తెస్తే కనుక వైసీపీ హై కమాండ్ కి క్యాడర్ కి లీడర్ కి మధ్య గ్యాప్ అలాగే కంటిన్యూ అవుతుంది అని కూడా అంటున్నారు. అయితే వైసీపీ మళ్ళీ గెలవాలీ అంటే వ్యూహకర్తల మీద ఆధారపడక తప్పదా అన్నది కూడా చర్చగా ఉంది. నిజానికి వ్యూహకర్తలు కంటే పార్టీ క్యాడరే మంచిదని అంటున్నారు.

# కుంభమేళాలో ముస్లింల మతమార్పిడులు జరుగుతున్నాయా?



**ఉత్తరప్రదేశ్:** ఉత్తరప్రదేశ్ లోని త్రివేణి సంగమంలో పన్నెండేళ్లకు ఒసారి మహా కుంభమేళాను.. నాలుగేళ్లకు ఒకసారి కుంభమేళా వేడుకల్ని నిర్వహించటం తెలిసిందే.పుష్కరానికి వచ్చే మహా పండుగగా మహా కుంభమేళాను అభివర్ణిస్తారు. ఉత్తరప్రదేశ్ లోని త్రివేణి సంగమంలో పన్నెండేళ్లకు ఒసారి మహా కుంభమేళాను.. నాలుగేళ్లకు ఒకసారి కుంభమేళా వేడుకల్ని నిర్వహించటం తెలిసిందే. అయితే.. తాజాగా జరిగేవి మహా కుంభమేళా వేడుకలు. ఇలాంటి వేళ మహా కుంభమేళా జరిగే ప్రాంతాల వైపు ముస్లింలు వెళ్లొద్దని ఆలిండియా ముస్లిం జమాత్ అధ్యక్షుడు మౌలానా షాహబుద్దీన్ రజ్వీ బర్వేలీ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల వేళ.. ఆయన మరో సంచలన ఆరోపణ చేశారు.పన్నెండేళ్లకు ఒకసారి జరిగే మహా కుంభమేళ వేడుకలో ముస్లింల మతమార్పిడికి ప్రయత్నాలు జరుగు తున్న ట్లుగా ఆయన ఆరోపించారు. మహాకుంభ మేళ కార్యక్ర మంలో మతమార్పిడుల తంతు జరగబోతున్నట్లుగా తమకు విశ్వసనీయ సమాచారం అందినట్లుగా పేర్కొన్న ఆయన.. దీనికి సంబందించిన అంశాలను యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కు లేఖ ద్వారా తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఈ అంశంపై చర్యలు తీసుకోవాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని తేల్చారు.సనాతన ధర్మాన్ని పాటించే హిందువులు నడిపే దుకాణాల నుంచి పూజాసామగ్రిని కొనుగోలు చేయాలని అఖిల భారతీయ అఖాడ పరిషత్ పిలుపును ఇచ్చిన తరుణంలో అందుకు భిన్నమైన ఆరోపణలు రావటం ఇప్పుడు సంచలనంగా మారింది. ఈసారి మహా కుంభమేళా వేడుకలు ఈ నెల 13 నుంచి 26వ తేదీ వరకు ప్రయాగ్ రాజ్ లో జరగనున్న సంగతి తెలిసిందే.కుంభమేళా జరిగే ప్రాంతాల్లో స్థానిక ముస్లింలు వ్యాపారాలు చేసుకోనివ్వకుండా అడ్డుకోవాలనే ఉద్దేశంతో కొన్ని హిందూ సంస్థలు కుట్ర పన్నుతున్నట్లుగా విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి వేళ.. ఆలిండియా షియా పర్సనల్ లా బోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా యాసూబ్ అబ్బాస్ స్పందన మరోలా ఉంది. కుంభమేళా పరిసరాలకు ముస్లింలు వెళ్లినా వారికే మీ నష్టం ఉండదని.. ఒక ప్రార్థనా స్థలానికి వెళ్లినంత మాత్రాన ముస్లిం వ్యక్తి తన మత విశ్వాసాన్ని మార్చుకునేంత బలహీనంగా ఇస్లాం లేదన్న అభిప్రాయాన్ని గమనార్హం.

# ప్రియాంకా గాంధీ బుగ్గలు అంటూ బీజేపీ నేత !

**వయనాడ్:** లేటెస్ట్ గా బీజేపీ నేత ఒకరు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు వయనాడ్ ఎంపీ అయిన ప్రియాంకా గాంధీ మీద అనుచితమైన వ్యాఖ్యలే చేశారు.రాజకీయాల్లో సంచలనం కోసం మాట్లాడుతున్నారా లేక ప్రజల యొక్క అటెన్షన్ గెయిన్ చేయడానికి ట్రిక్స్ ఉపయోగిస్తున్నారా అన్నది తెలియదు కానీ కొంత మంది నేతలు తమ వాచాలత్వాన్ని చూపిస్తూ చపలచిత్తాన్ని చాటుకుంటూ ఉన్నారు. లేటెస్ట్ గా బీజేపీ నేత ఒకరు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు వయనాడ్ ఎంపీ అయిన ప్రియాంకా గాంధీ మీద అనుచితమైన వ్యాఖ్యలే చేశారు.
రమేష్ బిధూరీ అనే ఆయన ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున అభ్యర్ధిగా పోటీ చేస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఆయన అనవసరంగా ప్రియాంకా గాంధీ ప్రస్తావనను తీసుకుని వచ్చారు. తాను గెలిస్తే తన నియోజకవర్గంలోని రోడ్లను ప్రియాంకా గాంధీ బుగ్గల మాదిరిగా నున్నగా చక్కంగా స్మూత్ గా చేస్తాను అని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఆయన సెటైరికల్ గా చేసినట్లుగా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని విపక్షాలు






ఫైర్ అవుతున్నాయి.అలా ఇది ఇపుడు వివాదంగా మారింది. కాంగ్రెస్ నేతలు అయితే సదరు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్ధి ప్రియాంకా గాంధీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. మరో వైపు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ కూడా దీని మీద విమర్శలు చేశారు. మహిళల పట్ల బీజేపీ వైఖరి ఇది అని ఆయన దుయ్యబెట్టారు.అయితే తాను చేసిన వ్యాఖ్యల్లో తప్పేమి ఉందని రమేష్ బిధూరీ అంటున్నారు. పైగా గట్టిగా సమర్ధించుకుంటున్నారు. గతంలో మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్ బీహార్ లో రోడ్లను ప్రఖ్యాత సినీ నటి హేమామాలిని బుగ్గలతో పోల్చి ఆ విధంగా నున్నగా చేస్తాను అని జనాలకు చెప్పలేదా అని ప్రశ్నిస్తున్నారు.లాలూ వ్యాఖ్యలు కరెక్ట్ అయితే తన వ్యాఖ్యలు కరెక్ట్ అని ఆయన అంటున్నారు. హేమమాలిని ప్రియాంకా గాంధీ కంటే ప్రఖ్యాతి చెందిన వారని ఆమె ప్రముఖ నటి అంతే కాదు రాజకీయ నేత ఎంపీ అని ఆయన అన్నారు. మరి లాలూ చేత ఎందుకు క్షమాపణలు కోరలేదని లాజిక్ పాయింట్ ని ఆయన తీస్తున్నారు.అయితే ఎపుడో దశాబ్ద కాల క్రితం ఆ ఇష్యూ జరిగింది. ఇపుడు వేడిగా వాడిగా ఢిల్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ రమేష్ బిధూరీ ఈ విధంగా వ్యాఖ్యలు చేయడంతో అంతా మండిపడుతున్నారు.

## కెనడా ప్రధాని సంచలన నిర్ణయం.. రాజీనామా యోచనలో ట్రూడో..!




**కెనడా :** కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. లిబరల్ పార్టీ అధ్యక్ష పదవి పాటు ప్రధాని పదవికి ఆయన రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. రానున్న 48 గంటల్లో ట్రూడో రాజీనామా చేయబోతున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ట్రూడోకు దేశవా ్యప్తంగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమ వుతోంది. అదే సమయంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో లిబరల్ పార్టీ గెలుపు అవకాశాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని ట్రూడో భావిస్తున్నట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. రానున్న 48 గంటల్లోనే ఆయన రాజీనామా ప్రకటన ఉంటుందని లిబరల్ పార్టీ నేతలను ఊటంకిస్తూ అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. అయితే, ప్రధాని పదవికి రాజీనామా చేస్తారా..? లేదా..? అనే విషయంపై స్పష్టత లేదు.2013లో పార్టీ తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ఆయన ప్రధాని పదవిని చేపట్టారు. ఇక గత పదేళ్లుగా పదవిలో ఉన్న ట్రూడో ప్రాభవం ఇటీవలి కాలంలో మసకబారుతూ వస్తున్నది. ప్రస్తుతం ట్రూడోపై దేశ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పెరుగుతున్న ధరలు, ఇళ్ల సంక్షోభానికి కారణమైన ట్రూడోపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. దీంతో ఆయన నాయకత్వాన్ని మార్చాలంటూ సొంత పార్టీ నేతల నుంచే ఒత్తిడి తీవ్రంగా ఉంది. 2025 అక్టోబర్‌లో కెనడా సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి.

## టీడీపీ మాస్టారుకు టైమ్ కలసిరావడంలేదా ? పుష్కర కాలంగా ఆయన రాజకీయంగా ఇబ్బందులోనే ఉన్నారు పార్టీలు వరసబెట్టి మారుతూ వస్తున్నారు

**విశాఖ జిల్లా :** ఉమ్మడి విశాఖ జిల్లా అనకాపల్లికి చెందిన సీనియర్ నేత మాజీ మంత్రి దాడి వీరభద్రరావుకు రాజకీయంగా కాలం కలిసి రావడం లేదు. పుష్కర కాలంగా ఆయన రాజకీయంగా ఇబ్బందులోనే ఉన్నారు పార్టీలు వరసబెట్టి మారుతూ వస్తున్నారు. అయినా ప్రయోజనం అయితే కనిపించడం లేదు.తన రాజకీయ వారసుడిని నిలబెట్టాలని ఆయన చేస్తున్న ప్రయత్నాలు సైతం పెద్దగా వర్కౌట్ కావడం లేదు. ఒక్క 2014 ఎన్నికల్లో మాత్రం ఆయనకు వైసీపీ టికెట్ ఇచ్చింది. అలా ఎన్నికల్లో పోటీ చేసి దాడి కుమారుడు ఓడారు. ఆ తరువాత ఆ పార్టీని వీడారు. టీడీపీ అధికారంలోకి రావడంతో ఆ వైపుగా చేరారు.అయితే అక్కడ ఏమీ చాన్స్ లేకపోయేసరికి 2019లో మళ్లీ వైసీపీ వైపు వచ్చారు. అయిదేళ్ల పాటు వైసీపీ అధికారంలో ఉంది కానీ దాడికి ఎమ్మెల్సీ కోరిక తీరలేదు, కుమారుడికి అనకాపల్లి ఎమ్మెల్యే టికెట్ దక్కలేదు. దాంతో



తిరిగి టీడీపీకి 2024 ఎన్నికల్లో వచ్చేశారు.అయితే టీడీపీలో చేరినా ఆ పార్టీ అధికారంలోకి వచ్చినా దాడి ఫ్యామిలీకి ఏ పదవీ అయితే ఇప్పటిదాకా దక్కలేదు. రెండు విడతలుగా నామినేటెడ్ పదవుల పందేరం సాగింది. అనకాపల్లి నుంచి మాజీ ఎమ్మెల్యే టీడీపీని మొదటి నుంచి కనిపెట్టుకుని ఉన్న నేత పీలా గోవింద సత్యనారాయణకు కీలకమైన నామినేటెడ్ పదవిని ఇచ్చారు. దాంతో మరో పదవి ఈ నియోజకవర్గానికి దక్కే చాన్స్ కనిపించడం లేదు.ఇక ఎమ్మెల్సీ పదవుల పందేరంలో మాజీ ఎమ్మెల్యే బుద్ధ నాగ జగదీశ్వరరావుకు చాన్స్ ఉంది అని అంటున్నారు. ఆయన పట్ల టీడీపీ అధినాయకత్వానికి మంచి గురి మీద ఉంది. ఈ నేపథ్యం చూసినపుడు 2029 ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద కుమారుడుకి టికెట్ దక్కవచ్చు అన్న ప్రచారం అయితే ఇప్పటి నుంచే వినిపిస్తోంది.మరి దాడికి కానీ ఆయన వారసుడికి కానీ దక్కేదెమిటి అన్న ప్రశ్నలు ఉన్నాయి. అయితే అధికార పార్టీలో వారు ఉండడమే ఒక సంతృప్తిగా చేసుకోవాలని అంటున్నారు. పార్టీలు వరసగా మారడం వల్ల సీనియర్ నేతగా ఉన్నా దాడి రాజకీయంగా ఇబ్బంది పడుతున్నారు అని అంటున్నారు. టీడీపీలో ఆరు సార్లు ఎమ్మెల్యే టికెట్ ని సాధించి నాలుగు సార్లు గెలిచి మంత్రిగా అనేక శాఖలు దాడి చూశారు అలాగే ఎమ్మెల్సీగా ఒక పర్యాయం అధినాయకత్వం ఇచ్చిన చాన్స్ అందుకుని శాసనమండలిలో విపక్ష నేతగా కేబినెట్ ర్యాంక్ హోదాను అందుకున్నారు.ఇలా పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిన నేపథ్యంలో టీడీపీని వీడకుండా ఉండినట్లు అయితే దాడి కుటుంబానికి మంచి ఫ్యూచర్ ఉండేదని అంటున్నారు. టీడీపీలో ఇపుడు అంతా కొత్త తరం వైపు చూస్తున్నారు విధేయతకు పెద్ద పీట వేస్తున్నారు. దాంతో పార్టీలు మారి వచ్చిన వారిని చేర్చుకున్నా పదవులు అని అంటున్నారు.


## బీజేపీ సర్కారు తీరుపై ప్రతిపక్ష బీజేడీ ఆగ్రహం.. భువనేశ్వర్‌లో పెద్ద ఎత్తున ఆందోళన..



**ఒడిశా:** బీజేపీ ప్రభుత్వ తీరుపై ప్రతిపక్ష బీజేడీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నికల సందర్భంగా అధికారమే లక్ష్యంగా ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చిన బీజేపీ.. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మండిపడింది. ద్రవ్యోల్బణం పెరుగుతున్నా ప్రభుత్వానికి పట్టడంలేదని, నిత్యావసర వస్తువుల ధరలకు కళ్లెం వేయడం ప్రభుత్వానికి చేతగావడం లేదని ఆరోపించింది.ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా బీజేడీ పెద్ద ఎత్తున ఆందోళనకు తెరతీసింది. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో సోమవారం ప్రతిపక్ష బీజేడీ శ్రేణులు భారీగా గుమిగూడాయి. ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు భారీ బహిరంగసభను ఏర్పాటు చేశాయి. ఒడిశాలో బీజేడీ అందోళనకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు..

## భీకర మంచు తుఫాన్.. 7 రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ

**న్యూయార్క్:** అమెరికాపై మంచు తుఫాన్ అటాక్ చేసింది. వింటర్ స్టార్మ్ సుమారు 6 కోట్ల మంది అమెరికన్లపై తీవ్ర ప్రభావం చూపనున్నది. అనేక ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మొత్తం ఏడు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు. కాన్సాస్ సిటీపై పెను ప్రభావం పడింది. మిస్సోరీ, కెంటకీ, వర్జీనియా, వెస్ట్ వర్జీనియా, అర్కాన్సాస్, న్యూజెర్సీ రాష్ట్రాల్లోనూ మంచు తుఫాన్ బీభత్సం సృష్టిస్తున్నది. మంచు తుఫాన్‌కు బ్లెయిర్‌గా నామకరణం చేశారు. సుమారు 30 రాష్ట్రాల్లో ఆ తుఫాన్ ప్రభావం ఉన్నది. బ్లెయిర్ మంచు తుఫాన్ వల్ల.. అధిక స్థాయిలో మంచు, ఐస్, సబ్ జీరో ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి.పోలార్ వొర్టెక్స్ వల్ల విపరీత వాతావరణ పరిస్థితులు ఏర్పడినట్లు వాతావరణ శాఖ



నిపుణులు చెబుతున్నారు. ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వీస్తున్న చల్లటి గాలి.. సెంట్రల్ అమెరికాను ప్రస్తుతం వణికిస్తున్నది. ఇప్పటికే వేల సంఖ్యలో విమానాలు ఆలస్యం అవుతున్నాయి. కొన్నింటిని రద్దు కూడా చేశారు. తుఫాన్ వల్ల అనేక ప్రాంతాల్లో రోడ్లు జామయ్యాయి. స్కూళ్లను మూసి వేశారు. సోమవారం తర్వాత పరిస్థితులు మెరుగయ్యే అవకాశాలు ఉన్నట్లు వెదర్ శాఖ తెలిపింది.కాన్సాస్ సిటీలో 32 ఏళ్ల తర్వాత మళ్లీ భారీ స్థాయిలో మంచు కురిసింది. రానున్న కొన్ని రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరీ దారుణంగా పడిపోనున్నాయి. మైనస్ 10 నుంచి 15 డిగ్రీలకు పడిపోయే ఛాన్సు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. కాన్సాస్‌కు ప్రత్యేకంగా అలర్ట్ జారీ చేశారు. ఇండ్ల నుంచి ఎవరూ బయటకు రావొద్దు అన్నారు. ఫిలడెల్ఫియాలో స్కూళ్లు, ప్రభుత్వ ఆఫీసులను మూసివేశారు. మిస్సోరీ, ఇలియనాస్, లూసియానా, కెంటకీ రాష్ట్రాల్లో.. సుమారు రెండు లక్షల ఇండ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. భీకరంగా కురుస్తున్న మంచు, వర్షం వల్ల.. కాన్సాస్ విమానాశ్రయాన్ని మూసివేశారు. మంచు తుఫాన్ ప్రభావం ఉన్న రాష్ట్రాల్లో.. వందల సంఖ్యలో కారు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. మిస్సోరీలో దాదాపు 600 వాహనాలు హైవేపై మంచులో చిక్కుకుపోయాయి. వర్జీనియా రాష్ట్రంలో 135 ప్రమాదాలు జరిగాయి.

న్యూస్-9 తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఇంజిన్‌లో మంటలు.. మరో విమానానికి తప్పిన పెను ప్రమాదం



**నేపాల్ :** నేపాల్ ఓ విమానానికి పెను ప్రమాదం తప్పింది. బుద్ధ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం ఇంజిన్‌లో మంటలు చెలరే గా యి. దీంతో విమానాన్ని కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. బుద్ధ ఎయిర్‌లైన్స్ విమానం సోమ వారం సిబ్బంది సహా మొత్తం 76 మంది ప్రయాణికులతో నేపాల్ రాజధాని కాఠ్‌మాండూ లోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి భద్రాపూర్‌కు బయల్దేరింది. అయితే, విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే సాంకేతిక సమస్య తలెత్తింది. ఎడమవైపు ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన పైలట్ ఈ విషయాన్ని వెంటనే అధికారులకు తెలియజేశారు. అనంతరం విమానాన్ని త్రిభువన్ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించి అక్కడ సేఫ్‌గా ల్యాండ్ చేశారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సమస్యపై ఎయిర్‌లైన్స్ స్పందించింది. విమానం ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తినట్లు వివరించింది. 'ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని తిరిగి కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించాం. ఉదయం 11:15 గంటలకు త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. మా సాంకేతిక బృందం ప్రస్తుతం విమానాన్ని తనిఖీ చేస్తోంది. మరో విమానంలో ప్రయాణికులను భద్రాపూర్‌కు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం' అని బుద్ధ ఎయిర్‌లైన్స్ ఎక్స్ వేదికగా తెలిపింది.

## రైతు భరోసా మోసంపై కర్షకుల కన్నెర్ర.. రాష్ట్ర వ్యాప్తంగా భారీగా నిరసనలు



**హైదరాబాద్ :** రైతు భరోసాపై ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల నుంచి ఆందోళనలు మొదలయ్యాయి. ఒక్కో పంట సీజన్‌లో ఎకరానికి కేసీఆర్ ఇస్తున్నట్టు రూ.5000 కాకుండా రూ.7,500 ఇస్తానని ఎన్నికల ప్రచార సభల్లో కాంగ్రెస్ ఊదరగొట్టింది. తీరా గెలిచాక ఇప్పుడు ఎకరానికి 12 వేలే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు.. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమబాట పట్టారు. ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లపై బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## టూరిస్ట్ వెహికల్‌పై నుంచి ఖడ్గమృగం ముందు పడిపోయిన తల్లీ కూతురు.. తర్వాత ఏమైందంటే



**హైదరాబాద్:** పార్క్‌లో సఫారీకి వెళ్లిన కొందరు టూరిస్ట్‌లకు భయంకరమైన అనుభవం ఎదురైంది. టూరిస్ట్ వెహికల్ నుంచి ప్రమాద వశాత్తూ తల్లీ కూతురు కిందపడిపోయారు. ఈ ఘటనలో వారిద్దరూ తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించు కున్నారు. అస్సాం రాష్ట్రంలోని కాజీరంగ్ నేషనల్ పార్క్‌లో ఎన్నో అడవి జంతువులుంటాయి. అందులో ముఖ్యంగా ఒక కొమ్ము కలిగిన ఖడ్గమృగాలు చాలా ప్రత్యేకం. దేశంలోకెల్లా ఈ ఖడ్గమృగాలు కాజీరంగ్ పార్క్ తప్ప మరెక్కడా లేవు. చాలా అరుదుగా కనిపించే ఈ ఖడ్గమృగాలను చూసేందుకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివస్తుంటారు. అలా సఫారీకి వెళ్లిన తల్లీ కూతురికి ఊహించని అనుభవం ఎదురైంది. పర్యాటకులతో మూడు జీపులు ఒంటి కొమ్ము ఖడ్గమృగాలు ఉన్న చోటుకు రైడ్‌కు వెళ్లాయి. ఈ క్రమంలో రెండు వెహికల్స్ రైట్ తీసుకుంటుండగా.. ఓ జీపులోని తల్లీ కూతురు ఒక్కసారిగా రోడ్డుపైకి ఎగిరి పడ్డారు.

ఖడ్గమృగం ముందు పడిపోయారు. ఇంతలో వారికి సమీపంలో ఉన్న మరో రినో మూడో జీపువైపుకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆ తల్లీ కూతురు తృటిలో తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డారు. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## బీజేపీ సర్కారు తీరుపై ప్రతిపక్ష బీజేడీ ఆగ్రహం.. భువనేశ్వర్‌లో పెద్ద ఎత్తున ఆందోళన..



**హైదరాబాద్:** ఒడిశా బీజేపీ ప్రభుత్వ తీరుపై ప్రతిపక్ష బీజేడీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నికల సందర్భంగా అధికారమే లక్ష్యంగా ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చిన బీజేపీ.. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫల మైందని మండిపడింది. ద్రవ్యోల్బణం పెరుగుతున్నా ప్రభుత్వానికి పట్టడంలేదని, నిత్యావసర వస్తువుల ధరలకు కళ్లెం వేయడం ప్రభుత్వానికి చేతగావడం లేదని ఆరోపించింది. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా బీజేడీ పెద్ద ఎత్తున ఆందోళనకు తెరతీసింది. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో సోమవారం ప్రతిపక్ష బీజేడీ శ్రేణులు భారీగా గుమిగూడాయి. ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు భారీ బహిరంగసభను ఏర్పాటు చేశాయి. ఒడిశాలో బీజేడీ అందోళనకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హౌస్ అరెస్ట్.. పోలీసుల అదుపులో వందలాది మంది బీఆర్ఎస్వీ



**హుజూరాబాద్ :** రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులు కొనసాగుతున్నాయి. పథకాల్లో కోతలు, ప్రజా సమస్యలపై కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీస్తున్న ప్రధాన ప్రతిక్ష నేతలను ముందస్తు అరెస్టులతో నిర్బంధిస్తున్నది. ఈ క్రమంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు. సోమ వారం తెల్లవారుజామునే కొండాపూర్‌లోని ఆయన నివాసానికి పోలీసులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. జిమ్‌కు వెళ్తున్న ఆయనను అడ్డుకుని ఇంట్లో నుంచి బయటకు వెళ్లడానికి అనుమతి నిరాకరించారు. అదేవిధంగా బీఆర్ఎస్వీ ప్రధాన కార్యదర్శి ఎం. విద్యాసాగర్‌ను పోలీసులు అర్ధరాత్రి అరెస్టు చేశారు. ఆయనతోపాటు సుమారు వంద మంది బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరికాసేట్లో ఏసీబీ విచారణకు హాజరుకానున్నారు. ఈనేపథ్యంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులను తీసుకుంటున్నారు.

# నవీన్ కి చెక్ పెట్టినట్లే కేజ్రీవాల్ కి కూడా ?

**ఢిల్లీ:** 2024 ఎన్నికల్లో గెలిస్తే కనుక నవీన్ భారతీయ రాజకీయాల్లోనే తిరుగులేని చరిత్ర సృష్టించేవారు. ఒడిషా సీఎం గా ఈసారి కూడా గెలిస్తే దేశంలో అత్యధిక కాలం పాలించిన సీఎం గా నవీన్ పట్నాయక్ సరికొత్త రికార్డుని నెలకొల్పి ఉండేవారు. ఆయన వరసగా అయిదు సార్లు సీఎం గా గెలిచారు. దాదాపుగా 24 ఏళ్ల పాటు పనిచేశారు. 2024 ఎన్నికల్లో గెలిస్తే కనుక నవీన్ భారతీయ రాజకీయాల్లోనే తిరుగులేని చరిత్ర సృష్టించేవారు. అంటే దాదాపుగా మూడు దశాబ్దాల సీఎం అన్న మాట. మరి ఆ ఖ్యాతి ఆయనకు దక్కకుండా సర్వశక్తులూ ఉపయోగించి బీజేపీ ఆయనను ఓడగొట్టింది. మాజీ సీఎం ని చేసింది. దాంతో ఆయన ఎనభయ్యేళ్ళ వయసుకు చేరువ అయిన వృద్ధ నేతగా రాజకీయాల్లో మిగిలిపోయారు. ఆయనను ఓడించేందుకు బీజేపీ అనేక వ్యూహాలను అమలు చేసింది. ప్రజలలో ఎంతో అనుబంధం పెనవేసుకున్న నవీన్ పట్నాయక్ జీవించి ఉన్నంతవరకూ సీఎం అని అంతా నమ్మిన దాన్ని కమల వ్యూహం వమ్ము చేసి పారేసింది. ఓడేంతవరకూ కూడా నవీన్ పట్నాయక్ కూడా ఆ విషయాన్ని నమ్మలేని పరిస్థితి ఉంది అంటే బీజేపీ రాజకీయ పద్మవ్యూహం ఏ స్థాయిలో అమలు చేసిందో అన్నది అర్థం చేసుకోవాలి. ఇపుడు అదే రాజకీయ తంత్రాన్ని ఢిల్లీ మాజీ



సీఎం అరవింద్ కేజ్రీవాల్ మీద ప్రయోగిస్తోంది అని అంటున్నారు. ఈసారి కనుక ఆప్ ని ఓడిస్తే ఇక ఆ పార్టీకి రాజకీయంగా చావు దెబ్బ కొట్టినట్లే అన్నది బీజేపీ సిద్ధాంతకర్తల ఆలోచనగా ఉంది. ఎందుకంటే ఆప్ కి అసలైన ఆకర్షణ కేజ్రీవాల్. ఆయనకు ఈసారి ఎన్నికలు అతి ముఖ్యమైనవి. ఆయన మీద లిక్కర్ స్కాం ఆరోపణలు ఉన్నాయి. కొద్ది నెలల పాటు జైలుకు వెళ్ళి వచ్చారు. ఆయన సీఎం పదవికి రాజీనామా చేయడం వెనక కూడా వ్యూహం ఉంది. తాను ప్రజా కోర్టులో నిర్దోషిగా నిరూపించుకుని మళ్లీ సీఎం గా ప్రమాణం చేస్తాను అని చెప్పి జనంలోకి వచ్చారు. అందువల్ల ప్రజా కోర్టు కూడా ఆయనను దోషి అనాలంటే ఆయన కచ్చితంగా ఓడి తీరాలి. ఆ మీదట ఆయన న్యాయపరమైన కేసులను ఎటూ ఎదుర్కోవాల్సి ఉంటుంది. మొత్తానికి రాజకీయంగా క్లిష్టమైన పరిస్థితులలో ఉన్న కేజ్రీవాల్ ని ఓడించడమే బీజేపీ పట్టుదలగా చెబుతున్నారు. అంతే కాదు ఈసారి కేజ్రీవాల్ గెలిస్తే ఆయన వరసగా ఐదోసారి ఢిల్లీకి సీఎం గా ఉంటారు. అది ఒక రికార్డు, ఢిల్లీని ఎక్కువ సార్లు పాలించిన నేతగా కేజ్రీవాల్ కి ఇప్పటికే ఒక పేరు ఉంది. ఈసారి గెలిస్తే ఇక ఎవరూ అందుకోలేని రికార్డు ఆయన సొంతం అవుతుంది. అంతే కాదు ఏకంగా దశాబ్దన్నర కాలం పైగా సీఎం గా ఉన్న వారిగా మరో రికార్డు సృష్టిస్తారు. అందుకే ఆయన రికార్డుకు బ్రేకులు వేస్తూ ఆయన ఆశలకు చెక్ పెడుతూ బీజేపీ దూకుడు చేస్తోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ పెద్దలంతా అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఒక విధంగా చావో రేవో అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అయితే వరసగా అక్కడ అనేక అభి వృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నారు. అరవింద్ కేజ్రీవాల్ పాల నలో అభివృద్ధి ఏమీ జరగలేదని కూడా విమర్శిస్తున్నారు. మొత్తా నికి చూస్తే ఆప్ అధినేత అరవింద్ ఈసారి కూడా గెలిచి బీజేపీ రాజకీయ పద్మవ్యూహం ఛేదించిన అభిమన్యుడు అవుతారా లేక ఒడిషా నవీన్ పట్నాయక్ మాదిరిగా ఉంది అంటున్నారు.

## భారత అమ్ముల పొదిలో ఆయుధం : చైనా పాక్ లకు షాక్ అయినా సరే భారత్ వీటిని పట్టించుకోకుండా తానుగా ఎదుగుతూ వస్తోంది



**హైదరాబాద్:** భారత దేశం అంటే విషం కక్కే దేశాలు పొరుగున ఉన్నాయి. సహనంతో వ్యవహరించే భారత్ అంటే దాయాది పాక్ కి చెలగాటం గా ఉంటుంది. ఇక మరో పొరుగు దేశం చైనాకు కూడా కయ్యానికి కాలు దువ్వాలనిపిస్తుంది. అయినా సరే భారత్ వీటిని పట్టించుకోకుండా తానుగా ఎదుగుతూ వస్తోంది. ప్రపంచానికి మిత్రుడుగా మారుతూ వస్తోంది. భారత్ గడచిన కొంతకాలంగా ప్రపంచంలో అతి ముఖ్య దేశంగా ఉంది. కరోనా సమయంలో భారత్ ప్రపంచానికి చేసిన సాయంతో భారత్ అంటే చిన్నా పెద్దా దేశాలు అనేకమైనవి అభిమానం పంచుకున్నాయి. ఇక ప్రపంచానికి పెద్దన్నగా భావించే అమెరికా భారత్ తన నిజమైన నేస్తం అంటోంది.

ఉక్రెయిన్ మీద తన మూడో కన్ను తెరచిన రష్యాను చూసి ఇతర దేశాలు వణికిన నాడు అదే రష్యాతో చెలిమి చేయడమే కాదు అతి సన్నిహిత మిత్రుడుగా మెలిగిన భారత్ ని చూసిన వారు దౌత్య నీతిలో భారత్ గ్రేట్ అనుకున్నారు. ఈ రోజున ఐదో అతి పెద్ద ఆర్థిక శక్తిగా భారత ఉంది. సమీప భవిష్యత్తులో మూడవ శక్తిగా మారనుంది. ఇక రక్షణ రంగంలో భారత్ ఎగుమతులు గడచిన కాలంలో బాగా పెరిగాయి. భారత్ స్వయం సమృద్ధి సాధిస్తూ ముందుకు సాగుతోంది. ఇక భారత్ కి ఇరుగు పొరుగు దేశాల నుంచి ఇబ్బందులు ఉన్న వేళ రక్షణ రంగంలో తాను బలంగా ఉండాలని చూస్తోంది. ఆ దిశగా అనేక చర్యలను తీసుకుంటోంది. ఇవన్నీ ఇలా ఉంచితే భారత్ రష్యా రెండు దేశాలు కలసి అభివృద్ధి చేసిన క్షిపణి పేరు బ్రహ్మోస్. ఈ క్షిపణికి ఆ పేరు ఎలా వచ్చింది అంటే భారత్ లో ప్రవహించే బ్రహ్మపుత్ర నది అలగే రష్యాలో ని నది మోస్వా ల పేర్లు కలిపిన కారణంగా అని చెబుతారు. బ్రహ్మోస్ క్షిపణి ఈ రోజున ప్రపంచ దేశాలను ఆకట్టుకుంటోంది. ఈ క్షిపణి గొప్పదనం ఏంటి అంటే అద్భుతమైన వేగంతో ముందుకు సాగుతుంది. ధ్వని కంటే మూడు రెట్లు వేగంగా దూసుకుని పోతుంది. ఈ వేగం కారణంగా శత్రు దేశాలు ఈ క్షిపణిని ఏ మాత్రం గుర్తించలేవు. ఈ క్షిపణి గాలిలో ఉండగానే తన విమాన మార్గాన్ని సర్దుబాటు చేసుకోగలదు. ఒకసారి ప్రయోగించాక అప్పటి పరిస్థితులను బట్టి తన గమనంలోనే తగిన రీతిన మార్గాన్ని మార్చుకుంటూ ప్రత్యర్థిని తుత్తునియలు చేయగలరు. అలా తాను ఏ లక్ష్యానికి నిర్దేశించబడ్డానో తాను నూరు శాతం పరిపూర్తి చేయగల సత్తా బ్రహ్మోస్ క్షిపణికి ఉంది. ఒక సారి కనుక బ్రహ్మోస్ ని శత్రువుల మీద ప్రయోగించడం అంటూ జరిగితే కచ్చితంగా అది వారి మీద దాడి చేసి వస్తుంది. అత్యాధునిక సాంకేతికతో రూపుదిద్దుకున్న బ్రహ్మోస్ క్షిపణికి ఫైర్ అండ్ ఫర్గెట్ ఫీచర్ అన్నది ఉండడం సరికొత్త టెక్నాలజీ. దీని ఆసరాతో ఒక్కసారి ప్రయోగిస్తే చాలు తదుపరి ఆదేశాలు ఏమీ ఎవరూ చెప్పకుండానే తన మార్గాన్ని అది గుర్తించి మరీ శత్రువుని మట్టుబెట్ట గలదు. అందువల్లనే చైనాకు పాక్ కి బ్రహ్మోస్ అంటే ఒక షాక్. దానికి ఈ రోజుకీ జవాబు చెప్పే సత్తా ఈ రెండు దేశాలకూ లేదు. ఇంతటి అరవీర భయంకరమైన ఆయుధం భారత్ అమ్ముల పొదిలో ఉండడంతో చైనా పాక్ వణుకుతున్నాయని రక్ష రంగ నిపుణులు చెబుతారు. ఇక ఈ క్షిపణికి ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. చాలా దేశాలు ఈ క్షిపణిని భారత్ నుంచి కొనుగోలు చేయడానికి ఆసక్తిని చూపిస్తున్నాయి. ఫిలిప్పీన్స్ ఇప్పటికే ఈ క్షిపణిని కొనుగోలు చేసింది. వియత్నాం కూడా కొనుగోలు చేయాలనుకుంటోంది. ఇండోనేషియా కూడా తాను రెడీ అంటోంది. భారత్ లో ఈ నెల 26న జరిగే గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరవుతున్న ఇండోనేసియా అధ్యక్షుడు ప్రభోవ్ సుభియాంటో ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ కాబోతున్నారు. ఆయన బ్రహ్మోస్ క్షిపణిని కొనుగోలు చేసే విషయంలో భారత్ తో ఒప్పందాన్ని కుదుర్చుకోబోతున్నారు అని అంటున్నారు. ఈ ఒప్పందం కనుక కుదిరితే భారత్ బ్రహ్మోస్ క్షిపణిని తయారు చేసి ఇండోనేసియాకు రెండేళ్ళలో అందిస్తుంది అని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. మొత్తానికి చైనా పాక్ లకు మాత్రం కంటికి కునుకు లేకుండా బ్రహ్మాఅస్ చేస్తోంది.

# కొక్కొరొక్కో... సంక్రాంతి పందేనికి వేళయింది !

**గోదావరి:** కోడి కూతతో పల్లెలు లేస్తాయి. గతంలో చూస్తే గడియారాలు కంటే కూడా కోడి కూతకే ఎక్కువ విలువ ఎన్ని వాచీలు వచ్చినా ఎంత కాలం నడచినా కూడా ఈ రోజుకీ కోడి కూతకే చాలా పల్లెలు లేవడం జరుగుతోంది. అంతలా గ్రామీణ ప్రాంతాలు కోడితో తొలి పొద్దుకు ముందు నుంచే అనుబంధాన్ని పెనవేసుకుంటూ వస్తున్నాయి. ఇక గ్రామీణ ప్రాంతాలలో అచ్చమైన తెలుగు పండుగ ఆంగ్ల సంవత్సరంలో వచ్చే మొదటి పెద్ద పండుగ అయిన సంక్రాంతికి కోడికీ భలే లింక్ ఉంది. సంక్రాంతి వచ్చిందంటే చాలు కోడి పందేలకు తెర లేస్తుంది. బరులు గీస్తుంది, పురులు విప్పుకున్న పురుషం అంతా కోడి పందేలలో కనిపిస్తుంది. ఏటా మూడు నాలుగు రోజుల పాటు సాగే ఈ కోడి పందేలు పల్లె సీమలకు కొత్త కళను తెస్తాయి. అంతే కాదు తమిళనాడులో జల్లికట్టు మాదిరిగా సంప్రదాయానికి పెద్ద పీట వేస్తూ పల్లె ముచ్చట్లు చెబుతారు. ఎప్పటి మాదిరిగానే 2025 వచ్చేసింది. ఈసారి కూడా పల్లెలన్నీ కోడి పందేల కోసం సిద్ధమవుతున్నాయి. ఎటు చూసినా ఆ సందోహం కనిపిస్తోంది. సంక్రాంతి పండుగకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. వారం గడిస్తే ఇక ముంగిట్లో పండుగే. దాంతో కోడి పందేలకు అంతా రెడీ అవుతోంది. ఎవరి లెవెల్ వారిది ఎవరి స్థాయి వారిది అన్నట్లుగా గొప్పోళ్ల నుంచి సగటు జనాల వరకూ ఏ బరులు గీస్తున్నారు. కోడి పందేలకు తెర లేపుతున్నారు. సంక్రాంతి పండుగ అంటే కోడి పందేలు అన్నది వెంటనే తోస్తుంది. అది లేక పోతే ఇది లేదు అన్నట్లుగా ఉంటుంది. ఇక గోదావరి జిల్లాలలో కోడి పందేలు ఒక



ప్రత్యేకతగా చూడలి, నిజంగా గ్రామీణ వాతావరణం ఈ రోజుకీ అక్కడ పచ్చగా వెచ్చగా ఉంటుంది. అంతే కాదు సంప్రదాయాలు సంస్కృతి కూడా అక్కడ కనిపిస్తుంది. దాంతో ఈసారి కోడి పందేలు కోట్ల రూపాయలతో సాగుతున్నాయని అంటున్నారు. కోడి పందేలు కట్టేవారు ఒక ఎత్తు అయితే చూడడానికి వచ్చేవారు మరో ఎత్తు. కార్ల నుంచి సైకిళ్లూ కాలి నడకన కూడా వచ్చి మరీ ఈ పందేలను చూస్తారు. దాంతో సంక్రాంతి పండుగ తిరునాళ్ళనే తలపిస్తుంది. వేలాదిగా జనాలు కోడి పందేలా బరుల వద్దకు చేరుతారు అంటే అతి పెద్ద వేడుక ఎలాంటితో మరి చెప్పాల్సిన అవసరం అయితే లేదు. ఇక ఆరేడు నెలల బట్టి కూడా సంక్రాంతి కోడిని పందెం కోడిని రెడీ చేస్తారు. దానికి ఎంతో పౌష్టికమైన అహారాన్ని కూడా అందిస్తారు.

దానికి మామూలుగా శిక్షణ ఇచ్చి బరులలోకి వదలరు. ఎంతో కసరత్తు చేయిస్తారు. ఒక విధంగా చెప్పాలీ అంటే పందెం కోడి అంటే మల్ల యోధుడికి ఏ మాత్రం తీసిపోదు అని చెప్పాల్సిందే. గెలిచిన కోడి అంటే దానికి వచ్చే ఖ్యాతి అపారంగా ఉంటుంది. దానిని ఒక మహారాజుగా చేసి ఊరిలో ఊరేగింపు చేస్తారు. ఇక దానిని పెంచిన ఆసామికి ఏదో రాజ పదవి దక్కినంట్లే ఫీల్ అవుతాడు. ఈసారి కోడి పందేలకు అంతా సిద్ధం అయిపోతోంది. గోదావరి జిల్లాలలో హెటళ్ళు అడ్వన్స్ బుకింగ్ తో హౌస్ ఫుల్ అయిపోయాయి. నాలుగు రోజుల పాటు గోదావరి ఏరియాలో విడిది చేయడానికి డబ్బున్న మారాజులు అంతా తరలి వస్తున్నారు. దాంతో ఈ సంక్రాంతి సరికొత్తగా గతంలో లేని విధంగా చేసుకోవడానికి కూడా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక సంక్రాంతి వేళ కోడి పందేలు బరులతో పాటు మందూఒ ముక్కా అన్నీ కూడా ఉండాల్సిందే. దాంతో దేని బిజినెస్ దానిదే అన్నట్లుగా కోట్ల రూపాయలు అలా ఏరులై పారుతాయి. మొత్తానికి చూస్తే గోదావరి సంక్రాంతి ఒక స్పెషల్ గానే చెప్పాలి. గోదావరి చల్లంగా పారుతూ ఇవన్నీ గమనిస్తుంది. పల్లె మేలుకొలుపుని చూస్తుంది. ఒళ్ళు విరుపుని చూస్తుంది. కోడి పందేలలో రోషాని పౌరుషాన్ని చూస్తుంది. అన్నీ చూస్తూ ఇదే మన సంప్రదాయం అని చెబుతుంది. పెద్ద పండుగకు ఎపుడూ గోదావరి తల్లి చల్లని ఆశీస్సులు ఉంటాయని జనాలు కూడా నమ్ముతారు. ఏది ఏమైనా ఈసారి కూడా శభాష్ అనేలా పందెం కోళ్ళు కాళు దువ్వుతున్నాయి. గెలుపు ఓటముల సంగతి పక్కన పెడితే ఇది ఒక ఆనవాయితీగా వస్తోంది. ఇది మట్టి నేర్పిన కల్చర్ గా భావిస్తూ తరాలు మారినా కొనసాగిస్తూ వస్తున్నరు. సో ఈసారి కూడా అంతా పక్కా రెడీ అని అంటున్నారు.

# గడ్డ కట్టిన అమెరికా.. 2011 తర్వాత అత్యంత కష్ట కాలం

**అమెరికా:** అమెరికాలో భారీ మంచు తుఫాను 15 పైగా రాష్ట్రాలపై ప్రభావం చూపనుంది. దీంతో 6 కోట్ల మంది ప్రభావితం కానున్నారు.

అమెరికా వణుకుతోంది.. శీతల గాలులతో గడ్డ కట్టుకుపోతోంది.. 14 ఏళ్ల కిందటి వాతావరణ బీభత్సాన్ని తలపిస్తోంది.. ఒకటికి పది రాష్ట్రాలు ప్రభావితం అవుతున్నాయి. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతోంది.. దీనికితోడు భారీ వర్షం ముప్పు ముంగిట అమెరికా నిలిచింది. ఈ దశాబ్దిలోనే అతి తీవ్ర తుపానుగా వాతావరణ శాఖ దీనిని అంచనా వేస్తోంది. అమెరికాలో భారీ మంచు తుఫాను 15 పైగా రాష్ట్రాలపై ప్రభావం చూపనుంది. దీంతో 6 కోట్ల మంది ప్రభావితం కానున్నారు. దీనంతటికీ కారణం.. మధ్య అమెరికాలో మొదలైన శీతల తుఫాను.



పోలార్ వర్టెక్స్ తో ఇది తూర్పు దిశగా కదులుతోందట. దీంతో ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. మిస్సోరీ రాష్ట్రం నుంచి మధ్య అట్లాంటిక్ వరకు మంచు తుఫాను విస్తరించనుందట. 2011 తర్వాత ఇదే అతి తీవ్ర శీతల తుఫాను అంటున్నారు. దీంతో ప్రయాణం ప్రమాదకరం అనే హెచ్చరికలు జారీ చేశారు. పైగా ఇదే తీవ్రత వారం పాటు ఉంటుందట. రాష్ట్రాలు అలర్ట్.. ప్రస్తుత పరిస్థితుల రీత్యా కెంటకీ, వర్జీనియా, కాన్సాస్, ఆర్కాన్సాస్ రాష్ట్రాలు ఎమర్జెన్సీ విధించాయి. దక్షిణాదిన ఉన్న మిస్సిస్సిపీ, ఫ్లోరిడా కూడా ప్రమాదకర చలి వాతావరణం హెచ్చరికలు జారీ చేశాయి. మిస్సోరీ, ఇల్లినోయీలో భారీ మంచు వర్షం ప్రమాదం ఉందట. ఇక కన్సాస్, ఇండియానాల్లో 20 సెం.మీ, వర్జీనియాలో 10–25 సెం.మీ మేర మంచు కురుస్తుందని ఆక్యు వెదర్ తెలిపింది. వాషింగ్టన్ డీసీ, బాల్టిమోర్, ఫిలడెల్ఫియాలు సిద్ధం అవుతున్నాయి. అనేక ప్రాంతాల్లో వాహనదారులు మంచులో జారీ అయ్యాయి.

# హన్మకొండలో చిల్డ్రన్స్ ట్రాఫిక్ అవేర్ నెస్ పార్క్ శంకుస్థాపన



**హనుమకొండ జిల్లా : ఆత్మకూర్ 6.** :హనుమకొండలో చిల్డ్రన్స్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ శంకుస్థాపన చేసిన మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్హన్మకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించిన మంత్రులు. ఈ కార్యక్రమంలో ఎంపి కవిత, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, తెలంగాణ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరాటే యోగాలో రాణిస్తున్న అన్నా చెల్లెలు అదుర్స్



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 06,** కౌటాల మండలంలోని గురుడు పేట్ గ్రామానికి చెందిన నికోడే యశ్వంత్ రామ్(కరాటే), య శ్విత(యోగా)లో రాణిస్తున్నారు.

ఆదివారం స్టేట్ లెవల్ ఓపెన్ టు అల్ 2025 పోటీలో పాల్గొన్న యశ్వంత్ బంగారు పతకం సాధించగా, 30 డిసెంబర్ 2024న జరిగిన జాతీయ స్థాయి యోగా పోటీల్లో యశ్విత ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం సాధించింది. పిల్లలు ఆటల్లో రాణించడంపై తల్లిదండ్రులు గ్రామంలోని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మెల్సీదండే విఠల్ ఆధ్వర్యంలో 10 క్లాస్ విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 06,** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాఎమ్మెల్సీదండే విఠల్ చెప్పిన మాట ప్రకారం 10 వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణశాతం పెంచే విధంగా విద్యార్థులకు పదవతరగతి పరీక్షలు ముగిసే వరకు అల్పాహారాన్ని అందిస్తానని చెప్పారు.సోమవారం చెప్పిన మాట ప్రకారం బెజ్జూర్ మండల కేంద్రం లోని జెడ్ పి ఎస్ ఎస్ 10 వ తరగతి విద్యారులకు మరియు ఉట్ సారంగపల్లి గ్రామంలోని 10 వ తరగతి విద్యార్థులకు అల్పాహారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బెజ్జూర్ మాజీ సర్పంచ్ పెద్దల సుగుణ,మాజీ ఎంపీటీసీ సభ్యులు నాయిని భాగ్య కాంగ్రెస్ నాయకులు సామల రాజన్న,రంగు సురేష్ గౌడ్, జంగటి మల్లేష్,పెద్దల శకర్, సల్మాన్ ఖాన్,ఇగురపు వెంకటేష్,మెరుగు రమేష్, షణ్ముఖ చారి,కిరణ్ కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

# భారత్ లో చైనా వైరస్ తొలి కేసు నమోదు!




**చైనాలో వేగంగా వ్యాపిస్తున్న హెచ్ఎమ్ పివి భారత్ ను చేరినట్లు తెలుస్తోంది**

**బెంగళూరు : జనవరి 6,** బెంగళూరులో ఓ 8 నెలల చిన్నారి అస్వస్థతకు గురికాగా ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి ల్యాబ్ టెస్టులో బేబీకి హ్యూమన్ మెటాన్యు మోవైరస్ పాజిటివ్ అని తేలింది. ఈ కేసు గురించి తమకు సమాచారం అందినట్లు కర్ణాటక ప్రభుత్వం పేర్కొంది.అయితే తమ ల్యాబులో దీన్ని ఇంకా నిర్ధారించాల్సి ఉందని తెలిపింది.

# ఎఫ్ 1 హైబ్రిడ్ మిరప శివమ్ 24 మిర్చి తోట క్షేత్ర ప్రదర్శన



**గార్ల :జనవరి 6,** :సోమవారం గార్ల మండలం సీతంపేట గ్రామంలో ప్రభాకర్ హైబ్రిడ్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఎఫ్ 1 హైబ్రిడ్ మిరప శివమ్ -24 మిర్చి రకం రైతు బానోత్ ధర్మ వారి తోటలో రైతు ప్రదర్శన క్షేత్రం ప్రదర్శించడం జరిగింది అధిక దిగుబడి, అత్యధిక రాబడి నిచ్చు హైబ్రిడ్ మిరప సన్న రకం, ముదురు ఎరుపు రంగులో ఉండి అధిక ఘాటు కలిగినది,ఆయిల్ శాతం ఎక్కువ ,మొక్కలు, కొమ్మలు దృఢముగా వ్యాపించే రకము ,ఎకరానికి 35 క్వింటాలు దిగుబడి వస్తుంది . ఈ సందర్భంగా మండల అగ్రికల్చర్ ఆఫీసర్ కావటి రామారావు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనములను ఎంపిక చేసుకోవాలని,ఈ యొక్క విత్తనం కాయ సైజు, ఎరుపు రంగు కలిగి ఉండడం, ఇక్కడ నేలలకు చాలా అనువుగా ఉంటుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ కావటి రామారావు
ప్రభాకర్ హైబ్రిడ్ సీడ్స్ వారి మేనేజింగ్ డైరెక్టర్ కిరీటి, రీజినల్ మేనేజర్ ద్వారకానాథ్, సేల్స్ ఆఫీసర్ గంట కృష్ణ, ఖమ్మం జిల్లా డిస్ట్రిబ్యూటర్, న్యూ శ్రీకృష్ణ ఎంటర్ ప్రైజెస్ లింగాల ఉమేష్, నాగ మహేశ్వర ఎంటర్ ప్రైజెస్ లింగాల మహేష్,గార్ల మండల చుట్టుపక్కల గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని పండిన మిర్చి తోటను పరిశీలించారు. అనంతరం మిర్చి పండించిన రైతు ధర్మ నాయక్ ను శాలువా కప్పి సన్మానించారు.

# వైరస్ తో పైలం తెలంగాణలో ఇంటింటా దగ్గు, సర్ది, జ్వరాలు

**వెదర్ మారడంతో 30 శాతం పెరిగిన శ్వాసకోశ వ్యాధులు**
**క్లైమేట్ చేంజ్, కాలుష్య ప్రభావం కూడా కారణం**
**ఇంకోవైపు చైనాలో విజృంభిస్తున్న హెచ్ఎంపీవీ వైరస్**
**ఈ వైరస్ కు ప్రస్తుతం అనుకూల వాతావరణం**
**అందుకే జాగ్రత్తలు పాటించాలంటున్న డాక్టర్లు, ఆఫీసర్లు**




**హైదరాబాద్ : జనవరి 6,** రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ఫ్లూ వైరస్ వ్యాప్తి పెరుగుతున్నది. దీంతో ప్రతి ఇంటిలో సర్ది, దగ్గు, జ్వర బాధితులు ఎక్కువవుతున్నారు. ఒకవైపు వాతావరణ మార్పులు, ఇంకోవైపు కాలుష్య తీవ్రతతో అటు పట్టణ, ఇటు గ్రామీణ ప్రాంతాల్లోనూ శ్వాసకోశ వ్యాధుల బారిన పడే వారి సంఖ్య పెరుగుతోంది. అదే సమయంలో చైనాలో విజృంభిస్తున్న హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, శ్వాసకోశ వ్యాధులకు సంబంధించినవే ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్ అయింది. ఏ లక్షణాలతో ఎక్కువ మంది హాస్పిటల్స్కు వస్తున్నారు? గత వారం రోజులుగా ఓపీ తాకిడి ఎలా ఉందనే వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఐదారోజులుగా రాష్ట్రంలో చలి తీవ్రతతో పాటు పొల్యూషన్లెవెల్స్ పెరగడం కారణంగా శ్వాసకోశ వ్యాధులతో బాధపడే రోగుల సంఖ్య ఏకంగా 30 శాతం పెరిగిందని డాక్టర్లు చెబుతున్నారు. సాధారణ ఫ్లూ మాదిరిగా ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. కానీ ఎక్కువ ఇబ్బంది పెట్టే శ్వాసకోశ సమస్యలు వస్తే ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. కొవిడ్ నిబంధనల్లో కొన్నింటిని కొంత కాలం పాటించాలని చెబుతున్నారు. అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్లో జలుబు, దగ్గు, గొంతు నొప్పి, జ్వరంతో వచ్చే బాధితులకు ఇబ్బందులు లేకుండా మెడిసిన్ అందుబాటులో ఉంచాలని వైద్యారోగ్య శాఖ ఆదేశించింది.కొవిడ్ తర్వాత పెరిగిన రెస్పిరేటరీ సమస్యలు ఇన్ఫ్లూయెంజా వైరస్ వల్ల ముక్కు, గొంతు, ఊపిరితిత్తుల్లో సమస్యలు వస్తాయి. రాష్ట్రంలో ఇన్ఫ్లూయెంజా ఏ(హెచ్1ఎన్1) ఏటా సీజనల్ ఫ్లూలాగా వస్తుంటుందని వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. ఇప్పుడు రాష్ట్రంలో ఇన్ఫ్లూ యెంజా ఏ, బీ వైరస్ ఎక్కువగా విస్తరిస్తున్నట్లు గుర్తించారు. దీనిపై జనాలెవరూ కంగారుపడాల్సిన అవసరంలేదని అంటు న్నారు. ప్రస్తుతం ప్రజల్లో వస్తున్న ఫ్లూ వైరస్ మధ్యతరహా లక్షణా లతో అనారోగ్యానికి గురిచేస్తోందని, ఇవి హాస్పిటల్లో చేరేంత తీవ్రంగా లేవని చెప్తున్నారు. కొవిడ్ తర్వాత సాధారణంగానే శ్వాసకోశ సంబంధిత వ్యాధులు పెరిగాయి.అందుకే ఫ్లూ లక్షణా లతో వచ్చే వాళ్లకు ఇన్ఫ్లూయెంజా ఏ(హెచ్1ఎన్1), ఇన్ఫ్లూ యెంజా ఏ(హెచ్3ఎన్3), ఇన్ఫ్లూయెంజా బీ, రెస్పిరేటరీ సి న్కైషియల్ వైరస్(ఆర్ఎస్వీ), పారా ఇన్ఫ్లూయెంజా, అడెనో వైరస్లాంటి వివిధ రకాల పరీక్షలు నిర్వహించాలని సర్కార్ దవాఖాన్లకు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇన్ఫ్లూయెంజా వంటి వాటి కారణంగానే 75.4 శాతం పెద్దలు, పిల్లల్లో శ్వాసకోశ సమస్యలు వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇన్ఫ్లూయెంజా ఏ రకం వైరస్ వల్ల ఊపిరితిత్తులపై ప్రభావంతో పాటు చలిజ్వరం, ఒళ్లు నొప్పులు, అలసటలాంటి లక్షణాలు ఉంటాయని, ఇది వర్షాకాలం, చలికాలంలో వ్యాపిస్తుంటుందని అంటున్నారు. అయితే, దీనితో దవాఖానలో చేరేంత తీవ్రత ఏమీ ఉండదని పేర్కొంటున్నారు.ఇష్టారీతిన యాంటీబయాటిక్స్ వద్దు దగ్గు, జలుబు వంటి కేసులు పెరుగుతున్న నేపథ్యంలో విచక్షణారహితంగా యాంటీబయాటిక్స్ వాడొద్దని డాక్టర్లు సూచిస్తున్నారు. డాక్టర్ల సలహాల మేరకు మాత్రమే చికిత్స తీసుకోవాలంటున్నారు. సాధారణ ఫ్లూ ఇన్ఫెక్షన్ నాలుగైదు రోజుల్లో తగ్గిపోతుందని అంటున్నారు. చలికాలంలో మాస్క్ ధరించాని, తరచూ చేతులను శానిటైజర్, సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. చల్లని పదార్థాలు తినొద్దని, వేడిగా ఉన్న ఆహారాన్నే తీసుకోవాలని చెప్తున్నారు.

# గృహ నిర్మాణ శాఖ పై సమీక్ష సమావేశం



**వరంగల్: జనవరి 6,** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ,వరంగల్ జిల్లాలకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ పై ఆ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశానికి మంత్రివర్యులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్, ఎంపీ శ్రీమతి కడియం కావ్య ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి ,నాయిని రాజేందర్ రెడ్డి,రేవూరి ప్రకాష్ రెడ్డి,హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి,కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ సిరిసిల్ల రాజయ్య ,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మరియుజిల్లా కలెక్టర్ లు పి.ప్రావీణ్య , సత్యశారద అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అబద్ధపు వాగ్దానాలు ఇచ్చి ద్రోహం చేసింది నాగులవంచ తిరుపతిరావు



**గుర్రంపోడు : జనవరి06** ప్రతినిధి శివారెడ్డిరైతుబంధును కుదిస్తూ తెలంగాణ రైతాంగానికి ద్రోహం తలపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం గుర్రంపోడు మండల కేంద్రంలో నిరసన పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు మాట్లాడుతూ తెలంగాణలో రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆ రోజు కేసీఆర్ రైతు బాంధవుడుగా నిలిస్తే ఈరోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కోతలు పెడుతూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నయవంచన చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. అనంతరం రైతుబంధు 15000 ఇస్తామని నాడు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నేడు రైతుల్ని మోసం చేస్తూ 12000 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ రైతుల్ని మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తపస్ కేలండర్ ఆవిష్కరించిన

**జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు**



**మద్నూర్:జనవరి06,** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యా యయుల సంఘం తపస్ 2025 కేలండర్ ను జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావును తపస్ సభ్యులు శాలువా తో సత్కరించి భారత మాత చిత్ర పటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్, నోడల్ అధికారి నాంపల్లి మల్లేశం, తపస్ జిల్లా ఉపాధ్యక్షులు రచ్చవార్ శివ కాంత్, జిల్లా కార్యదర్శి గోజే సంజయ్ కుమార్, మద్నూర్ మండల అధ్యక్షులు కొండావార్ పండరి, ప్రధాన కార్యదర్శి పవార్ అజిత్ కుమార్, కోశాధికారి సత్యం, నాయకులు దరాస్ వార్ సాయులు, చౌలా వార్ హన్మాండ్లు స్వామి, కొండా వార్ గంగాధర్, రచ్చ కుషాల్, యూత్ అధ్యక్షులు హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# జయముఖి గ్రూప్ ఆఫ్ కాలేజెస్‌లో క్రీడా మేళా





**నర్సంపేట: జనవరి 6,** జయముఖి గ్రూప్ ఆఫ్ కాలేజెస్, నర్సంపేటలో నెహ్రూ యువ కేంద్రం, వరంగల్ సహకారంతో క్రీడా మేళాను ఘనంగా ప్రారంభించారు. ఈ క్రీడా వేడు కలను విద్యార్థులలో స్పోర్ట్స్ స్పిరిట్, సాం ఘిక చైతన్యం పెంపొందించేందుకు నిర్వహి స్తున్నారు.ఈ మేళాలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బాడ్మింటన్ వంటి అనేక క్రీడా పోటీలు నిర్వహించబడుతున్నాయి. విజేత లకు బహుమతులు అందజే యను న్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపాళ్లు మాట్లాడుతూ, క్రీడల ద్వారా విద్యార్థుల శారీరక మరియు మానసిక శక్తి పెంపొందుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల యాజమాన్యం శ్రీ చంద్రశేఖర్ గారు, కళాశాల ప్రిన్సిపాళ్లు ప్రొఫెసర్ జానకి గారు, డా. ఎస్. వాసుదేవమూర్తి గారు,వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు గారు, డీన్ అఫ్ అకాడమిక్ హమీద్ పాషా, వివిధ విభాగల ఆధిపతులు డాక్టర్ జోస్ మెర్రి, డాక్టర్ గౌతమి, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ జవహర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సందీప్, టి.అశ్విన్ కుమార్, నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్లు గాలి బిక్షపతి, ఎల్దండ సురేష్ మరియు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మధిర డివిజన్ లారీ డ్రైవర్స్ యూనియన్ నిరవధిక సమ్మె




**మధిర : జనవరి 6,** ఖమ్మం జిల్లా, మధిర డివిజన్ లారీ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు మధిర మునిసిపాలిటీలో జనవరి ఒకటి నుండి తమ సమస్యల మీద నిరవధిక సమ్మె చేస్తున్నారు. సమ్మెకు గల కారణాలు గతంలో ఒక రోజుకు అంటే 24 గంటలకు 700 రూపాయలను దినసరి వేతనంగా ఇచ్చేవారని, దానిని ఇప్పుడు 800 రూపాయల గా చెయ్యాలని అనగా పాత దానికంటే 100 రూపాయలు ఎక్కువ అడుగుతున్నామని, అలాగే లారీ కిరాయి మీద 5% కమిషన్ ఇచ్చేవారని దాని మీద 1% అదనంగా పెంచి6% ఇవ్వాలని, అలాగే గతంలో ట్రిప్పు మామూలు 100 రూపాయలు ఇచ్చేవారని,ఈ మధ్యకాలంలో అది కూడా ఆగిపోయిందని,మరల 100 రూపాయలను గతంలో లాగానే ఇవ్వాలని, ప్రతి లారీకి క్లీనర్ను సమకూర్చాలని,గతంలో ప్రతి లారీకి క్లీనర్ ఉండేవాడని క్లీనర్ లేకుండా బండ్లు తిప్పటం చాలా ఇబ్బందికరంగా ఉందని, అలాగే రోజు వారి బేటా 200 రూపాయలు ఉండేదని డ్రైవర్ కుంక్లీనర్ కలిపి. అది కూడా ఇప్పుడు ఇవ్వడం లేదని, దానిని కూడా పునరుద్ధరించాలని ఈ మొత్తం సమస్యల మీద సమ్మె చేస్తున్నామని వివరించడం జరిగింది. లారీ ఓనర్స్ అసోసియేషన్కు డ్రైవర్ల సమస్య మీద గతంలో రెండు సార్లు రాతపూర్వకంగా తెలియపరచినామని, మీరు స్పందించకుంటే మేము నిరవధిక సమ్మె చేస్తామని, సమ్మెకు ఒక రోజు ముందు 2024 డిసెంబర్ 31 న చెప్పటం జరిగిందని వివరించారు. ఇప్పటికీ ఆరు రోజులైనా యాజమాన్యం ఉలుకు పలుకు లేదని, మా సమస్యల మీద యాజమాన్యం స్పందించకుండా ఉంటే నిరవధిక సమ్మె కంటిన్యూ చేస్తామని చెప్పడం జరిగింది. లేదా యాజమాన్యం మమ్మల్ని చర్చలకు ఆహ్వానిస్తే మేమే వెళ్లి వారితో కలసి మాట్లాడటానికి సిద్ధంగా ఉన్నామని, మరి తుది నిర్ణయం వారిదే అని చెప్పడం జరిగింది.

# బ్యాగరి అనంతయ్య కు పండుగ సాయన్న అవార్డు



**హైదరాబాద్. 06** :రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న కార్మికులకు అందిస్తున్న సేవలకు గాను పండుగ సాయన్న స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కారం అందుకున్న జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం. జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ అధ్యక్షులు, రాష్ట్ర సామాజిక భద్రత బోర్డు మాజీ మెంబర్ కార్మిక శాఖ, పురస్కార గ్రహీత బ్యాగరి అనంతయ్య తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జంపాల మన్యం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అబద్ధపు వాగ్దానాలు ఇచ్చి ద్రోహం చేస్తుంది

## బిఆర్ఎస్ నాయకులు



**గార్ల :జనవరి 6,** :రైతుబంధును కుదిస్తూ తెలంగాణ రైతాంగానికి ద్రోహం తలపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం గార్ల మండల తహసి ల్దార్ కి నిరసన పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆ రోజు కేసీఆర్ రైతు బాంధవుడుగా నిలిస్తే ఈరోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కోతలు పెడుతూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నయవంచన చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. అనంతరం మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్ మాట్లాడుతూ రైతుబంధు 15000 ఇస్తామని నాడు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నేడు రైతుల్ని మోసం చేస్తూ 12000 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ రైతుల్ని మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మీగడ శ్రీను, ముంగి రాములు, యూత్ నాయకులు , వెంకట్ , ఉమేష్, యాకూబ్ పాషా, విజయ్, యాకూబ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా భారత్ ఆధ్వర్యంలో వయోజన విద్యా కేంద్రాలు ప్రారంభం

## సేవా భారత్ కోఆర్డినేటర్ శ్యామ్



**ఆసిఫాబాద్ జనవరి 6, :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని నవజీవన ప్రార్థన సహవాసము చర్చి నందు సేవాభారత్ ఆధ్వర్యం లో వయోజన విద్య కేంద్రాలు ప్రారం భించారు.స్థానిక నీ లైఫ్ ఫెలోషిప్ మినిస్ట్రీ ట్రస్ట్ సొసైటీ అధ్యక్షులు బి. జయరాజు చేతుల మీదుగా వయోజన విద్య కేంద్రాల ప్రారంభన కార్యక్రమంలో సేవా భారత్ కోఆర్డినేటర్ శ్యామ్,ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ బి. రమేష్ టీచర్స్ లతో పాల్గొని సేవా భారత్ కోఆర్డినేటర్ శ్యామ్ మాట్లాడుతూ! జిల్లా కేంద్రంలో వయోజన విద్య కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, నిరక్షరాసులైన వయోజనులు ఇట్టి అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని అక్షరాలు నేర్చుకొని విద్యావంతులు కావాలని కాంక్షించారు.ఈ కార్యక్రమంలో నీ లైఫ్ ఫెలోషిప్ మినిస్ట్రీస్ ట్రస్ట్ సొసైటీ అధ్యక్షు లు బి.రాజు,సేవభారత్ కోఆర్డి నేటర్ శ్యామ్,ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ బి.రమేష్,ఉపాధ్యా యులు తదితరులు పాల్గొ న్నారు.

## గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన

# ఎస్ ఐ చలికంటి నరేష్



**గరిడేపల్లి జనవరి 06 :**ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గరిడేపల్లి ఎస్సై నరేష్ మండల కేంద్రంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సై చలికంటి నరేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డ్ వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం నందు మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగరాజు, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ నరసయ్య, కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, నాగార్జున, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది పేదలకు వరం బాధితుడి ఇంటి వద్దకే చెక్కు



**గరిడేపల్లి జనవరి 06 :** గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన పోలంపల్లి ఆదెమ్మ భర్త గోపయ్య ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బాధితురాలికి 55 వేల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బాధితురాలు శ్రీమతి పోలంపల్లి ఆదెమ్మ భర్త గోపయ్య ఇంటికి వెళ్లి వారికి సీఎం సహాయనిధి చెక్కును సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకాయల సైదులు అందజేయడం జరిగింది. తనకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 55 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయించినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బాధితురాలు శ్రీమతి పోలంపల్లి ఆదేమ్మ భర్త గోపయ్య ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బల్దూరి అంజయ్య ముత్తినేని సురేష్ ముత్తినేని సోమయ్య కాట్రేవుల వెంకటేశ్వర్లు టి గురు స్వామి గుండు వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్(టి) తీన్మార్ మల్లన్న టీం కమిటీ ఎన్నిక

**అనంతరం పులి దాడిలో సురేష్ ని టీమ్ సభ్యులతో కలిసి పరమర్శించిన జిల్లా అధ్యక్షులు ఉప్పరి నాగేష్**



**సిర్పూర్ టౌన్.జనవరి 06**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల తీన్మార్ మల్లన్న టీం నూతన కమిటీని జిల్లా ఉపకోషాధికారి మొహమ్మద్ కబీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు కార్య క్రమంలో జిల్లా అద్యక్షులు ఉప్పరి నాగేష్,ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా ఉపాధ్యక్షులు నిరంజన్లతో కలిసి ఏకగ్రీవంగా జిల్లా కోశాధికారిగా మొహమ్మ ద్ ఇస్మాయిల్ ఎన్నుకున్న అనంతరం సిర్పూర్(టి) మండలం అధ్యక్షులుగా మొహమ్మద్ అజీర్,ఉపాధ్యక్షులుగా చౌదరి చరణ్ దాస్,ప్రదాన కార్య దర్శిగా మహమ్మద్ రిజ్వాన్, కోశాధికారిగా అమర్ హుస్సేన్, సోషల్ మీడియా కన్వీనర్ గా మొహమ్మద్ వైజ్ హుస్సేన్, ఆర్గనైజర్గా అబ్దుల్ తైసీన్ కోఆర్డినేటర్ గా తాజీమ్ అలీ ట్రెజర్ మామిడి బాలాజీ లను తీన్మార్ మల్లన్న టీం సిర్పూర్(టి) మండల కమిటీ పూర్తి నియామకం చేపట్టారు. నియామాకమైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం పులి దాడిలో గాయపడిన దుబ్బ గూడకు చెందిన సురేష్ ను కమిటీ సభ్యులతో కలిసి పరామర్శి ంచారు.పులిదాడి లో గాయపడి నెల రోజులు గడిచి మంచానికి పరిమితమైన ఇంటి యజమాని సురేష్ కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం,అటవీ శాఖ అధికా రులు ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఇంటి ఆర్థిక పరిస్థితు లను దృష్టిలో ఉంచుకొని నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని అన్నారు.పై విష యాన్ని తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకువెళ్లి ఆర్థిక సాయం చేసే ప్రయత్నం చేస్తామని జిల్లా అధ్యక్షులు ఉప్పరి నాగేష్ అన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆసక్తి అర్హత ఆర్థికంగా బలంగా ఉన్న టీం సభ్యులను గెలిపించుకునే ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జిల్లా ఉపాధ్యక్షు లు నిరంజన్, కోశాధికారి ఇస్మాయిల్, ఉప కోశాధికారి మహమ్మద్ కబీర్ అహ్మద్, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు ఆర్థిక అక్షరాస్యత మరియు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి డి.పి.ఎం. దాసు




**హన్మకొండ జిల్లా: 6 జనవరి** హనుమకొండ జిల్లా,ఆత్మకూర్ మండల కేంద్రంలో శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా సహకారంతో స్థానిక ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరలపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డి.పి.ఎం. దాసు మరియు ఎ.పి.ఎం.లలిత దేవి, యు.బి.ఐ. లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి. వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి.పి.ఎం.దాసు మాట్లాడుతు: ఆర్.బి.ఐ. సహకారంతో ఆత్మకూర్ మండల కేంద్రంలో ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత మరియు సైబర్ నేరల పైన శ్రీధరణి స్వచంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం ద్వారా మండల ప్రజలకు ఎంతగానో మేలు చేకూరుతుందని, ఈ మధ్య సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువయ్యాయి సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎక్కువ శాతం యువత ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలకు గురవుతున్నారని, కాబట్టి ప్రతి ఒక్కరు సైబర్ నేరగాళ్ల వలలో పడి నష్టపోవద్దని కోరారు.ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడుతు: అందరు ఆర్థిక అక్షరాస్యతపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ అఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.అనంతరం ఆత్మకూర్ కెనెర బ్యాంక్ మేనేజర్ నవీన్ మాట్లాడుతు: సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి.ఓ.లు భాగ్య లక్ష్మి, రుద్రమదేవి, భారతి, వెంకన్న, హరికృష్ణ, ఆనందం, ఎస్.బి. ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అద్వజర్ గణేష్, సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ మరియు సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, సాంబరాజు, రాజేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్లోక ది గ్లోబల్ స్కూల్ విద్యార్థులకు స్వర్ణ పతకాలు




**ఎల్బీనగర్: 06** :శ్లోక ది గ్లోబల్ స్కూల్ అల్మాస్ గూడ శాఖ విద్యార్థులు ఇటీవల జరిగిన హైదరాబాద్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ ఈవెంట్ కటా-2025లో శ్లోక ది గ్లోబల్ స్కూల్ విద్యార్థులు వరుస విజయాల సాధించారు. ఇందులో భాగంగా శ్లోక విద్యార్థులు రెండు స్వర్ణ పతకాలు, ఒక రజక పతకం, కాంస్య పతకం సాధించారు. విద్యార్థులు పి.ఇషారెడ్డి-స్వర్ణ పతకం, క్రితిక్ చంద్ర-స్వర్ణ పతకం, ఆర్యన్ రజక పతకం, నవ్యశ్రీ-కాంస్య పతకాలు సాధించారు. పాఠశాల సీఎండీ జైపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు అంజనశ్రీ పతకాలను సాధించిన విద్యార్థులు, శిక్షకుడు ఎ.సతీష్ లను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో జరిగే పోటీలకు విద్యార్థులకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో విద్యార్థి మృతి



**చెన్నారావుపేట: 6 జనవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల సమీపంలోని జయముకి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న అవినాష్ రెడ్డి అనే విద్యార్థి సోమవారం విద్యుత్ షాక్ తో మరణించారు.వివరాల్లోకి వెళితే నిర్మల్ జిల్లాకు చెందిన అవినాష్ రెడ్డిని (19సం) వార్డెన్ వివేక్ మోటర్ పనిచేయడం లేదని తరగతి గది నుండి తీసుకెళ్లినట్టు, ఆక్రమంలోనే విద్యార్థికి విద్యుత్ షాక్కు గురైనట్లు విద్యార్థులు తెలిపారు. ఘటనలో వార్డెన్ వివేక్ ఎటువంటి చర్యలు చేయకుండా మెయిన్ ఆఫ్ చేసి వచ్చేసరికి విద్యార్థి స్పృహ కోల్పోయాడని, విద్యార్థి అవినాష్ రెడ్డిని ఆసుపత్రికి తరలించకుండా సమీపంలోని ముద్ధంపురం గ్రామంలోని ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు ప్రథమ చికిత్సకు తీసుకెళ్లినట్లు అనంతరం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సకు తరలించినట్లు, చికిత్స పొందుతూ విద్యార్థి అవినాష్ రెడ్డి మృతి చెందినట్లు మిత్రులు తెలిపారు.వార్డెన్ వికాస్ చేసిన తప్పిదల వల్లే విద్యార్థి అవినాష్ రెడ్డి మృతి చెందినట్లు స్నేహితులు తెలిపారు.సోమవారం సాయంత్రం కాలంలోనే తల్లిదండ్రులు మరియు మిత్రులు కలిసి నర్సంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.వార్డెన్ పై మరియు కళాశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తల్లితండ్రులు మరియు విద్యార్థులు డిమాండ్ చేశారు.

## గురుదక్షిణ సేవా సంస్థ ద్వారా నిత్యన్నదానం



**వరంగల్ :జనవరి 6,**
వరంగల్ పట్టణం లోగురుదక్షిణ స్వచ్ఛంద సంస్థ ద్వారా దాతలసహాయం తో ధనలక్ష్మి, శ్రీనివాస్ నిత్యాన్నదానం చేయడం జరుగుతుంది. ప్రతీ రోజు రోడ్డు పక్కన ఉండే ఒక్క పూట భోజనానికి నోచుకోని స్థితిలో ఉండే అనాధ అభాగ్యులు,వృద్దులు, వికలాంగులు, అందులు మానసిక స్థితి లోపించినవారు మరియు కొందరు రోజువారీ కూలీలు, ప్రయాణికులు, బాటసారులు ,వారికి భోజనం పెడుతున్నారు .మీ కుటుంబం లో జరిగే పుట్టినరోజు లు, పెళ్లిరోజు మీ కుటుంబం లో స్వర్గస్తులైన వారి జ్ఞాపకార్థాలు శుభకర్యాలను పురస్కరించుకొని 10నుండి 100మంది వరకు భోజనం పెట్టుటకు తమవంతు సహాయం అందించి అన్నదాతలుగా భగవంతుని ఆశీస్సులు పొందగలరని కోరుకుంటూన్నారు.

# చెన్నారిగూడెంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు





**చిలుకూరు, జనవరి 6: :** మండలంలోని చిన్నారి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం సీఎఫ్ఎల్ కోదాడ వారి ఆధ్వర్యంలో ఆర్థిక, అక్షరాస్యత పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ పంచాయితీ కార్యదర్శి సౌరిక హాజరై గ్రామస్తులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అందులో భాగంగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, రూపీ కార్డు మరియు కే వై సీ వినియోగం, ఆన్లైన్ మోసాలపై(1930) టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేసి ఫిర్యాదులు చేసు కోవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఎఫ్ ఎల్ కోదాడ కౌన్సిలర్ చిలు ముల అశోక్. మాట్లాడుతూ ప్రతి వ్యక్తి బ్యాంకులు అందిస్తున్న సామాజిక భద్రత పధకాలు, సంబంధిత రుణాలు, మరియు బడ్జెట్,పొదుపు తప్పనిసరిగా అలవాటు చేసుకో వాలని వీటిపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు సై దులు, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు,రూప,స్వప్న గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల హామీ ప్రకారం ఎకరాకు 15000రూ రైతు భరోసా అందించాలి

**మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల నిరసన కార్యక్రమం**



**చెన్నారావుపేట: 6 జనవరి :**వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రధాన రహదారిపై రైతు భరోసా అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తుందని నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతులకు రైతుబంధు అందించని దుస్థితిలో కాంగ్రెస్ ఉన్నదన్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రైతులకు రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, రైతులు పంట సాయం కోసం ఎదురుచూసి నిరాశే మిగిలిందన్నారు.ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు బంధు రూ.15 వేలు ఇవ్వాలని, రూ.12 వేలు ఇస్తా మని ప్రభుత్వం ప్రకటించడం సరికాదన్నారు. రైతు బంధుకు కాంగ్రెస్ ఒక సంవత్సరం ఎగ్గొట్టిందని దానిని కలిపి రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.మిగిలిన రైతులకు రావల్సిన రూ.2 లక్షల రుణమాఫీ ఇంకా తేల్చకుండానే ప్రభుత్వం ఉందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కంది కృష్ణ చైతన్య, మొహమ్మద్ రఫీ, మాజీ సర్పంచ్లు కుండే మల్లయ్య, ఎనుముల కుమారస్వామి, మురహరి రవి, మాజీ ఎంపీటీసీ శ్రీను, అమ్మ రాజేష్, కుసుమ నరేందర్, సాంబయ్య, కందగట్ల సాంబయ్య, బానోతు గణేష్, మూడ్ రమేష్, బోడ మురళి నాయక్, బుర్ర సుదర్శన్, గుర్రం రవి, గుగులోతు బాలాజీ, కిరణ్, రమేష్, బోడ రవి నాయక్, స్వామి, మంద చిను, నవీన్.బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన రైతు భరోసా ఎకరానికి 15000 ఇవ్వాలి



**నారాయణపేట జిల్లా నర్వ మండలం** :టిఆర్ఎస్ పార్టీ నర్వ మండల నాయకులు బి ఆంజనేయులుకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన ఆమె మేరకు రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా ఎకరానికి 15000 ఇచ్చిన ఆమె నెరవేర్చాలని నర్వ మండల టిఆర్ఎస్ నాయకులు బి ఆంజ నేయులు ఒక ప్రకటనలో డిమాండ్ చేసినారు ఎన్నికల అప్పుడు ఎకరానికి 15000 ఇస్తామని చెప్పి ఇప్పు అధికారంలోకి వచ్చినంక 12000 ఇస్తామని చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారమే ఎకరాకు 15000 ఇచ్చి 63 లక్షల మంది రైతులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది అన్నారు అదేవిధంగా ఎన్నికల అప్పుడు ఇచ్చిన ఆమె మేరకు అవ్వ తాతలకు పెన్షన్ 2000 నుంచి 4,000 వరకు ఇస్తామన్నది వికలాంగు లకు 4000 నుంచి 6000 కళ్యాణ లక్ష్మి లక్ష తో పాటు తో లా ము బంగారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చెల్లించాలని డిమాండ్ చేసినారు

## ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు





**నిర్మల్:** జిల్లా కేంద్రంలో సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా వాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశిం చారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఇప్పటివరకు జిల్లాలో 91.62 శాతం ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి భద్రతా మసోత్సవాల్లో భాగంగా మండల స్థాయి అధికారులు ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కెజిబివి లను సంబంధిత అధికారులంతా ఎప్పటికప్పుడు తానికిచేస్తూ నివేదికలను అందజేయాలన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ ఉత్సవాలలో అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

**నిర్మల్ :**పట్టణంలోని ఉత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేశ్, నిర్మల్, ముధోల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయాలనే సంకల్పంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. నిర్మల్ ఉత్సవాలలో పాల్గొన్న ప్రజాప్రతినిధులకు



కృతజ్ఞతలు తెలియజేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలందరికి భాగస్వామ్యంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన పలువురు కళాకారులు, విద్యార్థులచే ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లా చరిత్రకు సంబంధించిన వివరాలను ప్రొఫెసర్ డా. మురళి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను కలెక్టర్, ఎస్పీ, ఎంపీ, శాసనసభ్యులు, అదరపు కలెక్టర్లు, అధికారులు, తదితరులు సందర్శించారు. అనంతరం ప్రజా ప్రతినిధులను జిల్లా కలెక్టర్, శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డిలు, బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, సందర్శకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్



**మరిపెడ :**మహబూ బాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా లో ఆర్టీసీ బస్టాండ్ ను మన ప్రజా ప్రభుత్వం మన డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వం విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ ఆధ్వర్యంలో పునరుద్ధరించడం జరిగినది ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కలిపిస్తూ ఈ రోజు రిబ్బన్ కటింగ్ చేసారు గత ప్రభుత్వం నిర్లక్ష్యం తో ఈ బస్టాండ్ కుక్క లకు పందులకు నిలయంగా మారింది మన ప్రభుత్వం వచ్చిన వెంటనే అభివృద్ధి పనులు చేపట్టడం జరిగినది పనులు చేపట్టిన వెంటనే టిఆర్ఎస్ నాయకులు ఎంపీ ఎలక్షన్ సాకుతో అనేక ఆటంకాలను సృష్టించాలని ప్రయత్నం చేశారు కానీ మన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ఎన్ని ఆటంకాలు వచ్చినా పనులను దిగ్విజయంగా పూర్తి చేయించడం జరిగింది ఈరోజు నుంచి మరిపెడ బంగ్లా బస్టాండు ప్రయాణికులకు అన్ని సౌకర్యాలతో అందుబాటులో తేవడం జరిగినది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డా ఇ.వై.ఎస్. సంజీవ రావుకు ఘనంగా సన్మానం






**కరీంనగర్ :** యంగ్మెన్ క్రిస్టియన్ అసోసియేషన్, కరీం నగర్ అధ్యక్షులు డా? ఇ.వై.ఎస్. సంజీవ రావు బిషప్ సాలమన్ జూనియర్ కళా శాలలో ప్రిన్సిపాల్గా రిటైర్డ్ అయినారు. య ంగ్మెన్ క్రిస్టియన్ అసోసియేషన్, కరీంనగర్ గారి సమక్షములో సన్మాన కార్యక్రమము నిర్వహించడమైనది. వీరు వ్రాసిన వ్యాస ములు, సామాజిక సేవను పరిగణలోకి తీసుకొని, తెలంగాణ మైనారిటి ఫైనాన్స్ సంస్థ వారు సిఫారసు చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అవార్డుతో పాటు లక్ష రూపా యల నగదు సంజీవ రావుకు బహుమతి అందించారు. 2024లో తెలంగాణ ప్రభు త్వము ఇచ్చిన తెలంగాణ ఎమినెంట్ క్రిస ్టియన్ అవార్డు డా? ఇ.వై.ఎస్. సంజీవ రావుకు దక్కింది. ఈ అవార్డుతో పాటు ఇదివరకు పది అవార్డులు పొందారు సంజీవ రావు. యంగ్మెన్ క్రిస్టియన్ అసోసియేషన్, కరీంనగర్ అధ్యక్షులు డా? ఇ.వై.ఎస్. సంజీవ రావుకు వై.యం.సి.ఏ. కార్యదర్శి, మెంబర్లు మరియు బంధుమిత్రులు కలిసి కరీంనగర్లోని న్యూపికాక్ రెస్టారెంట్ హాల్ లో సన్మానము చేసారు. అదేవిధంగా స్థానిక బస్టాండ్ దగ్గర ఉన్న సి.ఎస్.ఐ. చర్చిలో కూడా సన్మానము చేసారు.

## భూమిలేని నిరుపేదలకు ఎలాంటి షరతులు లేకుండా 12000 ఇవ్వాలి లబ్ధిదారులను గ్రామ సభలోని ఎంపిక చేయాలి



**మరిపెడ :**
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు బాణాల రాజన్నభూమిలేని వ్యవసాయ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా గ్రామ సభలో లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రతి ఏట 12 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మౌబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం రోజు జనవరి 6న మరిపెడ తాసిల్దారు కు డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం రాజన్న మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ భూమిలేని పేదలకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కార్మికులను వారి హామీలను విస్మరించటం సరైంది కాదని వారన్నారు రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలు 40 లక్షల కుటుంబాలు ఉన్నాయని వారికి 12000
చొప్పున చెల్లించటానికి 4,800 కోట్లు అవసరమని కానీ రాష్ట్ర బడ్జెట్లో 1200 కోట్లు పెట్టి అనేక షరతులతో కార్మికుల సంఖ్యను తగ్గించి పేదలకు అన్యాయం చేయాలని ప్రభుత్వం చూస్తుందని వారన్నారు ఉపాధి పని జాబు కార్డు తదితర అంశాలతో సంబంధం లేకుండా భూమిలేని పేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో పేదలందరిని సమీకరించి ఆందోళ పోరాటం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధి బృందం బోడ పట్ల రాజశేఖర్ వెంకటేశ్వర్లు ఎల్లయ్య రాములు మహేష్ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## మద్యం మత్తులో కౌన్సిలర్ భర్త హల్చల్ హెూమ్ గార్డ్ పై చేయి చేసుకొని దుర్భాషలాడడంతో

### కేసు నమోదు చేసిన పోలీసులు



**కుత్బుల్లాపూర్ :** కొంపల్లి, పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం, అపర్ణ గ్రీన్ స్కేప్స్ వద్ద మద్యం మత్తులో కొంపల్లి మున్సిపాలిటీ 12వ వార్డ్ కౌన్సిలర్ భర్త ప్రవీణ్ హల్చల్ చేసాడు. ఆల్వాల్ ట్రాఫిక్ హెూమ్ గార్డ్ బాల్ దాస్ పై చేయి చేసుకొని దుర్భాష లాడాడు. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం.. ప్రవీణ్ రాంగ్ రూట్ లో ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ వాహనం నడుపుతున్న క్రమంలో అక్కడే డ్యూటీలో ఉన్న బాల్ దాస్ అతన్ని ఆపడంతో “నన్నే ఆపి ఫోటో తీస్తావా” అంటూ హెూం గార్డ్ పై చేయి చేసుకొని దుర్భాషలాడాడని తెలిపారు. ఈ మేరకు అతనిపై బిఎన్ఎస్ సెక్షన్ 132, మోటర్ వెహికల్ ఆక్ట్ 184 క్రింద కేసు నమోదు చేశారు.

## రైతుభరోసా రూ 15వేలు ఇవ్వాల్సిందే. టిఆర్ఎస్ పినపాక మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి



**పినపాక :** ఎన్నికల ముందు కాంగ్రెస్ హామి ఇచ్చిన ప్రకారం రైతుభరోసా క్రింద ఎకరానికి పెట్టుబడి సహాయం రూ 15వేలు ఇవ్వాల్సిందేనని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి అన్నారు. సోమవారం ఈబయ్యారం క్రాస్ రోడ్లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... ఆచరణ సాధ్యం కాని అనేక వాగ్దానాలు చేసి మాటలతో మభ్యపెట్టి అధికారం చేజిక్కించుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలనుమోసం చేసారని ఆరోపించారు. రైతుభరోసా విషయంలో పూటకోమాట మాట్లాడుతూ రైతులను దగా చేస్తున్న రేవంత్ సర్కార్కు ఏ ఎన్నికలు వచ్చినా బుద్ధి చెప్పడానికి ప్రజలు రెడీగా ఉన్నారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు పెట్టుబడి సహాయం అందించాల్సిందేనని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనుగోటిభద్రయ్య, భవాని శంకర్, వాసుబాబు, వెంకటరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కామేశ్వరరావు, జహంగీర్, నాసర్రెడ్డి, సత్యనారాయణలు పాల్గొన్నారు.

# చౌక ధరకే ఐటెల్ ఏ80.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

**హైదరాబాద్:**ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఐటెల్ తన ఐటెల్ ఏ80 ఫోన్ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. హెచ్డీఆర్ మద్దతుతో 50-మెగా పిక్సెల్ మెయిన్ కెమెరా కలిగి ఉంటుంది. 5,000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. సింగిల్ చార్జింగ్ చేస్తే ఈ బ్యాటరీ మూడు రోజులు పని చేస్తుంది. బ్యాటరీ స్టేటస్, నోటిఫికేషన్లు, ఇతర అలర్ట్స్ సమాచారం సమగ్రంగా తెలుసుకునేందుకు డైనమిక్ బార్ ఫీచర్ ఉంటుంది. ఐటెల్ ఏ80 ఫోన్ 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.6,999లకు లభిస్తుంది. ఆఫ్లైన్ స్టోర్ల ద్వారా కొనుగోలు చేయొచ్చు. కొనుగోలు చేసిన వంద రోజుల్లో ఫ్రీ స్క్రీన్ రీప్లేస్ మెంట్ గ్యారంటీ చూపుతుంది.



ఐటెల్ ఏ80ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 500 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ తోపాటు 6.7-అంగుళాల హెచ్డీ ం ఐపీఎస్ డిస్ప్లే ఉంటుంది. మూడు రంగులు గ్లాసియర్ వైట్, స్టాండ్ స్టోన్ బ్లాక్, వేవ్ బ్లూ రంగుల్లో లభిస్తుందీ ఫోన్. ఒక్టాకోర్ యూనిసోక్ టీ603 చిప్ సెట్ ఉంటది. ఆండ్రాయిడ్ 14 గో ఎడిషన్ వర్షన్పై పని చేస్తుంది. మూడేండ్ల పాటు లాగ్ ఫ్రీ పెర్ఫార్మెన్స్ ఉంటుంది.ఐటెల్ ఏ80 ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ రేర్ కెమెరా సెన్సర్ విత్ హెచ్డీఆర్ సపోర్ట్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8-మెగా పిక్సె కెమెరా ఉంటుంది. రేర్ కెమెరా మాడ్యూల్ తోపాటు నోటిఫికేషన్ లైట్ ఉంటుంది.బ్యాటరీ స్టేటస్, ఇతర అలర్ట్స్ తెలుసుకోవడానికి డైనమిక్ బార్ ఉపకరిస్తుంది.ఐటెల్ ఏ80 ఫోన్ 10వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది.
సింగిల్ చార్జింగ్తో మూడు రోజుల పాటు బ్యాటరీ లైఫ్, 18 గంటల వీడియో ప్లే బ్యాక్, 31 గంటల కాల్ టైం కెపాసిటీ ఉంటుంది. సిగ్నల్ స్టెబిలిటీ మెరుగుదల, బ్యాటరీ లైఫ్ పొడిగింపునకు అల్ట్రా పవర్ సేవింగ్ మోడ్, స్మార్ట్ లింకం ఫీచర్లు ఉంటాయి. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ కూడా ఉంటుంది.

# రెడ్మీ నుంచి మరో బడ్జెట్ ఫోన్.. రెడ్మీ 14సీ




**హైదరాబాద్:**పముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ షియోమీ తన రెడ్మీ 14సీ 5జీ ఫోన్ను సోమవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. రెడ్మీ 14సీ 5జీ ఫోన్ గ్లాస్ బ్యాక్ తోపాటు మూడు రంగుల ఆప్షన్లతో వస్తోంది. 6.88-అంగుళాల డిస్ ప్లే విత్ 120హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ తో వస్తోంది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4 జెన్ 2 ఎస్వోసీ ప్రాసెసర్, 5,160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంటుంది. 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరాతోపాటు డ్యుయల్ రేర్ కెమెరా సెటప్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. రెడ్మీ 14సీ 5జీ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.9,999, 4జీబీ ర్యామ్ విత్ 128జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.10,999, 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.11,999లకు లభిస్తుంది. స్టార్ లైట్ బ్లూ, స్టార్ డస్ట్ పర్పుల్, స్టార్ గేజ్ బ్లాక్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి అమెజాన్, ఫ్లిప్ కార్ట్, ఎంఐ.కాం, షియోమీ రిటైల్ స్టోర్ల నుంచి రెడ్మీ 14సీ 5జీ ఫోన్ విక్రయిస్తారు.ండ్మీ 14సీ 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 14బేస్డ్ హైపర్ ఓఎస్ స్కిన్ వర్షన్పై పని చేస్తుంది. రెండేండ్ల పాటు ఆండ్రాయిడ్ అప్ డేట్స్, నాలుగేండ్ల పాటు సెక్యూరిటీ అప్ డేట్స్ అందించనున్నది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.88 అంగుళాల హెచ్డీం పిక్సెల్స్ ఎల్సీడీ రిజొల్యూషన్ ఉంటుంది. 240 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, 600 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ 4ఎన్ఎం స్నాప్ డ్రాగన్ 4 జెన్ 2 ఎస్వోసీ ప్రాసెసర్తో పని చేస్తుంది. ఫోన్ ర్యామ్ 12 జీబీ వరకూ వర్చువల్గా పెంచుకోవచ్చు. మైక్రో ఎస్డీకార్డ్ సాయంతో స్టోరేజీ కెపాసిటీ ఒక టిగా బైట్ వరకూ పొడిగించుకోవచ్చు.రెడ్మీ 14సీ 5జీ ఫోన్ బ్లూటూత్, జీపీఎస్, గ్లోనాస్, గెలీలియో, బైదూ, వై-ఫై, 3.5ఎంఎం ఆడియో జాక్, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. అంబియెంట్ లైట్ సెన్సర్, యాక్సిలరోమీటర్ వర్చువల్ ప్రాగ్జిమిటీ సెన్సర్, ఈ-కంపాస్ ఉంటాయి. 18వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5,160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. రూ.1,999 ధర గల 33వాట్ల ఇన్ బాక్స్ చార్జర్ కూడా అందిస్తారు. సింగిల్ చార్జింగ్తో స్టాండ్బై టైంగా 21 రోజులు, గరిష్టంగా 139 గంటలు మ్యూజిక్ ప్లే బ్యాక్ టైం బ్యాటరీ ఉంటుంది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఫోక్సోలో 20 ఏళ్ల కఠిన కారా గార శిక్ష



**రాచకొండ :** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 సంవత్సరంలో ఓ మైనర్ బాలికను ప్రేమ పేరుతో వంచించి లైంగిక దాడికి పాల్పడిన ఘటనలో న్యాయస్థానం తీర్పును వెల్లడించింది. వనస్థలిపురం ఎస్ హెచ్ ఓ తెలిపిన వివరాల మేరకు కార్తీక్ తండ్రి హాజరతయ్య (22) తాపీ పని చేసేవారు వీరు స్వస్థలం నెల్లూరు జిల్లా కలిగిరి. అయితే వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మైనర్ బాలికను లైంగిక దాడి చేయడంతో ఫోక్సో చట్టంపై ఆయనపై కేసు నమోదు అయింది. ఎట్టకేలకు న్యాయస్థానం నిందితుడకు 20 సంవత్సరాలు కఠిన గారాగార శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. అంతేకాకుండా 15000 జరిమానాతో పాటు బాధితురాలికి మూడు లక్షల పరిహారం అందించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ఒక్కరోజే రూ.700 తగ్గిన బంగారం.. వెండికీ హాల్ మార్కింగ్..!



**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం తులం బంగారం ధర రూ.700 తగ్గి రూ.79 ,000లకు పడిపోయింది. శు క్రవారం పది గ్రాముల బంగారం (24 క్యారట్లు) ధర రూ.79,700 వద్ద స్థిర పడింది. మరోవైపు, కిలో వెండి ధర రూ.300 వృద్ధితో రూ.90,700లకు చేరుకుంది. శుక్రవారం కిలో వెండి ధర రూ.90,400 వద్ద ము గిసింది. సోమవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.700 తగ్గి రూ.78,600 పలికింది. శుక్రవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం రూ.79,300 వద్ద స్థిర పడింది.మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.247క్షీణించి, రూ.77,070 పలికింది. కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.479 పతనమై రూ.89,700 వద్ద ముగిసింది. ఇదిలా ఉండగా, కన్జూమర్ డిమాండ్లకు అనుగుణంగా వెండి, వెండి ఆభరణాల విక్రయంపై హాల్ మార్కింగ్ తప్పనిసరి చేసే విషయమై సంబంధిత వాటాదారులతో సంప్రదించి చర్య తీసుకోవాలని బ్యూరో ఆఫ్ స్టాండర్డ్ ఇండియా (బీఎస్ఐ)ని కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఆదేశించారు.మరోవైపు, అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ కామెక్స్‌లో ఔన్స్ బంగారం 0.18 శాతం పుంజుకుని 2,659.60 డాలర్లు పలికింది. ఔన్స్ బం గారం 30.87డాలర్లకు చేరుకుంది. హాలీడే సీజన్ నేపథ్యంలో గత 20 ఏండ్ల తర్వాత జనవరిలో బంగారం ఆభరణాలకు డిమాండ్ పెరిగిందని జ్యువెల్లరీ ఆభరణాల వ్యాపారులు చెప్పారు.

## హౌసింగ్ సెగ్మెంట్‌లో 46 శాతం పెరిగిన సంస్థాగత పెట్టుబడులు..!



**హైదరాబాద్:** రియల్ ఎస్టేట్ రంగంలో ప్రత్యేకించి ఇండ్ల నిర్మాణ పరిశ్రమలో సంస్థాగత పెట్టుబడులు పెరుగుతున్నాయి. 2023తో పోలిస్తే రియల్ ఎస్టేట్ రంగలో వృద్ధిరేటు 46 శాతం పెరిగిపోయింది. నివాస ఆస్తులకు గల డిమాండ్‌ను ఇన్వెస్టర్లు సొమ్ము చేసుకోవాలని భావిస్తున్నారని ప్రముఖ రియాల్టీ కన్సల్టెన్సీ సంస్థ కొల్లియర్స్ ఇండియా తెలిపారు. 2023లో ఇండ్ల నిర్మాణ పరిశ్రమలో సంస్థాగత పెట్టుబడులు 786.9మిలియన్ డాలర్లు. దీంతో పోలిస్తే 2024లో భారత రియల్ ఎస్టేట్ రంగంలో సంస్థాగత ఇన్వెస్టర్ల వాటా 22 శాతం వృద్ధి చెంది 6.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. 2023లో 4.3 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఇన్వెస్టర్లు పెట్టారు. 2024లో మొత్తం పెట్టుబడులు 66 శాతం పెరిగాయి.ఇండస్ట్రీయల్ అండ్ వేర్ హౌసింగ్ సెగ్మెంట్‌లో 2024లో సంస్థాగత ఇన్వెస్టర్లు గరిష్టంగా 2.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టారు. 2023లో 877.6 మిలియన్ డాలర్ల పెట్టుబడులు మాత్రమే వచ్చాయి. ఆఫీస్ సెగ్మెంట్‌లో మాత్రం 23శాతం పెట్టుబడులు తగ్గాయి. గత ఐదేండ్లుగా రియల్ ఎస్టేట్ రంగంలోని అన్ని సెగ్మెంట్లలో డిమాండ్ ఎక్కువగా ఉండటంతో దేశీయ, అంతర్జాతీయ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి పెట్టుబడులు పుంజుకున్నాయి. అంతర్జాతీయ స్థాయిలోనే రియల్ ఎస్టేట్‌లో భారత్ మొదటి స్థానంలో నిలిచింది.

## ఎంహెచ్‌పీవీ వైరస్ కలకలం.. స్టాక్ మార్కెట్లు క్రాష్..! రూ.12లక్షల కోట్ల సంపద ఆవిరి




**చెన్నై :** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టపోయాయి. చైనాలో కొత్తగా వెలుగులోకి వచ్చిన హెచ్ఎంపీవీ వైరస్‌పై మరోసారి ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. మొన్నటి వరకు చైనాకే పరిమితమైన కేసులు భారత్‌లోనూ నమోదయ్యాయి. కర్నాటక, గుజరాత్ కేసులు రికార్డయ్యాయి. వైరస్ వ్యాప్తి నేపథ్యంలో దేశీయ మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించడంతో మార్కెట్లు భారీగా నష్టపోయాయి. పెట్టుబడిదారులు దాదాపు రూ.12లక్షల కోట్లకుపైగా సంపదను కోల్పోయారు. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. సోమవారం ఉదయం 79,281.65 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. మధ్యాహ్నం సెన్సెక్స్ 1200 పాయింట్లకుపైగా పతనవె ౦ంది.ఇంట్రాడేలో 79,532.67 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. కనిష్ఠంగా 77,781.62 పాయింట్లకు పడిపోయింది. చివరకు 1,258.12 పాయింట్లు తగ్గి.. 77,964.99 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 388.70 పాయింట్లు తగ్గి.. 23,616.05 వద్ద ముగిసింది. నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో టాటా స్టీల్, ట్రెంట్, కోల్ ఇండియా, ఎన్‌టీపీసీ, బీపీసీఎల్ ఉన్నాయి. అయితే, అపోలో హాస్పిటల్స్, టాటా కన్స్యూమర్, టైటాన్ టెక్నాలజీస్ లాభపడ్డాయి.

# చలికాలంలో వెచ్చగా ఉండాలా.. అయితే రోజూ లవంగాలను తినండి..!



**హైదరాబాద్:**చలికాలం మరింత ముందుకు సాగింది. అనేక చోట్ల సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో చలి నుంచి తమను తాము రక్షించుకునేందుకు చాలా మంది అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. చలికాలంలో చలి నుంచి రక్షణగా ఉండేందుకు చాలా మంది ఉన్ని దుస్తులను ధరిస్తుంటారు. అలాగే తీసుకునే ఆహారంలోనూ అనేక మార్పులు చేస్తుంటారు. అయితే చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో పలు ఆహారాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. వాటిల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలనుఈ సీజన్‌లో తీసుకోవడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. అలాగే లవంగాలను తినడం వల్ల మనకు పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. కనుక ఈ సీజన్‌లో లవంగాలను తినాలని వైద్యులు సూచిస్తున్నారు.కాళ్లు, చేతులు కూడా..చలికాలంలో మనం శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే వస్త్రాలను ధరిస్తుంటాం. అయినప్పటికీ మన కాళ్లు, చేతులు చల్లగా మారుతుంటాయి. న్యూట్రిషనిస్టులు చెబుతున్న ప్రకారం మన శరీరంలో రక్త సరఫరా లేనందువల్లే కాళ్లు, చేతులు చల్లగా ఉంటాయట. అందుకనే మిగిలిన శరీరం మొత్తం వెచ్చగా ఉన్నప్పటికీ కాళ్లు, చేతులు చల్లగా ఉంటాయి. అయితే లవంగాలను తినడం వల్ల కాళ్లు, చేతులను కూడా పూర్తిగా వెచ్చగా ఉంచుకోవచ్చు. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చలికాలంలో కచ్చితంగా లవంగాలను ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. లవంగాలను తినడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో కాళ్లు, చేతులకు రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. ఫలితంగా ఆయా భాగాలు కూడా వేడిగా ఉంటాయి. లవంగాల్లో యూజినాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్తనాళాలను వెడల్పుగా చేస్తుంది. దీంతో రక్త సరఫరా పెరుగుతుంది. ఫలితంగా చల్లగా ఉండే చేతులు, కాళ్లు కూడా వెచ్చగా మారుతాయి. ఇక లవంగాలను తినడం వల్ల పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ..లవంగాల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చాలా శక్తివంతమైనవి. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ సీజన్‌లో వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. లవంగాల్లో యాంటీ సెప్టిక్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు నొప్పి, దగ్గు నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. లవంగాలలో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం జెర్మిసైడల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. నోట్లో ఉండే పుండ్లు కూడా తగ్గుతాయి. లవంగాల్లో ఉండే యూజినాల్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. విరేచనం సాఫీగా అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది.అధిక బరువు తగ్గుతారు..లవంగాలను తినడం వల్ల అధిక బరువును తగ్గించుకోవచ్చు. లవంగాలను తింటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. ఫలితంగా అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. లవంగాలు మన చర్మానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో చర్మం మృదువుగా మారి మెరుస్తుంది. అదేవిధంగా జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, మలబద్దకం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా లవంగాలతో మనం ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.


# ఇంట్లో బల్లులు తిరుగుతుంటే ఇరిటేషన్‌గా ఉందా.. అయితే ఈ టిప్స్ పాటించండి..!



**హైదరాబాద్:**ఇంట్లో బల్లులు తిరుగుతుంటే కొందరికి ఒల్లు జలదరిస్తుంది. అవి వంటల్లో ఎక్కడ పడుతాయోనని కొందరు భయాందోళనకు గురవుతుంటారు. ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే కొన్ని చిన్నచిన్న టిప్స్ పాటిస్తే సరిపోతుంది. ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడం, బల్లులకు పడని పదార్థాలను ఇంట్లో ఉంచడం ద్వారా సమస్యకు చెక్ పెట్టవచ్చు. మరి బల్లికి పడని ఆ పదార్థాలేమిటో, పాటించాల్సిన టిప్స్ ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.1. పరిశుభ్రతబల్లులు ఊరికెనే ఇంట్లోకి రావు. మీ ఇంట్లో ఆహారం దొరికితేనే అవి ఇంట్లో దూరుతాయి. చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా ఉన్న ఇల్లు బల్లిని ఆహ్వానిస్తుంది. కాబట్టి బల్లులు రావద్దంటే ఇంటిని ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి.2. నిమ్మనిమ్మ లాంటి సిట్రస్ జాతి మొక్కల వాసన కేవలం బల్లులే కాదు, ఏ పురుగులకు కూడా పడదు. సిట్రస్ పండ్లను, ఆకులను బల్లులు, పురుగులు అసహ్యించుకుంటాయి. కాబట్టి నిమ్మకాయ ముక్కలనుగానీ, నిమ్మ ఆకులనుగానీ బల్లులు తిరిగేచోట పెడితే అవి రాకుండా ఉంటాయి. అంతేగాక నిమ్మగడ్డిని కాల్చి ఆ పొగ ఇల్లు మొత్తం వ్యాపించేలా చేస్తే కూడా బల్లులు దరిచేరవు.3. కర్పూరంకర్పూరం వాసన కూడా బల్లులకు అస్సలు పడదు. కర్పూరం వాసన వాటికి ఎలర్జీ ఫీల్‌ను ఇస్తుందట. అందుకే కర్పూరానికి దూరంగా ఉంటాయట. కాబట్టి ఇంట్లో అక్కడక్కడ కర్పూరం బిళ్లలు పెడితే బల్లులు దెబ్బకు పారిపోతాయి.4. చల్లదనంబల్లులు చల్లదనాన్ని భరించలేవు. ఇవి ఎక్కువగా వేడిగా ఉండే ప్రదేశాల్లో ఉండటానికే ఇష్టపడుతాయి. వేడిగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా చల్లబడితే బల్లులు తట్టుకోలేవు. కాబట్టి ఇంట్లో అప్పుడప్పుడు ఏసీని పెంచండి. దాంతో బల్లులు కనిపించకుండా పోతాయి. లేదంటే ఓ స్ప్రే బాటిల్‌లో చల్లటి నీళ్లు తీసుకుని వాటిపై స్ప్రే చేసినా బల్లులు పారిపోతాయి.మరికొన్ని చిట్కాలుపెప్పర్ స్ప్రే మంటను కూడా బల్లులు తట్టుకోలేవట. కాబట్టి పెప్పర్ స్ప్రేను చల్లడం ద్వారా బల్లుల సమస్యకు చెక్ పెట్టవచ్చు.కాఫీ, తంబాకు మిక్సింగ్ వాసన కూడా బల్లులకు పడదు. కాబట్టి వాటి మిశ్రమం వాసన చూపిస్తే బల్లులు పారిపోతాయట.ఆపిల్ సైడర్ వెనిగర్ వాసన కూడా బల్లులకు పడదు. కాబట్టి ఆపిల్ సైడర్ వెనిగర్‌ను స్ప్రే చేస్తే బల్లులు పరారవుతాయి.

# డాకింగ్ టెస్ట్‌ను వాయిదా వేసిన ఇస్రో.. మళ్లీ నిర్వహించేది ఎప్పుడో తెలుసా..?

**హైదరాబాద్:** స్పాడెక్స్ మిషన్‌లో భాగంగా నిర్వహించిన డాకింగ్ టెస్ట్‌ను ప్రస్తుతానికి వాయిదా వేసినట్లు భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో తెలిపింది. షెడ్యూల్ ప్రకారం డాకింగ్ ప్రక్రియ ఈ నెల 7న జరగాల్సి ఉండగా.. 9వ తేదీకి వాయిదా వేసినట్లు పేర్కొంది. డాకింగ్ ప్రక్రియను వాయిదాకు గల కారణాలను వెల్లడించలేదు. కేంద్ర ఎర్త్ సైన్స్ మంత్రి జితేంద్ర సింగ్ స్పాడెక్స్ మిషన్‌కు ఇండియన్ డాకింగ్ టెక్నాలజీగా నామకరణం చేశారు. ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో ఇస్రో ఈ మిషన్‌ను చేపట్టింది. తొలిసారిగా డాకింగ్ టెస్ట్‌ను నిర్వహించనున్నది. మిషన్‌లో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన ఉపగ్రహాలను భూమి తక్కువ కక్ష్యలో ఒకదానితో మరొకదాన్ని ఇస్రో అనుసంధించనున్నది. ఇప్పటి వరకు, రష్యా, అమెరికా, చైనాకు మాత్రమే క్లిష్టమైన ఈ సాంకేతిక టెక్నాలజీ అందుబాటులో ఉన్నది.ఇస్రో సైతం ఈ ఘన తను సాధించేందుకు రెడీ అవుతున్నది. ఇం దులో ఇస్రో విజయవంతమైన డాకింగ్ టెక్నా లజీ కలిగిన నాలుగో దేశంగా భారత్ చరిత్ర సృష్టించనున్నది. ప్రక్రియలో భాగంగా దాదాపు గంటకు 28,800 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను అనుసంధానం చేస్తారు. టెస్ట్‌లో సెన్సార్ సెట్‌ని ఉపయోగించి ఉపగ్రహాల వేగాన్ని తగ్గించి.. ఆ తర్వాత ఒకదానితో ఒకటి అనుసం ధాని స్తారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. భారతీయ డాకింగ్ మెకానిజంపై ఇస్రో ఇప్పటికే పేటెంట్ తీసుకుంది. డాకింగ్ అనేది సంక్లిష్టమై ప్రక్రియ. ఎందుకంటే రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను కక్ష్యలో ఉంచాలి. ముఖ్యంగా ఒకదానితో మరొకటి ఢీకొట్టకుండా చూడాల్సి ఉంటుంది.భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ త్వరలో చంద్రయాన్-4 మిషన్‌కు సిద్ధమవుతుంది. చంద్రుడిపై నమూనాలను సేకరించనున్నది. ఈ మిషన్‌ను రెండు విడుతలుగా చేపట్టనున్నది. ఈ క్రమంలో డాకింగ్‌లో నైపుణ్యం సాధించడం తప్పనిసరని ఇస్రో చీఫ్ సోమనాథ్ వెల్లడించారు. ఇక స్పాడెక్స్ మిషన్‌లో భాగంగా డిసెంబర్ 30న శ్రీహరికోటలోని లాంచ్‌ప్యాడ్ నుంచి పీఎస్ఎల్వీ సీ-60 వాహహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. ఎస్‌డీఎక్స్01(చేజర్), ఎస్‌డీఎక్స్02(టార్గెట్) అనే 440 కిలోలు ఉన్న రెండు చిన్న ఉపగ్రహాలను ఈ వాహకనౌక నిర్ణీత భూ దిగువ కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వీటిని భూమికి 470 కిలోమీటర్ల ఎత్తులో ఈ రెండింటినీ 3 మీటర్ల నిర్వహించనున్నారు.



న్యూస్-9
తెలుగు దినపత్రిక
మంగళవారం 07 జనవరి 2025



# నిషేధిత చైనా మంజా స్వాధీనం

**- సిద్దిపేట పారుపల్లి వీధిలో టాస్క్ ఫోర్స్ తనిఖీ**
**- 267 చైనా బండల్స్ స్వాధీనం**
**- చైనా మంజాలు అమ్మితే చర్యలు : టాస్క్ ఫోర్స్ పోలీసులు**





**సిద్దిపేట** : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజా విక్రయిస్తున్న స్థావరంపై సోమవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ది మురళి అనే వ్యక్తి పారుపల్లి స్ట్రీట్ లో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా కలిగి ఉన్నాడు. రహస్యంగా అమ్ముతున్నాడని నమ్మ దగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీ సులు వెళ్లి పాత ఇంటిలో తనిఖీలు చేసి రూ.1.19 లక్ష విలువ చేసే 267 చైనా మంజా బం డల్స్ స్వాధీనం చేసుకుని సిద్దిపేట టూ టౌన్ పోలీసులకు అప్పగించారు. సిద్దిపేట టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. అనంతరం టాస్క్ ఫోర్స్ అధి కారులు, మాట్లాడుతూ చైనా మంజాతో మను షులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉంద న్నారు. చైనా మాంజాతో తలెత్తే అన ర్థాలపై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించారని అన్నారు. చైనా మాంజాను అమ్మినా, రవాణా చేసినా సవ వాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ ల కు గాని, డయల్ 100 గాని, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 87126 67445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

# హామీలు అమలు చేయని రేవంత్ గద్దె దిగాలి

**- హరీశ్ రావు చల్లగా ఉండాలి**
**- ఉపాధ్యాయులను రోడ్డుపై కూర్చోబెట్టడం సమంజసం కాదు**
**- ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఏ పాల్**
**- సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతు**




**సిద్దిపేట** : ఎన్నికల హామీలు అమలు చేయడం చేతకాని సీఎం రేవంత్ రెడ్డి వెంటనే గద్దె దిగాలని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఏ పాల్ డిమాండ్ చేశారు. సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయం వద్ద గత 29 రోజులుగా కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు ఆయన సోమవారం సంఘీ భావం ప్రకటించి మాట్లాడారు. హైదరాబాదు నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ఆయన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని చూసి ఆగి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యో గులను తొలగిస్తే సీఎంను కూడా పదవి నుంచి తొలగిద్దామని కేఏ పాల్ అన్నారు. చదువులు చెబుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి గౌరవ స్థానాన్ని పొందుతున్న వారిని రోడ్డుపై కూర్చోబెట్టడం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది కాదని అన్నారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని సమ్మె చేస్తుంటే వారిని భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మోడీ కూడా చాలా నటన చేస్తున్నారని, తనకు నటనలో ఆస్కార్ లో వస్తుందని అన్నారు. త్వరలో ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని అక్కడ కాంగ్రెస్ పెద్దలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెపై కూడా చర్చిస్తానని చెప్పారు. సిద్దిపేటలో హరీశ్ రావు ఉంటాడు, అతడిని దేవుడు చల్లగా చూడాలని కోరుకుంటున్నానని అన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమాన్ని ఆపవ ద్దని, ఉద్యోగులకు అండగా ఉంటానని కేఏ పా ల్ చెప్పారు. లక్షల మంది అనాథలను చది విం చాలని, ఎంతోమంది వితంతువులను తమ సొంత ఖర్చులతో ఆదుకున్నానని తెలి పారు. తప్పకుండా ఈ ఉద్యమానికి మద్దతుగా నిలుస్తామని, ఉద్యమాన్ని ఆపవద్దని సూచించారు. భవిష్యత్తులో కూడా ఉద్యమానికి ఎలాంటి సహాయం కావాలన్నా అండగా ఉంటానని హామీనిచ్చారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేకి కాంగ్రెస్

**- రైతుబంధు రూ. 15వేలు ఇవ్వాల్సిందే**
**- రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తోంది**
**- దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి**
**- హబ్సిపూర్ లో రైతులతో కలిసి ధర్నా**



**సిద్దిపేట** : కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకమని మరోసారి నిరూపి తమైందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. రైతుబంధు మోసాన్ని నిరసిస్తూ సోమవారం దుబ్బాక నియోజకవర్గం హబ్సీ పూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారిందన్నారు. ఎన్ని కల హామీల్లో భాగంగా ప్రతి రైతుకు సంవ త్సరానికి రూ.15 వేల రైతుబంధు ఇస్తామని చెప్పి సంవత్సరం కాలం పాటు రైతుబంధు ఎగ పెట్టిన సీఎం మళ్లీ 12 వేలు మాత్రమే ఇవ్వగలమని చెప్పడం సిగ్గుచేటన్నారు. అధికారం కోసం చివరకు రైతులను కూడా మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేసే వరకు ఈ ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని, రైతుల పక్షాన కచ్చితంగా బీఆర్ఎస్ పోరాటం చేస్తోందన్నారు. అవసరమైతే మరో తెలంగాణ ఉద్యమంగా కూడా తీర్చిదిద్దడానికి ఏమాత్రం వెనకడుగు వేయమని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండెల్లి ఎల్లారెడ్డి, నియోజకవర్గ ప్రజా ప్రతినిదులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి.. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**- చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి**
**- జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య పంతులు**
**- చేర్యాల నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ**
**- కలెక్టర్ కు వినతిపత్రం అందజేత**



**సిద్దిపేట** :చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఇచ్చిన మాటను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిలబెట్టుకోవాలని జేఏసీ చైర్మన్ వకుళా భరణం నరసయ్య పంతులు అన్నారు. సోమ వారం చేర్యాల నుండి సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయం వరకు సుమారు 80 వాహ నాలలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమ ర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ చేయాలని గత కొంత కాలంగా ఎన్నో పోరాటాలు నిర్వహిస్తున్నామని, రెవెన్యూ డివిజన్ అయ్యేంత వరకు తమ ఉద్య మాన్ని ఆపేది లేదని ఆయన అన్నారు. గత కొంత కాలంగా చేర్యాల రెవిన్యూ డివిజన్ కోసం పోరాటాలు నిర్వహిస్తున్నామని, అసెంబ్లీ సాక్షిగా స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేర్యాల రెవెన్యూ డివిజన్ కావాలని వాదించి నప్పటికీ ఇప్పటివరకు క్లారిటీ ఇవ్వకపోవడం సమంజసం కాదని అన్నారు. గతంలో చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం ధర్నా నిర్వహిస్తున్న ప్పుడు ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూ డా పాల్గొని మాట ఇచ్చారని, తర్వాత నిండు సభలో ముఖ్యమంత్రి కూడా చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఇరువురు వారి హామీని నిలబెట్టుకోవాలని కోరారు. సిద్ది పేట జిల్లాలో ఉండి రెవెన్యూ డివిజన్ పాత జిల్లాలో ఉండడం వలన అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. అన్ని పార్టీల నాయకులతో కలుపు కొని ఐక్య ఉద్యమాలను నిర్వహిస్తున్నామని రెవె న్యూ డివిజన్ ఏర్పాటు చేయకుంటే భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చ రిం చారు. కార్య క్రమంలో జేఏసీ నాయకులు మున్సిపల్ చైర్మన్ వంగ స్వరూప రాణి, ఆముదాల మల్లారెడ్డి, బీఆర్ఎస్ బొంగు రాజేందర్, బాల్ నరసయ్య, యాదగిరి, బీజేపీ బూర్గు సురేశ్, టీడీపీ బొగ్గు రాజు, అఖిల పక్ష నాయకులు మంద యాద గిరి, కరుణాకర్, మల్లేశం, కిషన్, సిద్ధప్ప, సంతోశ్, ఆయా పార్టీలు, ప్రజాసంఘాల నాయ కులు, వివిధ యూనియన్స్ అధ్యక్ష, కార్య దర్శులు నాయకులు, చేర్యాల పరిధిలోని ఆయా గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పడిగే ప్రశాంత్ కు సన్మానం



**సిద్దిపేట** :పండుగ సాయన్న సేవ పురస్కార గ్రహీత పడిగే ప్రశాంత్ ముదిరాజ్ ను సోమవారం సిద్దిపేట పట్టణానికి చెందిన గ్రీన్ కాలనీ ముదిరాజ్ సంఘం వారు సన్మానించారు. గ్రీన్ కాలనీ ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి సుతారి రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సమాజానికి చేసిన సేవలను గుర్తించి పండుగ సాయన్న ట్రస్ట్ వారు ప్రశాంత్ కు సేవా పురస్కారాన్ని అందజేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లాల సుధాకర్ ముదిరాజ్, ఓంకార్ ముదిరాజ్, కదుర్ల శ్రీహరి, దాసరి ప్రసాద్, దాసర నగేశ్, రాజేశ్, స్వామి, నాగరాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- రైతు భరోసా ఇస్తామంటే ప్రతిపక్షాలు అడ్డుకోవడం సరికాదు**
**- కాంగ్రెస్ ను ఇబ్బంది పెట్టడమే బీఆర్ఎస్, బీజేపీ లక్ష్యం**
**- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**
**- హుస్నాబాద్ లో మీడియా సమావేశం**



**సిద్దిపేట** : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతుల రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని, ఇంకా ఎవరివైనా పెండింగ్ లో ఉంటే వారికి కూడా రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం సిద్దిపే ట జిల్లా హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో మంత్రి మాట్లాడారు. బీఆర్ ఎస్, బీజేపీ కలిసి తమ ప్రభుత్వంపై ఉమ్మడి దాడి చేస్తున్నాయనని ఆయన ఆరోపించారు. రైతు రుణ మాఫీ కానివారు ఎవరైనా ఉంటే వారికి రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సరంలోపే 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఉపాధి హామీకి సంబంధించిన కూలీలకు రూ.12 వేలు ఇస్తున్నామని వెల్లడించారు. నల్ల చట్టాలు తెచ్చి 750 రైతుల చావుకు కారణమైంది బీజేపీ కాదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తోందా అని నిలదీశారు. రైతు భరో సా రూ.12 వేలు ఇస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండి పడ్డారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తాము ఇచ్చిన హామీలను క్రమ క్రమంగా అమలు చేస్తున్నమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్ర ప్రజలు దయచేసి అర్థం చేసుకొవాలని కోరారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కలిసి కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టడం లక్ష్యంగా చేసు కున్నారన్నారు. ప్రభు త్వం ఇస్తున్న రూ.12 వేల రైతు భరోసాకు రైతుల పట్ల బీజేపీ నాయకులకు ప్రేమ ఉంటే ఇంకేమైనా కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# జుట్టు రాలడం ఇబ్బందులకు గురి చేస్తుందా..? అయితే రోజూ ఈ టీ తాగండి..!



**హైదరాబాద్:** ప్రస్తుత తరుణంలో కేవలం స్త్రీలు మాత్రమే కాదు, పురుషులు కూడా జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు. జుట్టు రాలిపోతూ చాలా మంది పురుషులకు బట్టతల కూడా వస్తోంది. అయితే స్త్రీలు లేదా పురుషులు ఎవరిలో అయినా సరే జుట్టు రాలేందుకు అనేక కార ణాలు ఉంటాయి. పోషకాహార లోపం, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు, కాలుష్యం, నీళ్లు, ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం.. వంటి కారణాల వల్ల చాలా మందికి జుట్టు రాలు తోంది. ఇక స్త్రీలలో అయితే హార్మోన్ల సమస్య కారణంగా చాలా వరకు జుట్టు రాలుతుంది. దీంతోపాటు థైరాయిడ్ కూడా జుట్టు రాలేం దుకు కారణం అవుతుంది. అయితే ఒక హెర్బల్ టీని తయారు చేసి రోజూ సేవించడం వల్ల జుట్టు రాలే సమస్య పడవచ్చు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india  News9India_  news9telugudaily

# పండుగ సాయన్న ముదిరాజ్ రాష్ట్రస్థాయి సేవా పురస్కార్ అవార్డు అందుకున్న అచ్చునూరి కిషన్ ముదిరాజ్

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యులు**



**ములుగు ప్రతినిధి జనవరి 06 :** హైదరాబాద్, బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్' లో పండుగ సాయన్న స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణలో ఉన్న బహుజన, బీసీ కుల, విద్యార్థి, మహిళామణులకు, వివిధ సామా జిక సంస్థల్లో సేవలు అందిస్తున్న సామా జికవేత్తలకు, అభ్యుదయ వాదులకు "పండుగ సాయన్న ముదిరాజ్ రాష్ట్రస్థాయి సేవా పురస్కార్ అవార్డులు" అందించడం జరిగింది. ఇందులో భాగంగా పండుగ సాయన్న స్మారక ట్రస్టు ఫౌండర్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి డాక్టర్ శివ ముదిరాజ్ చేతుల మీదుగా ములుగు జిల్లా'కు చెందిన అచ్చునూరి కిషన్ ముదిరాజ్'ను శాలువాతో సన్మానించి, పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కార్ అవార్డు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ నన్ను గుర్తించి పండుగ సాయన్న రాష్ట్రస్థాయి సేవా పురస్కార్ అవార్డు ఇచ్చిన శివ ముదిరాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జీవిత చరిత్రను, పోరాటాలను జాతి బిడ్డల'కు , సమాజానికి తెలియజేస్తూ, సాయన్న పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని, అతని ఆశయాలను కొనసాగిస్తానని ఒక ప్రకటనలో తెలిపారు.

# టేకుమట్ల మండల కేంద్రానికి ఆధార్ కేంద్రంతో పాటు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం



**చిట్యాల జనవరి 06 :** టేకుమట్ల మండల కేంద్రంలో ఎం.ఎల్.ఏ కి సిపిఐ ఏం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా మాటా ్లడుతూ టేకుమట్ల మండల కేంద్రంలో ఆధా ర్ కేంద్రం లేకపోవడం తో ఆధార్లో తప్పు పడ్డ చిన్న పిల్లల పేర్లు ఆధార్ కార్డులోఎక్కించాలన్న మొగుళ్లపల్లి చిట్యాల మండలాలకు వెళ్లి మీ సేవ కేంద్రాల చుట్టూ ప్రజలు తిరుగుతున్నారు ఆయన కూడా పనులు కావడం లేదు ప్రజలు ఇబ్బంది పడతా ఉన్నారు అక్కడ నెట్వర్క్ ప్రాబ్లం ఉంటే ఒకటికి పది సార్లు తిరిగే పరిస్థితి వస్తున్నది కావునఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని మరియు పరకాల నుండి మొగుళ్ళపల్లి వయా నవాబుపేటసుబ్బక్కపల్లె సోమనపల్లి అంకుసాపూర్ టేకుమట్ల మండల కేంద్రం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే తో విజ్ఞప్తి చేయడం జరిగింది తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేస్తున్నాను పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గంధం శంకర్ పాల్గొన్నారు

# సంగ శివన్న అంకిమయాత్రలో పాల్గొన్న ఎన్ హెచ్ ఆర్ సి నాయకులు

**ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ దంపతులు, హైకోర్టు హెూం శాఖ మాజీ ఏజీపీ గౌతం కుమార్**




**ములుగు ప్రతినిధి జనవరి 06 :** మహమ్మద్ గౌస్ పల్లి (ములుగు జిల్లా) జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా మల్లంపల్లి మండల నాయకులు సంగ శివన్న అనారోగ్యంతో మృతి చెందగా అతని పార్థివ దేహాన్ని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ దంపతులతో పాటు సంస్థ సలహాదారులు, హైకోర్టు హెూం శాఖ మాజీ ఏజీపీ ఎం.గౌతం కుమార్ సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆత్మీయున్ని కోల్పోయిన భావో ద్వేగ క్షణాల్లో రాష్ట్ర అధ్యక్షులు, కమిటీ నాయ కులు కన్నీళ్ల పర్యంతమయ్యారు. సంస్థ బలో ేఎతం కోసం సంగ శివన్న చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అతని దేహానికి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతిమయాత్ర చివరి వరకు ఉండి తమ ఆత్మీయుని దహన సంస్కరాల్లో పాల్గొన్నారు. అతని భార్య ఇద్దరు కూతుళ్లకు అండగా ఉంటామని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గోగులమూడి హరికృష్ణ, గ్రేటర్ వరంగల్ ఇన్చార్జి కోమండ్ల శ్రీనివాస్, ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు, ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగం రమేష్, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి, ప్రచార కార్యదర్శి కూరాకుల బాలకృష్ణ, మిరియాల ప్రవీణ్, కొడారి గణేష్ యాదవ్, మల్లంపల్లి మండల అధ్యక్షులు గట్ల రవి, ములుగు మండల అధ్యక్షులు వీరమల్ల రామస్వామి, వెంకటాపూర్ మండల అధ్యక్షులు ఎనబోతుల రాజు, ప్రధాన కార్యదర్శి లతా ప్రేమ్ సాగర్, గోవిందరావుపేట మండలం అధికార ప్రతినిధి కొండి రమేష్ హాజరై సంగ శివన్నకు జోహార్లు అర్పించారు.

# మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

**పీఎస్ఆర్ గార్డెన్స్ లో ఏర్పాట్లను పరిశీలించిన**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**ములుగు ప్రతినిధి జనవరి 06 :** జిల్లా గ్రామీణాభివృద్ధి - ఈజీ ఎం ఎం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా నేపథ్యంలో సోమవారం పీఎస్ఆర్



గార్డెన్స్ చల్వాయిలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పర్శిలించి, అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన 50 ప్రత్యేకమైన డైరెక్ట్ ప్లేస్మెంట్ ఇచ్చే కంపెనీలకు, ప్రత్యేకమైన స్టాల్స్ ను ఏర్పాటు చేసి, 30 శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించే స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలుపుతూ జాబ్ మేళాకు వచ్చే యువతకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తూ, వచ్చిన యువతకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరై వివిధ కంపెనీ లలో ఉద్యోగం పొందే విధంగా, మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్
ఏ సంపత్ రావు, డిపిఎం ఏ సతీష్ , ఏ పీఎం డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప పర్యటక ప్రాంత అభివృద్ధి ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్**





**ములుగు వెంకటాపూర్ (రామప్ప ) :**
రామప్ప పర్యటక ప్రాంత అభివృద్ధి ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ అన్నారు.సోమవారం ములుగు జిల్లా పర్యటన లో భాగంగా వెంకటపూర్ మండలం పాలంపేటలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప దేవాలయాన్ని పర్యాటక సాంస్కృతిక యువజనుల ఆర్కియాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మితా సబర్వాల్ చేరుకోగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రామప్ప దేవాలయం పరిధిలో జరగుతున్న ప్రసాద్, సాస్కి ప్రాజెక్టుల పనుల గురించి కలెక్టర్ వివరించారు.రామప్ప దేవాలయానికి విచ్చేసిన పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ కు దేవాలయ వేద పండితులు సంప్రదాయాల వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ రుద్రేశ్వరుడినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆలయ మండపంలో ను పట్టు వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు.అనంతరం ప్రసాద్ స్కీం ద్వారా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పార్కింగ్ మరియు ఇంటర్ప్రిటేషన్ సెంటర్ పనులను పర్యవేక్షించి, రామప్ప హరిత కాటేజ్ లను సందర్శించారు.
ఈ సందర్భంగా పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ మాట్లాడుతూ యునెస్కో వరల్డ్ హెరిటేజ్ రామప్ప టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ లో భాగంగా గత సంవత్సరం 60 కోట్లు ప్రసాద్ స్కీమ్ లో మంజూరైన పనులు, ఈ సంవత్సరం సాస్కి స్కీం ద్వారా 73 కోట్ల నిధులు మంజూరైన సందర్భంలో రామప్ప పరిసర ప్రాంతాల్లో పర్యాటకులకు ఏ విధమైన ఫెసిలిటీస్ ఉంటే ఎక్కువ పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాట్లు ఉండాలని సలహాలు సూచనలు చేశారు. కాంట్రాక్టర్స్ పిలిచి బాగా చేస్తున్నారనీ, టైం లో పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని సూచించారు.రామప్ప టెంపుల్ లో సౌండ్ అండ్ లైట్ షో గురించి ఆర్కే లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో చర్చించి ఏ విధంగా లైట్ అండ్ సౌండ్ షో ఏర్పాటు చేయాలో, ఏప్పటివరకు చేస్తారనే విషయాలను చర్చించారు.అదేవిధంగా టెంపుల్ లోని కళ్యాణ మండపం పనులను పరిశీలించారు. తొందరగా కళ్యాణ మండపం పనులు పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని కోరారు.వచ్చిన పర్యాటకులకు ఇక్కడ ఒక ఖాళీ ప్లేస్ ఉన్నదని భావం రాకుండా తొందరగా ఆ కళ్యాణ మండపాన్ని పునరుద్ధరించాలని ఏఎస్ఐ అధికారులను సూచించారు.టెంపుల్ పరిసరాలలో ల్యాండ్ షూస్ గురించి టూరిజం కి ఏ విధమైన లాండ్స్ ఇచ్చారు. ఎన్ని ఎకరాలు ఇచ్చారు. ఏ విధమైన డెవలప్మెంట్ చేయబోతున్నారు అనే వాటి గురించి కలెక్టర్ తో చర్చించారు. ఈ సందర్భంగా రామప్ప టెంపుల్ కి వచ్చిన పర్యాటకులతో స్మితా సబర్వాల్ పర్యాటకులను అడిగి మీరు దేనికి వచ్చారు వచ్చి ఏం నేర్చుకున్నారు ఇక్కడ ఎంతసేపు ఉంటున్నారు ఇక్కడ నుంచి ఏక్కడికి వెళ్తారు. ఇక్కడ ఇంకా ఏమైన వసతులు అవసరం ఉన్నాయా అని పర్యాటకులను అడిగి తెలుసుకున్నారు. తద్వారా పర్యాటకుల ఆలోచన మేరకు ఏ విధంగా ఇక్కడ పర్యాటకులకు ఏర్పాట్లు, సౌకర్యాలు చేయాలో టూరిజం ఎండి, కలెక్టర్ సూచనలు చేశారు. అక్కడి నుండి రామప్ప టెంపుల్ కి వెళ్లే దారిలో తూర్పు ద్వారానికి వెళుతున్న క్రమంలో ఉన్న రోడ్డుని వెడల్పు చేయాలని సంబంధిత అధికారులను సూచించారు.
రామప్ప విశిష్టతను హెరిటేజ్ని ప్రతిబింబించే విధంగా ఎంట్రెన్స్ గేటు సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని టూరిజం ఎండి కి సూచించారు.ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ లక్ష్మీ పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ జనరల్ మేనేజర్ ప్రాజెక్టు కన్సల్టెంట్స్ సత్యనారాయణమూర్తి క్షేత్ర కన్సల్టెన్సీ, కేంద్ర పురావస్తు శాఖ అధికారులు డాక్టర్ హెచ్ ఆర్ దేశాయ్, డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, డాక్టర్ రోహిణి పాండే, అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, ఎం నవీన్ కుమార్
వరంగల్ సబ్ సర్కిల్ ఇంచార్జి, డైరెక్టర్ హెరిటేజ్ తెలంగాణ, రాములు నాయక్, డిప్యూటీ డైరెక్టర్మల్లు నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ వరంగల్ నర్సింగ్, అసిస్టెంట్ డైరెక్టర్ (ఇంజనీరింగ్), ఆర్డీఓ వెంకటేష్ , పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ డి ఈ ధనరాజ్, పర్యాటక శాఖ తరపున డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, రెవిన్యూ, పంచాయితి రాజ్, ఇరిగేషన్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు మండలంలో లింక్ రోడ్లు నిర్మించాలని ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

**సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి అంజాద్ పాషా**



**ములుగు ప్రతినిధి జనవరి 06 :** ములుగు మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన జగ్గన్నగూడెం నుండి కోటాయి రాంపూర్ వరకు నూతన రోడ్డు నిర్మించాలని ఏజెన్సీ ఆదివాసి గిరిజన ప్రజలకు రావణ సౌకర్యం ఏర్పాటు చేయాలని. ములుగు మండలంలోని కొత్తూరు యాపల గడ్డ నుండి పోట్లాపూర్ వరకు రోడ్డు నిర్మించాలని. పొట్లాపూర్ నుండి కోనాపూర్ వరకు నల్లబెల్లి మండలం రోడ్డు నిర్మించాలని. పొట్లాపూర్ నుండి కొండాపూర్ వరకు రోడ్డు నిర్మించాలని. పత్తిపెల్లి నుండి నల్లవెల్లి మండలం మూడు చెక్కలపల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో భాగంగా ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ నూతన రోడ్లను నిర్మించి ములుగు మండలం నల్లబెల్లి నర్సంపేట కొత్తగూడెం ప్రజలకు రావణా సౌకర్యం ఏర్పడి ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి అంజాద్ పాషా అన్నారు ఈ వినతి పత్రం కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ముత్యాల రాజు సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య మండల కమిటీ సభ్యుడు భూక్య పరంసింగు నునావత్ సాంబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 28 వ రోజు విన్నూత రీతిలో టెంట్ కింద సకినాలు చేస్తూ నిరసన





**సమగ్ర శిక్షా ఉపాధ్యాయుల సమస్య లు తక్షణమే పరిష్కారం చేయాలి**

**28 వ రోజు దిక్షలకు మద్దతు తెలిపిన కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్**

**ములుగు ప్రతినిధి జనవరి 06** : ములుగు ఎన్నికల ముందు సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కల్లు గీత కార్మిక సంఘం గుండె రవి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నాడు పోస్టాపీస్ ఆవరణలో 28 రోజుల నుండి జరుగుతున్నా రిలే దీక్షలకు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మద్దత్తు తెలియ చేసి మాట్లాడం జరిగింది.. ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా 19600 మందికి పైగా ఎస్.ఎస్.ఏ ఉపాధ్యాయులు సమ్మె ల వల్ల బలహీన వర్గాల విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడుతుందని అన్నారు.బేష జాలకు పోకుండా ఎస్ఎస్ ఏ ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# బీఆర్ఎస్ నాయకుల నిరసనలి



**చర్ల, జనవరి 6** చర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతు భరోసా ప్రతి రైతుకు 15000 ఇవ్వాలని, ఇప్పుడు మాట మార్చు 12000 ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం నిజంగా రైతులను మోసం చేయడమే అని బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, ఎస్డి అజీజ్, తుర్రం రవి, పోడియం మురళి, కుప్పాల నిరంజన్, పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలి



**చర్ల, జనవరి 5** ప్రజా ప్రభుత్వంలో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని. ప్రభుత్వం సామాజిక బాధ్యతగా నిరుపేద బిడ్డలకు వివాహం జరిగేటప్పుడు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా కళ్యాణ లక్ష్మి తోడ్పాటునందిస్తాయన్నారు... ఆదివారం భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు చర్ల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో అర్హులైన 20 మంది ఆడబిడ్డలకు 20,00,346 రూపాయల కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై చెక్కులను పంపిణీ చేశారు.

# వనవాసీ విద్యార్థులకు సైకిల్స్ వితరణలి



**చర్ల, జనవరి 5 :** అందివచ్చిన అవకాశాలను సద్వినియో గప రుచుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని వన వాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ గౌరవ సలహాదారు, విశ్రాంత ప్రదానోపాద్యాయులు బివిఎస్ఎల్ నరసి ంహారావు అన్నారు. చర్లకు చెందిన, ప్రస్తు తం హైదరాబాదులో స్థిరపడిన చిప్పా శ్రీనివాస్ - సత్యవాణి దంపతుల కుమారులు మణిదీప్, తేజ్ దీప్ ల జన్మదినం సందర్భంగా వనవాసీ విద్యార్థులకు రూ. 13 వేల విలువచేసే రెండు హెూరో సైకిల్లను అందచేసారు. ఆదివారం వనవాసీ నిలయంలో జరిగిన కార్యక్రమంలో శ్రీని వాస్ సోదరుడు చిప్పా నరసింహమూర్తి వీటిని వనవాసీ ప్రచండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు కు అందచేసారు. కార్యక్రమం కు ముఖ్య అతిదిగా హాజరయిన నర్సింహారావు విద్యార్థులను ఉద్దేసించి ప్రసంగించారు. విద్యార్థులు దాతలు అందచేస్తున్న అవకాశాలను సద్వినియో గపరు చుకోవాలన్నారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు.
విద్యార్థులు పడుతున్న అవస్థలను చూసి సైకిల్లను అందచేసిన శ్రీనివాస్ - సత్యవాణి దంప తులను అబినందించారు. గతంలో సైతం వీరు నిలయ విద్యార్థులకు పరుపులను అందచేసారని గుర్తుచేసారు. సేవా భావంతో పేద గిరిజన విద్యార్థులకు ఇటువంటి వితరణలను అందచేస్తూ దాతలు మానవత్వం చాటుకోవడం అబినందనీయమన్నారు. కార్యక్రమంలో వనవాసీ నిలయ కమిటీ ఉపాధ్యక్షులు జవ్వాది మురళీకృష్ణ, కోశాదికారి వేములపల్లి ప్రవీణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యాటకులను ఆకర్షించేల బ్లాక్ బెర్రీ దివి

**పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్**



**ములుగు ప్రతినిధి జనవరి 06 :** సోమవారం రాత్రి తాడ్వాయి మండ లము లోనీ మొండ్యాల తొగు సమీపం లోనీ బ్లాక్ బెర్రీ దీవిని పర్యా టక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి లతో కలిసి సందర్శించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతిని ఆస్వాదిస్తూ పర్యాటకులకు ఆహ్లాదం కలిగించే విధంగా, పర్యాటకులను ఆకర్షించే విధంగా, అన్ని ఏర్పాట్లు ఉన్నాయని చాలా బాగా ఏర్పాట్లు చేశారనీ కలెక్టర్ కు అభినందించారు.

# మిగులు.. ఎలా చేస్తే లాభం? శశాంక్ ఓ ప్రైవేట్ ఉద్యోగి హైదరాబాద్‌లో పదేండ్ల క్రితం రూ.50 లక్షలతో ఓ ఇల్లు కొన్నాడు

శశాంక్ ఓ ప్రైవేట్ ఉద్యోగి. హైదరాబాద్‌లో పదేండ్ల క్రితం రూ.50 లక్షలతో ఓ ఇల్లు కొన్నాడు. నెలనెలా ఈఎంఐలు చెల్లిస్తూపోతున్నాడు. ప్రస్తుతం ఇంకా చెల్లించాల్సిన ఇంటి అప్పు రూ.30 లక్షలుగా ఉన్నది. కానీ నెలనెలా ఈఎంఐలు భారంగా కనిపిస్తున్నాయి. దీంతో రుణంలో కొంతకొంత చెల్లిస్తూపోతే లాభామేమో? అన్న ఆలోచనలోపడ్డాడు. మరోవైపు ఆ మిగతా సొమ్మును మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడిగా పెడితే ప్రయోజనమేమో? అన్న సందేహాలూ మదిని తొలిచేస్తున్నాయి. అయితే ఒక్క శశాంక్‌దే ఈ పరిస్థితి కాదు. మనలో చాలామందిదీ ఇదే పరిస్థితి. మిగులు నిల్వలతో గృహ రుణాన్ని తీర్చాలా? లేక ఆ నిధులను ఇతర ప్రత్యామ్నాయ పెట్టుబడి మార్గాల్లోకి మళ్లించాలా? అన్న డైలామా కొట్టుమిట్టా డుతుం టారు. మరి నిపుణులు ఏమంటున్నారు? పెట్టుబడి అనేది ఎప్పుడూ ఒకే దగ్గర పోగై ఉండిపోకూడదు. ఒకటికి మించిన సాధనాల్లో పెట్టుబడులు పెడితేనే సురక్షితం. రిస్క్‌లనూ తగ్గిస్తుంది. అయితే ఇల్లు అనేది ఓ దీర్ఘకాల మదుపు. నిజానికి సొంతిల్లు కల సాకారమనేది మంచిదే అయినా.. దీర్ఘకాలంపాటు మన కష్టార్జితం దానికే అంకితం చేసుకునేలా ఉంటే మాత్రం కొంత ఆలోచించాల్సిన అంశమని చెప్పవచ్చు. కాబట్టి అనుకోకుండా మన చేతికి పెద్ద మొత్తంలో నగదు వస్తే.. దాంతో ఇంటి రుణాన్ని వీలైనంత మేరకు తీర్చేయడమే తెలివైన పనిగా భావించవచ్చు.





దీనివల్ల ముఖ్యంగా వడ్డీ భారం చాలావరకు తగ్గుతుంది. ఎందుకంటే హోం లోన్ వంటి దీర్ఘకాలిక రుణాల్లో అసలు కంటే దానిపై చెల్లించే వడ్డీ మొత్తమే ఎక్కువ. అసలు, వడ్డీ కలిపి అప్పు కొండను తలపిస్తుంటుంది. ఎంతకీ దిగిరాని పరిస్థితిలో పడిపోతాం. కాబట్టి అనూహ్యంగా వచ్చిన మొత్తాలతో ఇంటి అప్పు భారాన్ని తగ్గించుకోవడం ఉత్తమం. పైగా ఫ్లోటింగ్ వడ్డీరేట్లతో గృహ రుణం తీసుకున్నప్పుడు, మధ్యమధ్యలో కొంత మొత్తాలు చెల్లిస్తే జరిమానాలేవీ పడవు.నెలనెలా మిగుళ్లతో..నెలనెలా కొంత మొత్తాలు మిగులుతూపోతే గృహ రుణం తీర్చేకన్నా.. మ్యూచువల్ ఫండ్స్ వంటి వాటిని పరిశీలించడం లాభదాయకమని చెప్పవచ్చు. స్టాక్స్ లేదా మ్యూచువల్ ఫండ్స్‌ల్లో మిగులు నిల్వలను దీర్ఘకాలిక పెట్టుబడులుగా పెడితే 10-12 శాతం రాబడులను ఆశించవచ్చు. 8-9 శాతం వడ్డీరేట్లతో ఉన్న గృహ రుణం తీర్చడం కంటే ఇదే నయం మరి. అయితే స్టాక్ మార్కెట్లు, దాని ఆధారిత మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు ఒడిదొడుకులకు లోబడి ఉంటాయి. కాబట్టి రిస్క్‌కు సిద్ధపడితేనే మరింత లాభాలను అందుకోవచ్చన్నది మరువద్దు. రిస్క్‌లతో కూడిన పెట్టుబడులకు ఇష్టపడనివారు దూరంగా ఉంటేనే మంచిది. అయితే ఆర్థిక నిపుణుల సలహాతో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)ను ప్రయత్నించవచ్చు. ఇవికూడా రిస్క్‌తో కూడుకున్నవే అయినా.. మన అవసరాలకు తగ్గట్టుగా ఎక్స్‌పర్ట్స్ సూచనలతో ప్లానింగ్ చేసుకోవచ్చు. నిజానికి దీర్ఘకాలంలో స్టాక్ పెట్టుబడులు మెజారిటీ ఇన్వెస్టర్లకు లాభాల్నే పంచాయని గణాంకాలు చెప్తున్నాయి. చివరగా..

మదుపరులు ఎప్పటికైనా తమ పెట్టుబడులు బహుళ సాధనాల్లోకి మళ్లిస్తేనే మరింత లాభదాయకం. అలాగే చిన్న వయసు నుంచి చేసే పొదుపు.. పెద్ద లాభాల్ని పంచిపెడుతుంది. స్వల్ప, దీర్ఘకాల లక్ష్యాలకు తగ్గట్టుగా పెట్టుబడి సాధనాలను ఎంచుకోవడం తెలివైన నిర్ణయం. నగదు నిల్వలు సరిపడా ఉంటే వాటితోనే ఇల్లు కొనుక్కోవడం లాభమనే చెప్పవచ్చు. అయితే మోయలేనంత భారాన్ని మాత్రం ఎత్తుకోవద్దు.

# చాహల్ సంసారంలో నిప్పులు పోశాడు.. ఎవరీ ప్రతీక్..

టీమిండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ వైవాహిక జీవితం గురించి ఇప్పుడు డిస్కషన్స్ నడుస్తున్నాయి. ప్రేమించి పెళ్లి చేసుకున్న ధనశ్రీ వర్మతో అతడు విడాకులకు సిద్ధమవుతున్నాడని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అటు చాహల్, ఇటు ధనశ్రీ ఒకర్నొకరు ఇన్‌స్టాగ్రామ్‌లో అన్‌ఫాలో చేసుకోవడంతో విడాకుల వార్తలకు మరింత బలం చేకూరింది. వీళ్లు డివోర్స్ తీసుకోవాలని డిసైడ్ అయ్యారని.. త్వరలో అధికారికంగా ప్రకటన చేస్తారని క్రికెట్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. ఈ తరుణంలో మరో వ్యక్తితో ధనశ్రీ సన్నిహితంగా ఉన్న ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఆ వ్యక్తే చాహల్ సంసారంలో నిప్పులు పోశాడని అంటున్నారు. ఇంతకీ ఎవరతను? చాహల్-ధనశ్రీ మధ్యలోకి వచ్చిన ఆ వ్యక్తి ఎవరు? అనేది ఇప్పుడు చూద్దాం..చాహల్ సతీమణి ధనశ్రీ వర్మ కొన్ని నెలల కింద తన ఫ్రెండ్ ప్రతీక్ ఉటేకర్‌తో కలిసి కొన్ని ఫొటోలు దిగింది. అందులో వాళ్లిద్దరూ కాస్త సన్నిహితంగా కనిపించారు. దీంతో వీళ్లిద్దరి మధ్య ఏమైనా ఉందా? అనే అనుమానాలు వ్యక్తం



అయ్యాయి. అయితే చాహల్‌తో రిలేషన్ బాగానే ఉండటంతో ఈ ఫొటోల్ని అంతా లైట్ తీసుకున్నారు. కానీ ఇప్పుడు చాహల్-ధనశ్రీ విడాకుల వార్తతో కొరియోగ్రాఫర్ ప్రతీక్ మళ్లీ వార్తల్లోకి ఎక్కాడు. అతడే స్టార్ క్రికెటర్ సంసారంలో నిప్పులు పోశాడని సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ధనశ్రీతో అంత దగ్గరగా దిగిన ఫొటోలను బట్టి వాళ్ల రిలేషన్ ఏంటో అర్థమవుతోందని అంటున్నారు. అయితే ఫొటోలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నా అటు చాహల్ నుంచి గానీ ఇటు ధనశ్రీ నుంచి గానీ ఎలాంటి రెస్పాన్స్ రాలేదు. దీంతో వీళ్లు డివోర్స్ తీసుకుంటున్నారనే రూమర్స్ మరింత ఎక్కువవుతున్నాయి. డిలీట్ చేయడంతో..ప్రతీక్ సంగతి కాస్త అటుంచితే.. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకర్నొకరు అన్‌ఫాలో చేసుకోవడంతో చాహల్-ధనశ్రీ డివోర్స్ మీద వార్తలు ఎక్కువయ్యాయి. చాహల్ తన ఇన్‌స్టా అకౌంట్ నుంచి ధనశ్రీ వర్మ ఫొటోలను డిలీట్ చేసేశాడు. దీంతో ఈ క్రేజీ కపుల్ విడిపోతారనే ఊహాగానాలు మరింత పెరిగాయి. అయితే చాహల్‌ను అన్‌ఫాలో చేసినప్పటికీ అతడితో దిగిన ఫొటోలను మాత్రం డిలీట్ చేయలేదు ధనశ్రీ. ఇద్దరూ డివోర్స్ తీసుకోవడం ఖాయం, ఈ విషయాన్ని అఫీషియల్‌గా అనౌన్స్ చేసేందుకు కాస్త సమయం పడుతుందని క్రికెట్ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే ఇంత లవ్లీ కపుల్ ఎందుకు విడిపోతున్నారనే దానికి కారణాలు మాత్రం తెలీదని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

# సిరీస్ చేజారె బెర్త్ చేజారె



**సిడ్నీ:** ఒకే ఒక్క ఫలితం.. భారత టెస్టు జట్టును రెండు విధాలుగా దెబ్బకొట్టింది. ఆస్ట్రేలియాతో దాదాపు మూడు రోజుల్లోనే ముగిసిన ఐదో టెస్టులో భారత్ 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. దీంతో ఆసీస్ గడ్డపై 2018, 2020ల్లో వరుసగా రెండు సార్లు దక్కించుకున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని 1-3 తేడాతో ఆతిథ్య జట్టుకు కోల్పోయింది. అంతేకాదు.. వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ ఆశలు కూడా గల్లంతయ్యాయి. డబ్ల్యూటీసీ రేసులో ఉండాలంటే టీమిండియా ఈ టెస్టులో కచ్చితంగా గెలవాల్సింది. దీంతో తొలి రెండు డబ్ల్యూటీసీ ఫైనల్స్‌లో ఆడిన టీమిండియాకు ఈసారి నిరాశే ఎదురైంది. అటు సిడ్నీలో విజయంతో వరుసగా రెండోసారి ఆస్ట్రేలియా జట్టు డబ్ల్యూటీసీ ఫైనల్లోకి అడుగుపెట్టింది. ఈ ఏడాది జూన్ 16 నుంచి లార్డ్స్‌లో జరిగే తుది పోరులో దక్షిణాఫ్రికాతో అమీతుమీ తేల్చుకోనుంది. మరోవైపు సిడ్నీ టెస్టును గెలుచుకునేందుకు ఆదివారం ఆసీస్ 162 పరుగుల లక్ష్యం కోసం బరిలోకి దిగింది. ఓపెనర్ ఖవాజా (41), వెబ్‌స్టర్ (39 నాటౌట్), హెడ్ (34 నాటౌట్) రాణించడంతో తమ రెండో ఇన్నింగ్స్‌లో 27 ఓవర్లలోనే 4 వికెట్లకు 162 పరుగులు చేసి గెలిచింది. పేసర్ ప్రసిద్ధ్‌కు మూడు వికెట్లు దక్కాయి. అంతకుముందు భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 157 పరుగులు చేసింది. 141/6 ఓవర్‌నైట్ స్కోరుతో మూడో రోజు రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ 16 పరుగులు మాత్రమే జోడించి చివరి నాలుగు వికెట్లను కోల్పోయింది. జడేజా (13), నితీశ్ (4) విఫలమయ్యారు. బోలాండ్‌కు ఆరు, కమిన్స్‌కు మూడు వికెట్లు లభించాయి. ఇక భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 185, ఆసీస్ 181 పరుగులు చేశాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా బోలాండ్, ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా బుమ్రా నిలిచారు. దూకుడుగా ముగించారు: వెన్నునొప్పి కారణంగా తాత్కాలిక కెప్టెన్ బుమ్రా ఆదివారం కూడా పెవిలియన్‌కే పరిమితమయ్యాడు. దీంతో అతడు లేని భారత బౌలింగ్ విభాగం ఛేదనలో ఆసీసను అడ్డుకోలేకపోయింది. 162 పరుగుల ఛేదనను కంగారూలు ఆరు పరుగుల రన్‌రేట్‌తో దూకుడుగా ఆడి రెండో సెషన్‌లోనే ముగించారు. ఓపెనర్లు కాన్‌స్టాస (22), ఖవాజా తొలి వికెట్‌కు 3.5 ఓవర్లలోనే 39 పరుగులు జత చేశారు. అయితే స్వల్ప వ్యవధిలో కాన్‌స్టాస, లబుషేన్ (6), స్మిత్ (4)ల వికెట్లను తీసి పేసర్ ప్రసిద్ధ్ కాస్త ఒత్తిడి పెంచాడు. అప్పటికి ఆసీస్ విజయానికి మరో 58 పరుగుల దూరంలో ఉంది. ఈ దశలో బుమ్రా కూడా మైదానంలో ఉండుంటే పరిస్థితి మరోలా ఉండేదేమో. కానీ హెడ్, బోలాండ్‌ను భారత్ కట్టడి చేయలేకపోయింది. ఈ జోడీ ఎలాంటి తడబాటు లేకుండా ఐదో వికెట్‌కు అజేయంగా 53 బంతుల్లో 58 పరుగులు జోడించడంతో ఆసీస్ సంబరాలు ఆకాశాన్నంటాయి. 7భారత్ రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (బి) బోలాండ్ 22బీ రాహుల్ (బి) బోలాండ్ 13బీ గిల్ (సి) క్యారీ (బి) వెబ్‌స్టర్ 13బీ కోహ్లీ (సి) స్మిత్ (బి) బోలాండ్ 6బీ పంత్ (సి) క్యారీ (బి) కమిన్స్ 61బీ జడేజా (సి) క్యారీ (బి) కమిన్స్13బీ నితీశ్ (సి) కమిన్స్ (బి) బోలాండ్ 4బీ సుందర్ (బి) కమిన్స్ 12బీ సిరాజ్ (సి) ఖవాజా (బి) బోలాండ్ 4బీ బుమ్రా (బి) బోలాండ్ 0బీ ప్రసిద్ధ్ (నాటౌట్) 1బీఎక్స్‌ట్రాలు: 8బీ మొత్తం: 39.5 ఓవర్లలో 157 ఆలౌట్‌బీ వికెట్ల ఆసీస్ గడ్డపై జరిగిన టెస్టుల్లో ఎక్కువ రన్‌రేట్ (6.00)తో 100ం రన్స్ ఛేదించడం ఇదే తొలిసారిసిడ్నీలో 129 ఏళ్ల తర్వాత అత్యంత వేగం (1141 బంతుల్లో)గా ముగిసిన టెస్టు ఇదే

భారత జట్టు తీరు మారలేదు.. అభిమానులకు గుండె కోత తప్పలేదు. 2018లో కోహ్లీ హయాంలో, 2020లో రహానె కెప్టెన్సీలో ఆసీస్ గడ్డపై చారిత్రక విజయాలను చవిచూసిన టీమిండియా.. ఈసారి ఘోర ప్రదర్శనతో దశాబ్దం తర్వాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని చేజార్చుకొంది. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో 0-3తో చిత్తుగా ఓడినా.. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో స్ఫూర్తిదాయక విజయం సాధించిన భారత జట్టు మళ్లీ అదే తరహా ప్రదర్శన చేయలేక పోయింది. అందుకు ప్రధాన కారణం జట్టు బ్యాటింగ్ వైఫల్యం. సిరీస్‌లోని మొత్తం ఐదు టెస్టుల్లో ఆరుసార్లు భారత్ 200 పరుగుల స్కోరు కూడా దాటలేకపోవడం దారుణం. పెర్త్ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 150 రన్స్‌కే కుప్పకూలినా.. రెండో ఇన్నింగ్స్‌లో జైస్వాల్, కోహ్లీ శతకాలతో అద్భుత విజయాన్ని అందుకొంది. కానీ, అడిలైడ్ టెస్టు నుంచి మన బ్యాటింగ్ డొల్లతనం బహిర్గతమైంది.మెల్‌బోర్న్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటర్ల వైఫల్యం కారణంగా డ్రా చేసుకోవాల్సిన మ్యాచ్‌ను చేజార్చుకొని 1-2తో వెనుకబడింది. తప్పక గెలవాల్సిన సిడ్నీ టెస్టులోనూ ఆశించిన స్థాయిలో ఆడలేక సిరీస్‌తోపాటు వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలనూ చేజార్చుకొంది. బ్యాటర్లు వరుసగా విఫలమవుతున్నా.. వారిని సరిదిద్దుకోలేక పోవడమనే సమస్య ఏళ్లుగా వెంటాడుతోంది. ఆఫ్‌స్టంప్‌పై పడే బంతులను వెంటాడి అవుటయ్యే బలహీనతను కోహ్లీ అధిగమించలేక పోతున్నాడు. రోహిత్ శర్మ పేలవ ఫామ్‌తో జట్టుకు భారంగా మారాడు. వీరిద్దరి వరుస వైఫల్యాలతో టీమిండియా తొమ్మిది మందితోనే ఆడుతోందన్న సెటైర్లు సోషల్ మీడియాలో పేలుతూనే ఉన్నాయి. బౌలింగ్ విషయానికొస్తే బుమ్రా ఒంటరి పోరాటం చేశాడు. సహచరుల నుంచి కనీస సహకారం అందకపోయినా.. అతడు మాత్రం జట్టు విజయం కోసం పాటుపడ్డాడు. తొలి టెస్టు విజయంలో బుమ్రా పాత్ర ఎంతో ఉంది. సిరాజ్, ఆకాశ్ దీప్, హర్షిత్ రాణా ఎప్పుడో మెరుపులు తప్ప నిలకడ ప్రదర్శించలేదు. ఆఖరి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో గాయం కారణంగా బుమ్రా బౌలింగ్‌కు దూరం కావడంతో మ్యాచ్ ఫలితం ముందుగానే తెలిసిపోయింది. మొత్తంగా ఈ సిరీస్‌తోనైనా కళ్లు తెరచి.. జట్టును ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. సంధి దశలో ఉన్న భారత జట్టు కోసం మెరికల్లాంటి యువ ఆటగాళ్లను వెతికిపడితే.. టీమిండియా మళ్లీ పుంజుకొనే అవకాశం ఉంది.

# టీమిండియా ఆల్‌రౌండర్ రిటైర్మెంట్.. దేశవాళీల్లో ఇతనో లెజెండ్

టీమిండియా ఆల్‌రౌండర్ రిషి ధావన్ రిటైర్మెంట్ ప్రకటించాడు. 34 ఏళ్ల ఈ హిమాచల్ ప్రదేశ్ ప్లేయర్.. వైట్ బాల్ క్రికెట్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు వెల్లడించాడు. విజయ్ హజారే ట్రోఫీ గ్రూప్ స్టేజ్ మ్యాచులు ముగిశాక తన కెరీర్‌పై రిషి నిర్ణయం ప్రకటించాడు. ఆ టోర్నీ నాకౌట్స్‌కు చేరడంలో హిమాచల్ ఫెయిలైంది. దీంతో లిమిటెడ్ ఓవర్స్ క్రికెట్ నుంచి తప్పుకుంటున్నట్లు అతడు అనౌన్స్ చేశాడు. సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని తెలియజేశాడు. సుదీర్ఘ కెరీర్‌లో తనకు ఎలాంటి రిగ్రెట్స్ లేవని.. ఇన్నాళ్లు ఆడినందుకు సంతోషంగా ఉన్నానని అన్నాడు. బరువైన హృదయంతో ఆటకు వీడ్కోలు చెబుతున్నానని చెప్పాడు. గత 20 ఏళ్లుగా క్రికెట్ తనకు




సర్వస్వంగా మారిందని.. తన జీవితాన్ని ఈ గేమ్ నిర్వచించిందన్నాడు.క్రికెట్ తనకు ఎంతో నేర్పించిందని.. అనేక మధుర జ్ఞాపకాలు మిగిల్చిందన్నాడు రిషి ధావన్. జెంటిల్మన్ గేమ్ తన మనసుకు ఎంతో దగ్గరగా ఉంటుందని ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో రాసుకొచ్చాడు. కాగా, 2016లో భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చాడీ ఆల్‌రౌండర్. నాలుగు సార్లు టీమిండియా తరఫున ఆడే అవకాశాన్ని దక్కించుకున్నాడు. వన్డేలతో పాటు టీ20ల్లోనూ ఆడే చాన్స్ సొంతం చేసుకున్నాడు.

కానీ అంతగా పెర్ఫార్మ్ చేయలేకపోవడంతో మళ్లీ కమ్‌బ్యాక్ ఇవ్వలేకపోయాడు. అయితే టీమిండియా తరఫున గొప్పగా ఆడలేకపోయినా.. డొమెస్టిక్ క్రికెట్‌లో మాత్రం లెజెండ్‌గా గుర్తింపు సంపాదించాడు రిషి.

# ఇంగ్లండ్‌తో జరిగే టీ20, వన్డే సిరీస్‌కు బుమ్రా దూరం !



**సిడ్నీ:** భారత స్పీడ్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గాయపడ్డ విషయం తెలిసిందే. సిడ్నీ టెస్టు రెండో రోజు అతను వెన్ను నొప్పితో బాధపడ్డాడు. డాక్టర్లు అతనికి స్కానింగ్ కూడా చేశారు. బోర్డర్ గవాస్కర్ సిరీస్‌ను 3-1 తేడాతో ఇండియా చేజార్చుకున్న విషయం తెలిసిందే. ఆ సిరీస్‌లో బుమ్రా 32 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును కూడా గెలుచుకున్నాడు. కానీ త్వరలో ఇంగ్లండ్‌తో ప్రారంభంకానున్న స్వదేశీ సిరీస్‌లో బుమ్రా ఆడేది డౌట్‌గా ఉన్నది. ఆస్ట్రేలియాతో జరిగిన అయిదు టెస్టుల సిరీస్‌లో అతను సుమారు 150 ఓవర్లకు పైగా బౌలింగ్ చేశాడు. దీంతో అతనికి వెన్ను పట్టేసింది. ఆ కారణంతోనే అతను సిడ్నీ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయలేకపోయాడు. వర్క్‌లోడ్ పెరగడం వల్ల వత్తిడికి గురైన బుమ్రాకు రెస్ట్ ఇవ్వాలని బీసీసీఐ మెడికల్ బృందం భావిస్తున్నది. నిజానికి బుమ్రా వెన్ను నొప్పి ఏ స్థాయిలో ఉందన్న విషయం ఇంకా తెలియదు. కానీ ఫిబ్రవరిలో ప్రారంభం అయ్యే ఛాంపియన్స్ ట్రోఫీకి అందుబాటులో ఉండే రీతిలో బుమ్రాను తీర్చిదిద్దాలని బీసీసీఐ భావిస్తున్నది. ఆ కారణంగానే అతనికి రెస్ట్ ఇవ్వాలని ఆలోచిస్తున్నారు.ఒకవేళ బుమ్రాకు గ్రేడ్ వన్ క్యాటగిరీ గాయమైతే, అతను కనీసం రెండు లేదా మూడు వారాల పాటు చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ గ్రేడ్ 2 గాయమైతే, అతను కోలుకునేందుకు ఆరు వారాలు పట్టవచ్చు. ఒకవేళ గ్రేడ్ 3 అయితే అప్పుడు కనీసం మూడు నెలల రెస్టు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ చాంపియన్స్ ట్రోఫీ 50 ఓవర్ల ఫార్మాట్ కావడం వల్ల.. ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో బుమ్రా ఏదైనా మ్యాచ్‌లో ఆడే అవకాశం ఉందని కూడా భావిస్తున్నారు. జనవరి 22వ తేదీ నుంచి అయిదు టీ20లు జరగనున్నాయి. ఆ తర్వాత ఫిబ్రవరి 6 నుంచి మూడు వన్డేలు జరుగుతాయి.

## టెస్టుల్లో గెలవాలంటే ఈ పరుగులు సరిపోవ్..! సిడ్నీ టెస్టు ఓటమిపై గంగూలీ స్పందన

ఆస్ట్రేలియా వేదికగా జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్‌లో ఓటమిపై టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ స్పందించారు. టెస్టు క్రికెట్‌లో భారత క్రికెటర్లు భారీ స్కోరు చేయాల్సిన అవసరం ఉందన్నాడు. ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-3 తేడాతో ఓటమి పాలైన విషయం తెలిసిందే. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన టెస్టులో భారీ లక్ష్యాన్ని నిర్దేశించి.. ట్రోఫీని నిలబెట్టుకునే అవకాశం ఉన్నది. అయినా టీమిండియా కేవలం 162 పరుగుల టార్గెట్‌ను ఆస్ట్రేలియాకు నిర్దేశించింది. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ధాటిగా ఆడి స్వల్ప లక్ష్యాన్ని ఛేదించింది.దాంతో టీమిండియా ఆరు వికెట్ల తేడాతో ఓడిపోయి.. పదేళ్ల తర్వాత బోర్డర్-గవాస్కర్ సిరీస్‌ను కోల్పోయింది. కోల్‌కతా స్పోర్ట్స్ జర్నలిస్ట్ క్లబ్ మీడియా ఫుట్‌బాల్ టోర్నీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగూలీ మాట్లాడుతూ భారత్ గెలవాలంటే బ్యాట్‌తో భారీ ప్రదర్శన చేయాల్సి ఉందని గంగూలీ పేర్కొన్నాడు.



టెస్టుల్లో గెలవాలంటే సరిగ్గా బ్యాటింగ్ చేయాలన్నాడు. 170-180 పరుగులు చేస్తే టెస్టుల్లో గెలవలేరని.. 340-400 పరుగులు చేయాల్సిందేనని బీసీసీఐ మాజీ అధ్యక్షుడు పేర్కొన్నాడు. ఈ సందర్భంగా సిడ్నీ టెస్టులో మిడిలార్డర్ వైఫల్యాన్ని గంగూలీ ఎత్తి చూపాడు.ప్రతి ఒక్కరూ బ్యాట్‌తో రాణించాలన్నాడు. ఎవరినీ నిందించలేమని.. అందరూ పరుగులు సాధించాలన్నాడు. విరాట్ కోహ్లీ ఫామ్‌పై ప్రశ్నించిన సమయంలో ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ తనకు అర్థం కాలేదని.. అతనో గొప్ప ఆటగాడని.. కానీ, సమస్యను అధిగమిస్తాడని తాను నమ్ముతున్నానన్నాడు. సిడ్నీ టెస్టు నుంచి రోహిత్ శర్మ వైదొలగడంపై.. గంగూలీ భారత కెప్టెన్ నిర్ణయాన్ని గౌరవిస్తూ.. అది అతని వ్యక్తిగత నిర్ణయమని.. ఏం చేయాలో అతని తెలుసునన్నాడు. కోచ్ గంభీర్ ప్రదర్శనపై ప్రశ్నించగా.. జట్టు ప్రదర్శనపై మాత్రమే వ్యాఖ్యానించాడు. జట్టు రాణించాలని.. ఇంతకన్నా ఏం చెప్పగలనన్నాడు. సిరీస్‌లో భారత బ్యాటింగ్‌పై తీవ్ర ఆందోళన నెలకొంది.. ఈ క్రమంలో బ్యాట్స్‌మెన్ మరింత కష్టపడాలని గంగూలీ సూచించాడు.

# స్టార్ హీరోయిన్ పోస్ట్.. రోహిత్ శర్మ భార్యపై భారీ ట్రోలింగ్




సెలెబ్రిటీలు సోషల్ మీడియాలో పలు విషయాలపై తమ అభిప్రాయాలు పంచుకోవడం సాధారణమే. సినీ, క్రీడా, రాజకీయ అంశాలతో పాటు ఇతర విషయాల మీద కూడా స్పందిస్తూ ఉంటారు. నెగెటివ్ పోస్ట్‌లతో సెలెబ్రిటీలు కాంట్రవర్సీల్లో చిక్కుకున్న సందర్భాలు చాలానే ఉన్నాయి. అయితే ఒక్కోసారి పాజిటివ్ పోస్టులతోనూ వివాదాల్లో ఇరుక్కుంటూ ఉంటారు. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ విద్యాబాలన్ పరిస్థితి ఇప్పుడు అలానే ఉంది. ఆమె అనవసర వివాదంలో చిక్కుకుంది. విద్యా పెట్టిన ఒక్క పోస్ట్ అటు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ సతీమణి రితికా సజ్దేను కూడా ఇబ్బందుల్లోకి నెట్టింది. ఇంతకీ ఏంటా పోస్ట్? అందులో స్టార్ హీరోయిన్ ఏం రాసుకొచ్చారు? అనేది ఇప్పుడు చూద్దాం..విద్యాబాలన్ పోస్ట్..రీసెంట్‌గా ముగిసిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా జట్టు గెలుచుకుంది. నిర్ణయాత్మకంగా మారిన సిడ్నీ టెస్ట్‌లో భారత్ ఓడిపోయింది. అయితే ఈ మ్యాచ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ బరిలోకి దిగలేదు. ఫామ్ కోల్పోవడం, జట్టుకు వరుస వైఫల్యాలు రావడంతో హిట్‌మ్యాన్‌ను కోచ్ గౌతం గంభీర్ పక్కనబెట్టాడని.. అతడ్ని కావాలనే డ్రాప్ చేశారని వినిపించింది. అయితే రోహిత్ మాత్రం తాను కావాలనే బరిలోకి దిగలేదని.. ఫామ్ సరిగ్గా లేదు కాబట్టి యంగ్‌స్టర్స్‌కు ఛాన్స్ ఇవ్వాలని ఆడలేదన్నాడు. ఇదే విషయంపై రోహిత్‌ను సపోర్ట్ చేస్తూ హీరోయిన్ విద్యాబాలన్ నెట్టింట ఓ పోస్ట్ పెట్టారు. అతడో సూపర్‌స్టార్ అంటూ మెచ్చుకున్నారు.అంతా రితికా పనే!'రోహిత్ శర్మ.. వాటే సూపర్‌స్టార్. ఇలా విరామం తీసుకొని తనను తాను విశ్లేషించుకోవడం బాగుంది. ఇలా చేయడానికి ఎంతో ధైర్యం కావాలి. నీకు మరింత బలం చేకూరాలి. నిన్ను ఎంతో గౌరవిస్తున్నా. కాస్త బ్రేక్ తీసుకొని వచ్చి అదరగొట్టు' అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చింది విద్యాబాలన్. అయితే పోస్ట్ చేసేందుకు టైమ్ లేకనో ఏమో గానీ వాట్సాప్ మెసేజ్‌ను స్క్రీన్ షాట్ తీసి షేర్ చేశారు. మెసేజ్‌ను షేర్ చేసినట్లుగా తేలిపోయింది. అయితే దీనిపై విమర్శలు రావడంతో ఇన్‌స్టా స్టోరీని డిలీట్ చేసినా.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. రోహిత్ సతీమణి రితికా కావాలనే ఫిల్మ్ సెలెబ్రిటీలతో పోస్టులు పెట్టిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. విద్యాబాలన్‌తో పాటు ఫర్హాన్ అక్తర్ లాంటి వారికి డబ్బులు ఇచ్చి మరీ హిట్‌మ్యాన్‌కు సపోర్ట్‌గా పోస్టులు పెట్టిస్తున్నారని సోషల్ మీడియాలో కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఫస్ట్ ఇన్‌స్టాలో రోహిత్‌ను ఫాలో అవ్వమంటూ విద్యాబాలన్‌పై సీరియస్ అవుతున్నారు.

# మణిరత్నం సినిమాకి బాలకృష్ణ కూతురు ఎందుకు నో చెప్పిందంటే.?

టాలీవుడ్ సీనియర్ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం డాకు మహరాజ్ ఈ సినిమాకు బాబీ దర్శకత్వం వహిస్తుండగా.. అగ్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న 'అన్‌స్టాపబుల్' షోకి డాకు మహరాజ్ టీం నుంచి దర్శకుడు బాబీ నిర్మాత వంశీ, మ్యూజిక్ డైరెక్టర్ థమన్ వచ్చి సందడి చేశారు. అయితే ఈ షోలో థమన్ అడిగిన పలు ప్రశ్నలకు బాలయ్య సమాధానమిచ్చారు. 'మీ ఇద్దరి అమ్మాయిల్లో ఎవరిని గారాబంగా పెంచారు?' అని థమన్ బాలయ్యని



అడుగగా..బాలయ్యా సమాధానమిస్తూ.. నా ఇద్దరు కూతుళ్లు బ్రాహ్మణి, తేజస్వినిలను తాను గారాబంగా పెంచానని అయితే తాను బ్రాహ్మణికి ఎక్కువగా భయపడతానని తెలిపారు. అయితే బ్రాహ్మణికి మణిరత్నం నుంచి ఒక సినిమా ఆఫర్ కూడా వచ్చిందని ఆయన తెలిపాడు. అయితే మణిరత్నం ఇచ్చిన ఆఫర్‌ని బ్రాహ్మణి రిజెక్ట్ చేసిందని చెప్పుకోచ్చారు. తనకు సినిమాలంటే అసలు ఆసక్తి లేదని అందుకే నో చెప్పిందని తెలిపాడు. అయితే నా చిన్న కూతురు తేజస్విని అయిన హీరోయిన్‌గా రాణిస్తుందని అనుకున్నాను కానీ ఆమె కేవలం అద్దంలో చూసుకుంటూ నటించేదని చెప్పుకోచ్చాడు బాలయ్య. ఇక నా తర్వాత చెప్పుకోచ్చాడు.

# గేమ్ ఛేంజర్‌లో ఈవెంట్‌లో విషాదం.. రూ.10 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించిన దిల్ రాజు



రామ్ చరణ్ కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమా విడుదల దగ్గరపడుతుండటంతో గత శనివారం రాజమండ్రిలో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పవన్ కళ్యాణ్ హాజరై చిత్రబృందానికి సినిమా విజయవంతం కావాలని కోరుకున్నాడు. అయితే ప్రీ రిలీజ్ వేడుక అనంతరం విషాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ వేడుక అనంతరం తిరుగు ప్రయాణంలో ప్రమాదవశాత్తు ఇద్దరు రామ్ చరణ్ అభిమానులు రోడ్డు ప్రమాదంలో మరణించారు.కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ (23), తోకాడ చరణ్(22) అనే ఇద్దరు యువకులు గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుక అనంతరం బైక్ పై వెళుతుండగా ఆక్సిడెంట్ అవ్వడంతో అక్కడిక్కడే ప్రాణాలు విడిచారు. దీంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. అయితే ఈ విషయం తెలుసుకున్న నిర్మాత దిల్ ప్రకటించారు.

# వద్దన్న దర్శకుడితోనే ఎన్టీఆర్ కంటే ఎక్కువ సినిమాలు చేసేలా

"నా అఛీవ్‌మెంట్ పవన్ కల్యాణ్ నా అఛీవ్‌మెంట్ రామ్‌చరణ్ మా కుటుంబంలో అందరూ నా అఛీవ్‌మెంట్సే. వాళ్లను చూస్తుంటే ఇది కదా నేను సాధించింది అనిపిస్తుంది. ఇటీవల పవన్ కల్యాణ్ ఇంటికి వచ్చినప్పుడు ఒక మాట అన్నాడు. 'అన్నయ్య నువ్వు ఓ మాట అనేవాడివి గుర్తుందా.. మన ఇంట్లో ఇంతమంది ఉన్నందుకు, ఇది నాతో ఆగిపోకూడదు. ఓ రాజ్ కపూర్ ఫ్యామిలీలో ఎంత మంది ఉన్నారో, అలాగే మరో రాజ్ కపూర్ ఫ్యామిలీగా మన మెగా కుటుంబం కావాలి అని నువ్వు చెప్పావు. ఈరోజు నీ మాట మంత్రంగా పనిచేసి మన ఫ్యామిలీలో ఇంతమంది ఉన్నాం. అది నీ మాట పవర్ అని కల్యాణ్ బాబు ఈ మధ్యనే అన్నాడు" అని చిరంజీవి గుర్తు చేసుకున్నారు. అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్(ఆప్త) ఆధ్వర్యంలో హైటెక్స్‌లో నిర్వహించిన 'క్యాటలిస్ట్ గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్-2025'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ వేదికపై అలనాటి సంగతులు గుర్తు చేసుకున్నారు.



ఐరన్‌లెగ్ అంటారేమోనని"అప్పుడప్పుడు పాండి బజార్ వెళ్లినప్పుడు.. అప్పటికే అవకాశాల కోసం ఎదురుచూస్తున్న వారు నన్ను నిరుత్సాహపరిచేవారు. ఆంజనేయ స్వామికి చెప్పుకొనేవాడిని. 'నెగెటివిటీ ఉన్న చోటికి నిన్ను ఎవరు వెళ్లమన్నారు? పాజిటివ్‌గా ఉంటూ విజయం సాధించు' అని ఆయన నాకు చెప్పినట్టు అనిపించేది. సినిమాల్లో నెంబరు 1 అవ్వాలని ఫిక్స్ అయ్యా. ఆ క్రమంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా. లక్ష్యాన్నే తప్ప మిగిలిన వాటిని పట్టించుకోలేదు. రామారావు గారితో కలిసి 'తిరుగులేని మనిషి'లో నటించా. అది ఫెయిల్ అయింది. అయినా ఆయనతో కలిసి నటించే అవకాశం మరొకటి వచ్చింది. నా డేట్స్ కూడా తీసుకున్నారు. ఎప్పుడు పిలుస్తారా? అని ఎదురుచూస్తుంటే.. నా స్థానంలో మరో నటుడిని తీసుకుని సినిమాని ప్రకటించారు. ఎంతో బాధపడ్డా. నిర్మాతను అడిగితే 'మీ కాంబోలో వచ్చిన ఓ చిత్రం సక్సెస్ కాలేదు కదా. అందుకే వద్దనుకున్నాం. దాంతో నాతో సినిమా చేస్తే ఆడదనే ప్రచారం జరిగే పరిస్థితి నెలకొంది. ఐరన్‌లెగ్ అంటారేమోనని భయపడ్డాను. ఎవరైతే నన్ను వద్దనుకున్నారో ఆయనతోనే ఎన్టీఆర్‌గారికంటే ఎక్కువగా నాతో సినిమాలు తీసేలా చేసుకున్నా. నెగెటివిటీకి కుంగిపోకూడదు. పరిస్థితులను అనుకూలంగా మార్చుకుని ఎదగాలి. ఆ డైరెక్టర్‌తోనే నా రికార్డులున్నాయి. మీ బలం మీ పాజిటివ్ థింకింగ్. కెరీర్ ఆరంభంలో సంపాదన ప్రధానం కాదు మనల్ని మనం నిలబెట్టుకోవడం ముఖ్యం. క్రమశిక్షణతో ఉండాలి. రామారావు గారు రాజకీయాల్లోకి వెళ్లాక.. ఎందరో గొప్ప నటులున్నా నాలాంటి కొత్త వాడికి అవకాశాలు రావడం ఎంత కష్టమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. టాలెంట్ ఉంటే సరిపోదు వ్యక్తిత్వం కూడా ప్రధాన పాత్ర పోషిస్తుంది. ముందుగా నన్ను ప్రేక్షకులే గుర్తించారు తప్ప ఇండస్ట్రీ కాదు" సినిమా థియేటర్లు కాలర్ ఎగరేస్తే ఏమవుతుందో నాకు తెలుసు"రామారావు గారి అనంతరం ఎవరనే చర్చ జరిగింది. ఇద్దరు, ముగ్గురం పోటా పోటీగా ఉన్నాం. విజయవాడకు చెందిన లక్ష్మీ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ సీఈవో.. ఎక్కువ బడ్జెట్‌తో నాతో సినిమా చ్టేసందుకు ఆసక్తి చూపారు. 'కొత్త నటుడికి ఎందుకంత?' అని నిర్మాతలని అడిగితే..'ఖైదీ'లోని ఆయన డ్యాన్స్, ఫైట్లకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన దక్కింది. మేం ఎప్పుడూ ఫీల్డ్‌లో ఉంటూ ఫీడ్‌బ్యాక్ తీసుకుంటామని చెప్పేవారు. ఆ తర్వాత రామారావు గారి నిర్మాతలంతా నాతో సినిమాలు చేసేందుకు వచ్చేవారు. నెంబరు 1 హీరో అవ్వాలనుకున్న నాకు ఆ క్షణం అయ్యానని అనిపించింది. కాలర్ ఎగరేస్తే ఏమవుతుందో నాకు తెలుసు. అందుకే అణిగిమణిగి ఉంటూ నెంబరు-1 అనే మాటను మనసులోంచి తీసేశా. కష్టపడుతూ వెళ్తే నెంబరు అనుకున్నది సాధించాలి.

# నటుడు విశాల్‌కి ఏమైంది? ఎందుకిలా మారిపోయాడు?

'పందెం కోడి', 'భరణి', 'పొగరు', 'డిటెక్టివ్' తదితర సినిమాలతో తెలుగు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నటుడు విశాల్. పుట్టింది తెలుగు ఫ్యామిలీలో అయిన తమిళనాడులో పెరగడంతో అక్కడే హీరోగా సెటిల్ అయిపోయాడు ఈ కుర్ర హీరో. అయితే విశాల్ ప్రస్తుతం అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తుంది. రీసెంట్‌గా ఆయన మీడియా ముందుకి రాగా.. అతడి మొహం వాచి ఉండడం.. చేతులు వణకడం చూసి అభిమానులు కంగారుపడుతున్నారు.దర్శకుడు సుందర్ సీ దర్శకత్వంలో విశాల్ హీరోగా వచ్చిన చిత్రం 'మదగజరాజ'. 2012లో షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ఇప్పటివరకు విడుదలకు నోచుకోలేదన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ



సినిమాను 12 ఏండ్ల తర్వాత ప్రేక్షకుల ముందుకు

తీసుకురాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా రిలీజ్ ప్రమోషన్స్ నిర్వహించగా.. ఈ సినిమాను ప్రమోట్ చేసేందుకు విశాల్ బయటకు వచ్చాడు. అయితే ఈ వేడుకలో విశాల్‌ని చూసి అభిమానులతో పాటు సినీ ప్రముఖులు కూడా షాక్ అయ్యారు. అతడి మోహం వాచి ఉండడం.. మాట్లాడుతుంటే ఇబ్బంది పడ్డ తీరు.. వణకడం చూసి ఏమైందని ఆందోళన చెందుతున్నారు.మరోవైపు విశాల్ గత కొన్నిరోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నట్లు ఆయన టీం వెల్లడించింది. అతడు కోలుకున్న అనంతరం అభిమానులను కలుస్తాడు అని తెలిపింది. అయితే విశాల్‌ను ఇలా చూసిన అభిమానులు చలించిపోతోన్నారు. నిజంగానే జ్వరమేనా? ఏమైనా జరిగి ఉంటుందా? అని కామెంట్లు పెడుతున్నారు.

## రవీనా టాండన్ కూతురు చలిజ్వరం గ్యారెంటీ

ఇటీవల తన కుమార్తె రాషా తడానీని వెండితెరకు పరిచయం చేయడంలో రవీనా బిజీ ప్రణాళికల్లో ఉంది. ఇప్పటికే రాషా తడానీ అందచందాలకు యూత్ లో భారీ ఫాలోయింగ్ ఏర్పడింది.90లలో అద్భుతమైన డ్యాన్సర్ గా, వేడెక్కించే డ్యాన్స్ మూవ్స్ తో కుర్రకారు గుండెల్ని టచ్ చేసిన రవీనా టాండన్ ని యూత్ అంత తేలిగ్గా మర్చిపోలేరు. బాలయ్యబాబు బంగారు బుల్లోడు చిత్రంలో రవీనా గ్లామరస్ పాత్రతో మతులు చెడగొట్టింది. చాలా కాలం తర్వాత పూరి జగన్నాథ్ బుడ్డా హోగా తేరా బాప్ చిత్రంలో నటించింది. ఇటీవల కేజీఎఫ్ 2 లోను రవీనా నటనకు మంచి పేరొచ్చింది. బాహుబలి ఫ్రాంచైజీ సహా చాలా దక్షిణాది చిత్రాలను ఉత్తరాది బెల్ట్ లో విడుదల చేసి భారీగా ఆర్జిస్తున్న టాండన్ ఫిలిం ఎంపైర్‌లో కీలక సూత్రధారిగా రవీనా గురించి చాలా




చర్చ

సాగుతోంది.ఇటీవల తన కుమార్తె రాషా తడానీని వెండితెరకు పరిచయం చేయడంలో రవీనా బిజీ ప్రణాళికల్లో ఉంది. ఇప్పటికే రాషా తడానీ అందచందాలకు యూత్ లో భారీ ఫాలోయింగ్ ఏర్పడింది. రాషాకు సంబంధించిన ప్రతిదీ నేషనల్ మీడియాలో చర్చగా మారుతోంది. ఇప్పుడు స్టార్ కిడ్ డెబ్యూ గురించి ఆసక్తికర చర్చ సాగుతోంది. అభిషేక్ కపూర్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం ఆజాదఅజయ్ దేవగన్ కజిన్ అమన్ దేవగన్ సరసన రాషా నటిస్తోంది. తాజాగా ఈ చిత్రం నుంచి మోస్ట్ అవైటెడ్ డ్యాన్స్ ట్రాక్ ఉయి అమ్మ విడుదలై ఆకట్టుకుంటోంది.ఈ పార్టీ సాంగ్ లో రాషా తడాని కిల్లర్ మూవ్స్ హృదయాలను గెలుచుకుంటున్నాయి. రాషా అందమైన డ్యాన్సింగ్ స్కిల్స్ తన తల్లి రవీనా టాండన్ ని గుర్తు చేస్తున్నాయని అభిమానులు పొగిడేస్తున్నారు. ఆరంగేట్రమే నటవారసురాలు తనదైన ముద్ర వేసింది. ముఖ్యంగా తన అందమైన నడుమును ఊపుతూ రాషా చాలా మాయాజాలం సృష్టించింది. డ్యాన్స్ నంబర్‌లో రాషా తన అద్భుతమైన డ్యాన్స్ కదలికలతో డ్యాన్స్ ఫ్లోర్‌ను మరిగించిందిఉయీ అమ్మ మధుబంతి బాగ్చి స్వరాలు అందించగా, అమితాబ్ భట్టాచార్య సాహిత్యం అందించారు. బోస్కో లెస్లీ మార్టిస్ నృత్య దర్శకత్వం వహించారు. ఈ ట్రాక్ సాంప్రదాయ, సమకాలీన శైలులను మిళితం చెప్పాలి.

# ట్రోల్స్‌తో డిప్రెషన్‌లోకి వెళ్లిపోయాను.. మీనాక్షి చౌదరి షాకింగ్ కామెంట్స్



ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న భామల్లో ఒకరు మీనాక్షి చౌదరి ఈ బ్యూటీ గతేడాది దళపతి విజయ్‌తో ది గోట్ సినిమాలో మెరిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత లక్కీ భాస్కర్‌తో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది.

అయితే ది గోట్ సినిమా ఈ బ్యూటీ మాత్రం ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. త్వరలోనే అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా రాబోతున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకులకు హాయ్ చెప్పనుంది. ఈ సినిమా జనవరి 14న విడుదల కానుంది.ఈ నేపథ్యంలో ప్రమోషనల్ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి తన లైఫ్‌లో ఎదుర్కొన్న కష్టతరమైన విషయాన్ని ఒకటి షేర్ చేసుకుంది. విజయ్‌తో కలిసి నటించిన ది గోట్ సినిమా విడుదలయ్యాక నా నటనపై ఆన్‌లైన్‌లో చాలా ట్రోల్స్ వచ్చాయి. ఈ ట్రోల్స్‌తో వారంపాటు నేను డిప్రెషన్‌లోకి వెళ్లేలా చేశాయంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.మీనాక్షి చౌదరి మరోవైపు జాతిరత్నాలు హీరో నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

# పార్వతి దేవిగా కాజల్ అగర్వాల్.. 'కన్నప్ప' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్

మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తుంది. హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు



బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు.ఇప్పటికే మూవీ నుంచి మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు మోహన్ లాల్, శరత్ కుమార్ తదితర ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా స్టార్ బ్యూటీ కాజల్ అగర్వాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ శివుడి భార్య పార్వతి దేవిగా కనిపించబోతుంది. "ముల్లోకాలు ఏలే తల్లి ! భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి ! శ్రీ కాళ హస్తిలో వెలసిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక !" అంటూ ఫస్ట్ లుక్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో పరమశివుడి పాత్రలో అక్షయ్ కుమార్ నటిస్తుండగా.. పార్వతి పాత్రలో కాజల్ నటిస్తున్నట్లు వెల్లడించింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861